మాసిక గతి నారంతోజులపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 183 పేజీలు : 10+4 వెల : 6.50


**మాలినేని, రాయపాటి ఇళ్లలో ఐడి సోదాలు**

**నేడు కాంగ్రెస్‌లో చేరనున్న జూపల్లి, గుర్నాథ్‌రెడ్డి**

2లో



# భగ్గుమన్న హర్యానా

## హింస, ఘర్షణల్లో ఇద్దరు పోలీసులు సహా ఆరుగురు మృతి

## పలువురిని అరెస్టు చేసిన పోలీసులు

**చండీఘర్, ఆగస్టు 1:** మణిపూర్ మంటలు చల్లారాయని అనుకునేలోపే హర్యానాలో హింస చెలరేగింది. నుహ్ జిల్లాలో రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ గొడవల్లో నలుగురుచనిపోగా, 30మందికిపైగా గాయపడ్డారు. దీంతో నుహ్ జిల్లాలో పోలీసులు కర్ఫ్యూ విధించారు. ప్రస్తుతం అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల వెనుక కుట్ర కోణం ఉందని అనుమానిస్తున్నామని రాష్ట్ర మంత్రి అనిల్ విజ్ అనుమానం వ్యక్తం చేశారు. బ్రిజ్ మండల జలాభిషేక్ యాత్రను విశ్వహిందూ పరిషత్ చేపట్టింది. అయితే గురుగ్రామ్ అల్వార్ నేషనల్ హైవే వద్దకు యాత్ర చేరుకోగానే ఓ వర్గం యువకులు అడ్డుకున్నారు. దీంతోఇరువైపులా ఘర్షణ చోటుచేసుకుంది. ఈ గొడవల్లో ఇద్దరు హోంగార్డులు చనిపోయారు. ప్రభుత్వ,

≫2



# మణిపూర్‌లో చట్టాలున్నాయా?

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** మణిపూర్‌లో జాతులమధ్య వైరం ప్రారంభంనుంచి ఈరెండు నెలల్లో అసలు శాంతిభద్రతలు అమలవుతున్నాయా అని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్కడ చట్టంలేదు. పోలీసులు కనీసం ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదుచేయలేదు. సరికదా ఎవ్వరినీఅరెస్టులు కూడాచేయలేదని సుప్రీం బెంచ్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఈశాన్యరాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై సుప్రీం బెంచ్ లెక్కలేనని దాఖలయిన పిటిషన్ల విచారణచేపట్టింది. ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంలోనే సుదీర్ఘజాప్యం జరిగిందనిఅన్నారు. ఇద్దరు కుకీ మహిళలను నగ్నంగా ఊరేగించి వారిని లైంగికంగా వేధించినసంఘటనలపై సుప్రీం ఒక్కసారిగా సీరియస్ అయిన సంగతి తెలిసిందే. అసలు విచారణ,దర్యాప్తులే నిర్లక్ష్యంగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా అశాంతిని సృష్టించారని, ఒకటిరెండు కేసులు మినహా ఇప్పటివరకూ ఎలాంటి అరెస్టులు లేవని విచారణ

≫2

**పోలీసులు, పాలనా యంత్రాంగంపై మళ్లీ నిప్పులు చెరిగిన సుప్రీం కోర్టు**

**కుకీ బాధిత మహిళల వాంగ్మూలం నమోదు చేయవద్దని ఆదేశం**

**ఎఫ్ఐఆర్‌ల నమోదు, అరెస్టుల్లో పూర్తిగా నిర్లక్ష్యం**

**వచ్చేవిచారణకు డిజిపి హాజరుకావాల్సిందే**



మంగళవారం హైదరాబాద్‌లో అంబులెన్స్‌లను జెండా ఊపి ప్రారంభించిన సిఎం కెసిఆర్

## అత్యవసర సేవల కోసం మరో

# 466 అంబులెన్స్‌లు

## జెండా ఊపి ప్రారంభించిన ముఖ్యమంత్రి కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** అత్యవసర సేవల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 466 అంబులెన్స్‌లను పీపుల్స్ ప్లాజాలో సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు జెండా ఊపి ప్రారంభించారు. వీటిలో 108 అంబులెన్స్‌లు 204 ఉండగా... అమ్మఒడి వాహనాలు 228 పార్థివ దేహాలను తరలించే వాహనాలు 34 ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖమంత్రి హరీశ్‌రావు,సిఎస్ శాంతికుమారి,ఇతర వైద్యారోగ్యశాఖ అధికారులతో కలిసి సిఎం ఈ వాహనాలు ప్రారంభించడంతో సేవలు అందుబాటులోకి వచ్చాయి.

**ఇతర రాష్ట్రాల్లో స్కామ్‌లు... తెలంగాణలో స్కీమ్‌లు: హరీశ్‌రావు**

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఎన్నికల్లో ఓట్ల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయట్లేదని, కొన్ని రాష్ట్రాల్లో స్కామ్‌లు ఉంటే, తెలంగాణలో స్కీమ్‌లు ఉన్నాయని తెలిపారు. కుటుంబ పెద్దగా కెసిఆర్ సంక్షేమ

≫2

## మన అసెంబ్లీ

# దేశంలోనే ఆదర్శం



మంగళవారం అసెంబ్లీ కమిటీ హాలులో అధికారులు, పోలీసులతో సమావేశమైన స్పీకర్ పోచారం, మండలి చైర్మన్ గుత్తా, మంత్రి వేముల తదితరులు

## ఉన్నతాధికారులు, పోలీసు అధికారులతో స్పీకర్ పోచారం, చైర్మన్ సుఖేందర్‌రెడ్డి భేటీ

**కొత్త ప్రోటోకాల్ బుక్ డ్రాఫ్ట్ తయారు చేయండి: అధికారులకు మంత్రి వేముల సూచన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** ఈనెల 3వ తేదీ నుంచి తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు,పోలీస్ శాఖ అధికారులతో మంగళవారం సాయంత్రం శాసనసభ భవనంలోని కమిటీ హాల్‌లో అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల పనితీరు దేశంలోనే ఆదర్శంగా ఉందని, తెలంగాణ రాష్ట్ర శాసనసభ పనితీరు అద్భుతంగా ఉన్నదని ఢిల్లీలో కూడా మాట్లాడుకుంటున్నారని తెలిపారు. ఈ ఘనత అధికార యంత్రాంగం సహకారంతోనే సాధ్యమైందని తెలిపారు. ప్రజాప్రతినిధులు,అధికారులు సమిష్టిగా పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల హుందాతనాన్ని,ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ ప్రతి అంశంపై సమగ్రంగా చర్చించాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాలు పారదర్శకంగా జరిగి ప్రజలకు అన్ని విషయాలను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం,అధికారులు సహకారం అందించాలని కోరారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని, సమావేశాలు జరిగినన్ని రోజులు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తుందని, శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరఫున చర్యలు తీసుకోవాలన్నారు. సభ లోపలితో పాటుగా, పరిసరాలలో కూడా శాంతియుత వాతావరణం ఉన్నప్పుడు బాగా జరుగుతాయన్నారు. సభ్యులు సజావుగా శాసనసభకు చేరుకోవడానికి రహదారులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించని విధంగా ప్రశాంతంగా మన తెలంగాణ రాష్ట్ర శాసనమండలి, శాసనసభ సమావేశాలను నడుపుకుంటున్నామని పేర్కొన్నారు. జిల్లాల్లో ప్రోటోకాల్ విషయంలో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రోటోకాల్ విషయంలో వివాదాలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. శాసనమండలి సమావేశాలు జరిగే సమయంలో అధికారులు తప్పక హాజరవ్వాలని, సమన్వయంతో రెండు సభలను సజావుగా నడిచేలా చూడాలని చెప్పారు. శాసనసభ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సిఎం కెసిఆర్ ఆలోచనలకు అనుగుణంగా దేశంలోనే అత్యంత ఉన్నతంగా,ఆదర్శంగా తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో

≫2

## మంచిరేవుల భూములు

# ప్రభుత్వానికే

## 'సుప్రీం' నుంచి ఊరట

**143 ఎకరాల గ్రేహౌండ్స్ భూముల ఆక్రమణ కేసు**

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మంచిరేవుల భూముల విషయంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వంకు ఊరట కలిగింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల గ్రామంలో 142.39 ఎకరాల భూవివాదంకు సుప్రీంకోర్టు తెరదింపుతూ గ్రేహౌండ్స్‌కు చెందిన భూములని తీర్పు చెప్పింది. భూవివాదంపై సుదీర్ఘవాదనలు విన్న సుప్రీం కోర్టు మంగళవారం ఆక్రమణకు గురైన భూములు ప్రభుత్వానికే చెందుతుయని ధర్మాసనం తెలిపింది. 1993లో 143 ఎకరాల గ్రేహౌండ్స్‌కు సంబంధించిన భూమిని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకోగా అసైన్డ్‌భూముల ఆక్రమణదారులకు రాష్ట్రప్రభుత్వం నోటిసులు

≫2



## ప్రజల్లోకి ప్రభుత్వ

# నిర్ణయాలు

## పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలకు మంత్రి కెటిఆర్ సూచన

**విఆర్‌ఎలు, ఆర్టీసీ విషయంలో కెసిఆర్ నిర్ణయాలు అపూర్వం: మంత్రి కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో సోమవారం జరిగిన కేబినెట్ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అద్భుతమైన ప్రజానుకూల నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పార్టీ శ్రేణులను కోరారు. మంగళవారం ఉదయం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,పార్టీ జనరల్ సెక్రెటరీలు,జిల్లా పార్టీ అధ్యక్షులతో మంత్రి కెటిఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దేశ చరిత్రలో గతంలో ఏ ప్రభుత్వ హయాంలో కూడా తీసుకోని విధంగా సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలను ఆయా వర్గాల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత మనపై ఉన్నదని నేతలకు కెటిఆర్ చెప్పారు.

ఇటీవల 21 వేల మంది విఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మానవీయతను చాటుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,తాజాగా ఆర్టీసి ఉద్యోగులందరినీ ప్రభుత్వ పరిధిలోకి తీసుకువచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న మానవీయతను చాటి చెబుతున్నదని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్రవవ్యాప్తంగా ఉన్న అన్ని బస్సు డిపోల ముందు ఆర్టీసి కార్మికులతో కలలాఇసి సంబరాలు నిర్వహించాలని పార్టీ నాయకలను కెటిఆర్ కోరారు. అంతేగాక ఒకటి రెండు రోజుల్లో విఆర్‌ఏల కుటుంబాలతోను,ఆర్టీసి కార్మికుల కుటుంబాలతోను ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ ఇన్‌చార్జీలకు కెటిఆర్ సూచించారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న అనాథలు అందరినీ ఒక పాలసీ కిందకు తీసుకువచ్చి. వారి బాధ్యతలను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే తీసుకునేలా చేసిన నిర్ణయం కూడా అత్యంత మానవీయమైన పరిపాలనా నిర్ణయమని ఈ సందర్భంగా కెటిఆర్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర రాజధానిలో 70 కిలోమీటరు ఉన్న మెట్రోను 415 కిలోమీటర్లకు విస్తరించేలా భారీ ప్రణాళికను ప్రకటిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎక్కడికక్కడ బిఆర్‌ఎస్ పార్టీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి సూచించారు. మెట్రో సేవలు అందుబాటులోకి రానున్న నియోజకవర్గాల్లో స్థానిక పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలన్నారు. మెట్రో విస్తరణతో హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని,దీంతో నగర విస్తరణ వేగంగా జరుగుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి కెటిఆర్ చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల వలన ఇబ్బందుల పాలైన ప్రజలకు ఉపశమనం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయంగా రూ.500 కోట్లు ప్రకటించిందని,ఇవి ప్రజలకు ఉపయుక్తంగా ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ ఎక్కడికక్కడ జిల్లా కేంద్రాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు.



మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసైకి విజ్ఞప్తి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

## బాధితులకు పరిహారం

# ఇప్పించండి

## గవర్నర్ తమిళిసైని కోరిన కాంగ్రెస్ ప్రతినిధుల బృందం

**నీటివనరుల నిర్లక్ష్య నిర్వహణతో రాష్ట్రంలో వరదముంపు**

**బృందంలో భట్టి, శ్రీధర్‌బాబు, మల్లురవి తదితరులు**

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నీటివనరుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రాష్ట్రంలో వర్షాల వల్ల వరదలు సంభవించి ప్రాణనష్టం,పంటనష్టం, ఆస్తినష్టం కలిగేలా బీభత్సం సృష్టించబడిందని తెలంగాణ శాసనసభ పక్ష కాంగ్రెస్ నాయకుడు భట్టి విక్రమార్క గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్ కు వివరించారు. మంగళవారం గవర్నర్ తమిళిసై సౌందర్య రాజన్‌ను

≫2

## హైదరాబాద్‌లో హెచ్‌యుటి

# ఉగ్రవాది అరెస్టు

## గుజరాత్‌లో మరో ముగ్గురి పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్, హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు సాగిస్తూ గత మే నెలలో వెలుగు చూసిన కొత్త ఉగ్రవాద సంస్థ హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) కుట్ర కేసులో ముగ్గురు ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) మంగళవారం అరెస్టుచేసింది. ఇందులో హైదరాబాద్‌లో సల్మాన్ అనే ఉగ్రవాదిని, గుజరాత్‌లో ముగ్గురు పట్టుబడ్డారు. హైదరాబాద్‌లో ఈ సంస్థ పేలుళ్లకు కుట్రపన్నడం తెలిసిందే. ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన యువకులను మొదట భారీగా భర్తీచేసుకుని, వారికి ఛాందసవాదం నూరిపోయడం, ఆ తరువాత వారికి సాంకేతిక అంశాలలో శిక్షణ ఇవ్వడం, చివరగా పేలుళ్లకు ఎలా పాల్పడాలి...? అమాయకులను ఎలా ఊచకోత కోయాలి...? అనే

≫2

# వరద ముంపు నష్టం ఎంత?



మంగళవారం వరంగల్‌లో ముంపు వివరాలు కేంద్ర బృందానికి వెల్లడిస్తున్న కలెక్టర్లు

## వరంగల్, హన్మకొండ జిల్లాల్లో పర్యటించిన కేంద్ర బృందం

**వరద నష్టంపై బృందానికి వివరించిన కలెక్టర్లు**

**ప్రభాతవార్త- హన్మకొండ:** భారీ వర్ష బీభత్సంతో జంట నగరాలు వరదలతో తీవ్రమైన ముంపుకు గురైన నేపథ్యంలో ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం హన్మకొండ, వరంగల్ పట్టణాలను సందర్శించారు. మంగళవారం ఎన్‌డిఎంఎ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి(టీం లీడర్), డిప్యూటి సెక్రటరీ అనిల్ గైరోల, రీజినల్ ఆఫీసర్ కుష్వా, మినిస్ట్రీ ఆఫ్ జలశక్తి డైరెక్టర్ రమేష్‌కుమార్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ పూను స్వామి, హైదరాబాద్, ఎన్ఆర్ఎస్సీ డైరెక్టర్ శ్రీనివాసులు, పవర్ భవ్యపాండే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, దెబ్బతిన్న ఇళ్లు, రహదాలతో పాటు వివిధ శాఖలకు జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు పర్యటించారు. ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం జిల్లాలో వరద నష్టాన్ని సహాయక చర్యలను అంచనా వేయడంతో పాటు కేంద్ర సహాయాన్ని ఆమోదించడానికి తుది సిఫారసు చేయడానికి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా జిల్లాలో భారీ వర్షాల వల్ల సుమారు 450 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్లు వివరించారు. హనుమకొండ జిల్లాలో 58 సెం.మీ వర్షపాతం నమోదు అయిందని తెలిపారు. ఈ భారీ వర్షఆల వల్ల మొత్తం 14 మండలాల్లో ప్రభావితం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఈ వర్షాలకు ఆరుగురు చనిపోయారని, 26 జంతువులు చనిపోయాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 41 చెరువులు దెబ్బతిన్నాయని

≫2



మంగళవారం పుణెలో లోక్‌మాన్య తిలక్ అవార్డును అందుకుంటున్న ప్రధాని మోడీ. చిత్రంలో మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, ఫడ్నవిస్, అజిత్‌పవార్ తదితరులు

# మన అసెంబ్లీ దేశంలోనే ఆదర్శం

≫ బడ్జెట్‌పై చర్చనే సజావుగా సాగేదికాదని, కానీ ఇప్పుడు డిమాండ్స్‌పై కూడా చర్చలు జరుపుతున్నామని, గతంలో సభ యావరేజ్‌గా 2 గంటలు నడిస్తే... ఇప్పుడు 8 గంటలు నడుపుతున్నామని తెలిపారు. స్పీకర్,చైర్మన్ సూచించినట్లుగా సభ్యులుకు ముందస్తుగానే తెలుగు,ఉర్దూ,ఇంగ్లీష్‌లతో తర్జుమా చేసిన సమాధానాలు ఇవ్వాలని అధికారులను కోరుతున్న శాఖలవారీగా సమాచారం నోడల్ అధికారి సమన్వయం చేసుకోవాలని తెలిపారు.కౌన్సిల్ సభ జరిగేటప్పుడు కచ్చితంగా అధికారులు ఉండాలని,ప్రోటోకాల్ ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. స్పీకర్,చైర్మన్ సూచనలు పాటిస్తూ కొత్త ప్రోటోకాల్ బుక్ డ్రాఫ్ట్ తయారు చేయాలని అధికారులకు సూచించారు.

## హైదరాబాద్‌లో మరోసారి ఇడి సోదాల కలకలం

### మాలినేని, రాయపాటి ఇళ్లపై 15 బృందాలతో దాడులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** హైదరాబాద్‌లో మరోసారి ఇడి సోదాలు కలకలం సృష్టిస్తున్నాయి. జూబ్లీహిల్స్,మణికొండ,పంజాగుట్టలో మంగళవారం ఉదయం నుంచే దాడులు జరిపింది. మాలినేని సాంబశివరావుతో పాటు పలువురి ఇళ్లు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మొత్తం 15 బృందాలతో ఏకకాలంలోసోదాలు చేస్తున్నారు. మాలినేని సాంబశివరావు నాలుగు కంపెనీలకు డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు.ట్రాన్స్ ట్రైపవర్ ప్రాజెక్టు,టెక్నోయూనిట్ ఇన్ఫ్రాటెక్,కాకతీయ క్రిస్టల్‌పవర్ లిమిటెడ్,ట్రాన్స్ ట్రై రోడ్డు ప్రాజెక్టులకు డైరెక్టర్‌గా ఉన్నారు. రూ.260 కోట్లను ఇతర కంపెనీలకు మళ్లించినట్లు సిబిఐ గుర్తించింది. మాజీ ఎంపీ రాయపాటి సాంబశిరావు ఇంటిపై ఈడీ దాడులు చేసినట్లు సమాచారం.

## నేడు ఢిల్లీలో కాంగ్రెస్‌లో చేరనున్న జూపల్లి, గుర్నాథ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన పలువురు నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు పలువురు నాయకులు మంగళవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సూచనల మేరకు పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, నాయకులతో పాటు ఢిల్లీ వెళ్లారు. బుధవారం ఉదయం 9 గంటలకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాలమూరు నేతలు భేటీ కానున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత ఖర్గే సమక్షంలో మాజీ మంత్రి జూప్లి,మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్‌రెడ్డి, బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి కుమారుడు రాజేశ్‌రెడ్డి, ఎంపీపీ మెఘారెడ్డి తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రియాంక గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాలని నాయకులు భావించారు. కానీ, భారీ వర్షాల కారణంగా జూలై 20,జూలై 30న రెండుసార్లు ప్రియాంకగాంధీ పర్యటన వాయిదా పడింది. అటు పార్లమెంట్, ఇటు అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో ఇప్పట్లో ప్రియాంకగాంధీ సభ ఉండే అవకాశం లేదు.దీంతో పార్టీలో చేరిన తర్వాత...బహిరంగ సభ నిర్వహించుకోవాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## హుటాహుటిన ఢిల్లీకి కిషన్‌రెడ్డి

### బిజెపిఎల్‌పి సమావేశంలో మధ్యలోనే వెళ్లిపోయిన కేంద్ర మంత్రి

**హైదరాబాద్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఆగస్టు 3వ తేది నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి ఎల్పి నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సమావేశాలలో అనుసరించాల్సి వ్యూహంపై కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి సమక్షంలో సమావేశం అయ్యారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సమావేశానికి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో అనుసరించాల్సిన అంశాలపై చర్చిస్తుండగానే మధ్యలోనే కిషన్‌రెడ్డి వెళ్లిపోయారు. బుధవారం సౌత్ బిజెపి ఎంపిలతో ప్రధానమంత్రి నరేంద్రమోడి సమావేశం కానున్నారు. ఈనేపథ్యంలో హుటాహుటినా ఢిల్లీకి ప్రయాణం అయ్యారు. పార్లమెంటు సమావేశాల్లో ప్రతిపక్షాలకు కౌంటర్ అటాక్‌పై ఎంపిలకు దిశానిర్దేశనం చేయనున్న నేపథ్యంలో కిషన్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశాన్ని కొనసాగించి ప్రభుత్వాన్ని నిలదీయాలని నిర్ణయించారు. గతంలో టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం ఏ విధంగా విఫలమైందో అన్న అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రఘునందన్‌రావు, ఈటల రాజేందర్, ఇంద్రసేనారెడ్డిలు పాల్గొన్నారు.

## అత్యవసర సేవల కోసం మరో 466 అంబులెన్స్‌లు

≫ పథకాలు ఇస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం రాక ముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30శాతం ప్రసవాలు జరిగేవని, ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో 70శాతం ప్రసవాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆశా వర్కర్లకు సెల్‌ఫోన్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. వారికి స్మార్ట్‌ఫోన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 108 ఉద్యోగులకు 4 స్లాబులుగా వేతనాలు పెంపు ఉంటుందని ప్రకటించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:01/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 494837
2nd Prize Rs.7000/- 85623
3rd Prize Rs.3500/-
21847 35911 51244 59451 69805
70767 86601 88021 89528 92813
4th Prize Rs.200/-
0482 0564 1216 3882 4368 4526 4624
6272 7858 8881
5th Prize Rs.100/-
1055 2156 2703 4945 5552 5697 7310
7648 7966 8878
6th Prize Rs.50/-
0006 1575 3880 5338 6358 7459 9243
0033 2199 4199 5453 6447 7475 9309
0082 2331 4269 5475 6469 7783 9391
0109 2493 4438 5484 6494 8077 9477
0136 2640 4460 5507 6515 8284 9485
0154 2647 4699 5542 6590 8332 9546
0184 2809 4861 5584 6718 8566 9784
0368 2814 4887 5600 6843 8570 9813
0625 2929 4974 5775 6939 8660 9874
0666 2974 5064 5803 6983 8703 9994
0817 3262 5119 5838 7017 9145
0962 3285 5235 5891 7082 9150
1175 3302 5276 5892 7084 9165
1237 3306 5282 6029 7138 9176
1389 3739 5307 6291 7388 9208

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 853496
2nd Prize Rs.7000/- 62083
3rd Prize Rs.3500/-
00414 01044 42505 48400 54335
62288 71865 82072 82513 95593
4th Prize Rs.200/-
0132 0440 0911 0969 1481 3118 4322
7906 8245 9904
5th Prize Rs.100/-
0616 0723 1036 2332 2616 2737 3833
6474 8687 9614
6th Prize Rs.50/-
0144 1699 3123 4326 5951 7348 8480
0328 1834 3206 4428 5995 7400 8903
0369 1840 3263 4724 6058 7514 9010
0479 1977 3299 4853 6371 7678 9030
0492 2204 3385 4872 6416 7769 9268
0619 2229 3487 5245 6543 7861 9393
0645 2324 3509 5257 6547 7908 9582
0775 2358 3652 5397 6619 7980 9674
1163 2422 3749 5401 6688 8005 9730
1335 2661 3770 5450 6740 8024 9982
1367 2664 3793 5659 6827 8040
1452 2941 3798 5694 6848 8045
1539 2955 3894 5786 6945 8241
1577 2963 4117 5858 7064 8311
1681 3099 4239 5904 7209 8473

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:01/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 349715
2nd Prize Rs.7000/- 58504
3rd Prize Rs.3500/-
22512 32609 41042 41328 43347
54617 57410 70383 98995 99421
4th Prize Rs.200/-
2823 3225 3358 4350 5861 7007 7261
7658 7783 9949
5th Prize Rs.100/-
0197 0629 1848 2975 3121 5599 5740
6770 7278 7819
6th Prize Rs.50/-
0100 1549 3181 4581 6094 7376 9086
0167 1568 3254 4758 6397 7399 9092
0225 1591 3295 4941 6443 7407 9125
0420 1781 3489 5065 6531 7479 9227
0558 1970 3569 5160 6674 7599 9285
0687 2061 3649 5195 6709 7643 9430
0719 2096 3803 5245 6747 7771 9448
0778 2212 3876 5270 6841 8115 9530
0863 2323 3912 5309 6926 8122 9632
1046 2353 3956 5464 6980 8239 9738
1207 2423 4311 5531 7029 8359
1351 2466 4321 5838 7053 8475
1406 2570 4416 5946 7096 8647
1517 2780 4475 5990 7220 8779
1535 3035 4497 6068 7267 8953

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 546928
2nd Prize Rs.7000/- 35449
3rd Prize Rs.3500/-
05694 12755 20905 70138 70542
85227 85983 86064 88602 97664
4th Prize Rs.200/-
0378 1007 3065 4126 5858 6334 6877
7447 8474 8629
5th Prize Rs.100/-
0051 2633 2646 5240 6099 6525 7493
8384 9317 9839
6th Prize Rs.50/-
0284 1793 2778 4204 5682 7341 8900
0438 1827 2850 4515 5703 7475 9093
0491 1950 3084 4566 5907 7487 9139
0566 2048 3271 4592 6065 7556 9165
0608 2120 3324 4640 6226 7563 9271
0654 2269 3426 4821 6231 7565 9284
0660 2305 3444 4947 6396 7654 9357
0799 2345 3561 5014 6492 7706 9405
1022 2409 3631 5035 6526 8039 9582
1030 2431 3817 5264 6552 8202 9766
1366 2477 3860 5290 6681 8450
1417 2507 4039 5362 6913 8548
1560 2595 4061 5369 7093 8584
1699 2649 4169 5379 7200 8672
1765 2711 4195 5506 7268 8700

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:01/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 167854
2nd Prize Rs.7000/- 28229
3rd Prize Rs.3500/-
02967 11321 32962 43611 56904
58142 62549 69377 77135 80313
4th Prize Rs.200/-
0342 2521 3882 6197 7634 7954 9485
9689 9789 9861
5th Prize Rs.100/-
0442 2480 3079 3903 3978 5700 6114
7669 8685 9797
6th Prize Rs.50/-
0005 1642 3150 4616 5956 7095 8781
0147 1672 3291 4752 6017 7584 9146
0243 1717 3435 4782 6043 7603 9309
0347 1815 3527 4899 6100 7733 9337
0458 1938 3583 5074 6112 7856 9465
0498 2124 3664 5085 6183 7865 9509
0681 2139 3755 5114 6398 8073 9595
0719 2331 3797 5191 6809 8290 9623
0779 2378 3802 5309 6815 8307 9668
0789 2487 3837 5397 6869 8331 9952
1220 2522 3988 5689 6881 8355
1273 2548 4054 5729 6920 8517
1288 2620 4068 5770 6957 8589
1296 2769 4331 5902 6985 8601
1641 2853 4512 5905 7087 8725

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 859549
2nd Prize Rs.7000/- 30257
3rd Prize Rs.3500/-
01418 11143 30743 61065 61766
64369 69708 77881 81082 92121
4th Prize Rs.200/-
2392 2907 3245 3338 3730 5989 6721
7081 9915 9945
5th Prize Rs.100/-
0526 1898 2827 3329 4082 4636 5800
6009 7598 9649
6th Prize Rs.50/-
0014 1210 2720 4453 5855 7895 9250
0099 1237 2749 4490 6055 7905 9296
0139 1295 3239 4538 6107 7930 9299
0329 1377 3402 4554 6228 7960 9385
0416 1656 3418 4690 6238 7996 9599
0594 2153 3432 4694 6363 8034 9610
0753 2171 3564 4712 6499 8040 9750
0787 2281 3592 4891 6525 8433 9833
0830 2344 3815 4950 6981 8468 9846
0882 2431 3827 4951 6996 8505 9884
0941 2464 3882 4995 7055 8745
1024 2466 4058 5039 7125 8756
1044 2471 4071 5130 7387 8842
1142 2540 4251 5677 7551 9189
1161 2631 4366 5772 7888 9204

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:01/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 578110
2nd Prize Rs.7000/- 73861
3rd Prize Rs.3500/-
13435 13806 14649 15082 27976
29991 40325 50931 73544 84342
4th Prize Rs.200/-
4484 4684 6866 7134 7212 7857 8219
8492 9117 9863
5th Prize Rs.100/-
1271 1818 2216 2782 3895 5280 8156
8290 9395 9791
6th Prize Rs.50/-
0132 1307 3318 5365 6724 7890 9199
0156 1411 3463 5392 6777 7987 9213
0330 1531 3629 5408 6863 7988 9319
0449 1697 3711 5448 6868 8183 9322
0603 1737 3766 5469 6910 8255 9429
0728 2097 3953 5574 6937 8312 9487
0745 2180 4018 5640 6970 8502 9556
0763 2271 4080 5655 7080 8721 9641
0801 2284 4114 5735 7101 8735 9729
0843 2295 4139 6027 7330 8859 9903
1055 2615 4455 6196 7367 8862
1100 2661 4914 6311 7520 8865
1153 2900 5259 6346 7603 8891
1167 2946 5269 6536 7721 9028
1177 3118 5301 6596 7835 9196

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 126483
2nd Prize Rs.7000/- 07729
3rd Prize Rs.3500/-
07617 13307 18600 32550 69839
73939 77296 81343 98942 99989
4th Prize Rs.200/-
0094 1099 2675 3324 5105 5240 7215
7835 8599 9429
5th Prize Rs.100/-
0925 1653 2439 3529 4403 5161 7115
7494 8717 9921
6th Prize Rs.50/-
0269 1935 3798 5070 7134 8157 9275
0318 2285 3851 5074 7147 8173 9390
0346 2292 4015 5469 7256 8199 9584
0489 2447 4068 5479 7292 8355 9614
0578 2471 4149 5484 7424 8393 9646
0723 2608 4242 5746 7463 8494 9718
0994 2616 4398 6063 7540 8653 9723
0997 2923 4454 6087 7565 8713 9813
1268 3298 4765 6193 7866 8727 9893
1408 3371 4868 6463 7906 8792 9944
1416 3439 4916 6652 7915 8855
1514 3448 4928 6666 7941 8914
1515 3518 4958 6715 8028 9054
1722 3618 4972 7032 8131 9187
1897 3671 5006 7083 8147 9227

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:01/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 622277
2nd Prize Rs.7000/- 32673
3rd Prize Rs.3500/-
03803 24434 35790 40001 61404
77457 82247 86220 88972 94290
4th Prize Rs.200/-
0478 1400 1667 2180 2776 3659 6627
7792 8677 9982
5th Prize Rs.100/-
0605 1403 1925 2512 3140 4027 5816
6266 6988 8204
6th Prize Rs.50/-
0080 1678 3455 4730 5964 7573 8715
0484 1679 3531 4848 6002 7629 8875
0728 1815 3559 4885 6128 7651 9088
0780 1855 3665 4914 6201 7681 9229
0880 2061 3938 4987 6208 7726 9487
0947 2102 3994 5013 6280 7782 9539
1060 2181 4170 5123 6304 7815 9547
1167 2205 4175 5138 6388 7899 9582
1311 2215 4250 5246 6430 7909 9713
1317 2376 4291 5287 6694 7940 9887
1360 2398 4467 5462 6973 7995
1376 2489 4560 5543 7016 8203
1574 2582 4570 5695 7103 8257
1612 2754 4663 5774 7426 8644
1656 2830 4678 5931 7547 8697

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 176362
2nd Prize Rs.7000/- 65146
3rd Prize Rs.3500/-
04051 14983 17462 23830 35180
36301 57295 62754 81746 93004
4th Prize Rs.200/-
1191 1785 2433 2443 2588 3639 6990
7498 8086 9479
5th Prize Rs.100/-
0125 0676 1582 1737 3570 3623 4024
4092 6162 6693
6th Prize Rs.50/-
0028 1123 3145 4657 6325 7623 8782
0036 1349 3169 4902 6540 7683 8788
0082 1407 3217 5136 6619 7901 9304
0085 1432 3257 5321 6623 7947 9480
0216 1657 3714 5472 6713 7949 9493
0229 1739 3791 5538 7002 8128 9588
0242 2361 3837 5630 7055 8180 9733
0260 2462 3841 5704 7062 8198 9855
0305 2676 4048 5773 7101 8245 9916
0408 2845 4249 5870 7106 8419 9952
0428 2918 4315 5890 7173 8465
0498 2920 4406 6000 7292 8555
0518 2968 4552 6055 7428 8570
0875 3015 4565 6132 7444 8655
1118 3108 4643 6180 7454 8739

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:01/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 262325
2nd Prize Rs.7000/- 49954
3rd Prize Rs.3500/-
16335 27188 38533 38939 49360
51460 62943 73924 84621 95731
4th Prize Rs.200/-
0117 0831 1204 3071 4058 4122 6081
6715 7367 8276
5th Prize Rs.100/-
0223 1527 2822 2969 3075 3314 4675
5177 7999 8815
6th Prize Rs.50/-
0107 1217 3076 4558 6056 7665 8943
0257 1316 3121 4671 6168 7723 9102
0279 1507 3171 4723 6289 7835 9175
0422 1534 3279 4835 6500 8074 9241
0479 1560 3355 4884 6721 8199 9322
0631 1779 3555 5026 6749 8322 9477
0639 1793 3610 5192 6783 8375 9507
0669 1838 3700 5251 7115 8376 9558
0676 2216 3802 5358 7139 8416 9830
0859 2432 3884 5533 7357 8517 9857
0919 2482 3943 5574 7393 8686
0938 2486 4119 5603 7463 8762
1086 2591 4140 5769 7519 8811
1092 2639 4276 5791 7533 8828
1212 2675 4324 5988 7651 8918

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 315227
2nd Prize Rs.7000/- 37836
3rd Prize Rs.3500/-
15819 26670 37270 48275 48524
59264 61391 72354 83747 94493
4th Prize Rs.200/-
0209 0271 0734 2234 4812 5312 6528
6847 8343 9068
5th Prize Rs.100/-
0354 1524 4647 4773 5451 6705 6975
8454 8743 9121
6th Prize Rs.50/-
0064 1277 2812 4362 6232 7285 8857
0171 1544 3219 4417 6303 7329 8874
0206 1616 3228 4552 6327 7424 9150
0233 1620 3245 4614 6358 7507 9211
0278 1774 3445 4701 6373 7715 9399
0473 1958 3521 4835 6438 7749 9602
0477 2008 3603 4836 6456 7787 9645
0481 2060 3605 5387 6467 8015 9668
0596 2196 3633 5696 6539 8046 9695
0722 2309 4005 5719 6661 8059 9839
0814 2369 4082 5785 6689 8219
0908 2398 4092 5826 6857 8255
1045 2495 4211 5875 6895 8292
1093 2636 4223 5911 7005 8538
1275 2782 4278 6065 7063 8615

# మణిపూర్‌లో చట్టాలున్నాయా?

≫ మొత్తం సుదీర్ఘ నిర్లక్ష్యం జాప్యంతో కొనసాగిందని ఎఫ్ఐఆర్‌లు, వాంగ్మూలాలను కూడా రికార్డుచేయలేదని చీఫ్‌జస్టిస్ డా.డివైచంద్రచూడ్ ఆధ్వర్యంలోని బెంచ్ తీవ్రస్వరంతో ప్రశ్నించింది. జస్టిస్ జెబి పార్ధీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలు కూడా ఉన్న బెంచ్ మణిపూర్‌పై తీవ్రస్థాయిలో సిబిఐని ప్రశ్నించింది. సొలిసిటర్‌జనరల్‌ఖ తుషార్ మెహతా మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోపరిస్థితులు అధ్వాన్నంగా ఉన్న మాట వాస్తవమేనన్నారు. పోలీసులు ఇద్దరు గిరిజన మహిళల సంఘటనపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసారని, విడియో వచ్చినతర్వాత మాత్రమే నమోదుచేసారని, మే 4వ తేదీ సంఘటన జరిగితే ఇపుడు నమోదుచేసారని బెంచ్ తీవ్రంగా ప్రశ్నించింది. ఈసంఘటనతోనే ఈ ఘర్షణలు ప్రారంభం అయిన మేనెలనుంచి జులై చివరివరకూ కూడా మణిపూర్‌లో చట్టాలు అమలుకావడంలేదని తెలుస్తోందని, అధికార యంత్రాంగం పూర్తిగా అధ్వాన్నంగా వ్యవహరించిందని మందలించింది.ఏడవతేదీ జరిగే విచారణకు మణిపూర్ పోలీస్ డిజిపి కూడా హాజరుకావాలని బెంచ్‌ఆదేశించింది. ఇక కార్‌వాష్ కంపెనీలో ఇద్దరు మహిళల రేప్‌పై తుషార్‌మెహతా మాట్లాడుతూ 37మంది సాక్షులను విచారించారని, 14 మంది కార్‌వాష్ ఉద్యోగులను కూడా విచారించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా విచారణపూర్తి అయ్యేంతవరకూ సిబిఐ తన వాంగ్మూలాన్ని నమోదుచేయవద్దని సుప్రీంకోర్టు బెంచ్ ఆదేశించింది. ఇద్దరు గిరిజనయువతులనుంచి వాంగ్మూలాలు సేకరించవద్దని ఆదేశించింది. తుషార్ మెహతా మాట్లాడుతూ ఈకేసులో సిబిఐ సాక్ష్యాలు నమోదుచేయకపోతే మాజీ మంత్రి కపిల్ సిబాల్ వెంటనే తాము డ్యూటీ సక్రమంగా చేయడంలేదని ఆరోపిస్తారని ప్రస్తావించారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత చీఫ్‌జస్టిస్ ఉత్తర్వులు జారీచేస్తూ సిబిఐ సుప్రీం బెంచ్ విచారణపూర్తి అయ్యేంతవరకూ వాంగ్మూలాలు నమోదుచేయవద్దని స్పష్టంచేసారు. సిబిఐ మంగళవారం బాధితమహిళలు ఇద్దరినుంచి వాంగ్మూలాలు నమోదుచేసేందుకు వెళ్లడంతో వారి తరపు న్యాయవాది నిజాముద్దీన్‌పాషా సుప్రీంబెంచ్ విచారణలోప్రస్తావించారు.

# భగ్గుమన్న హార్యానా

≫ ప్రైవేటు వాహనాలకు అల్లరి మూకలు నిప్పుపెట్టాయి. సాయంత్రానికి పలు ప్రాంతాలకు ఈ హింస వ్యాప్తి చెందింది. ఈ ఘటన నేపథ్యంలో నుహ్ లోని నల్హర్ మహదేవ్ మందిర్‌లో 2,500 మందికి పైగా చిక్కుకుపోయారు. ఈ గుడిలో ఉన్న వారిని టార్గెట్ చేసుకుని అల్లరి మూకలు రాళ్లదాడికి దిగాయి. సమీపంలోని కొండపైకి ఎక్కి కాల్పులు జరిపాయి. దీంతో కొన్ని గంటలపాటు లోపల ఉన్న వారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. తర్వాత పోలీసులు వారిని కాపాడారు. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికి ఓ వర్గం కట్టడానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలకు సంబంధించి 20 మందికిపైగా పోలీసులు అరెస్టు చేశారు. ఘర్షణల్లో ఇప్పటిదాకా నలుగురు చనిపోగా, 30 మందికిపైగా గాయపడ్డారు. సోహ్నా మనేశ్వర్, పటౌడి ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేశారు.

**మోనూ మనేసర్ బాధ్యుడు!**

హార్యానాలో చెలరేగిన మత ఘర్షణలు తీవ్ర విధ్వంసాన్ని కలిగిస్తున్నాయి. కార్లు, వాహనాలు, దేవాలయాలు మసీదులు ధ్వంసం చేస్తున్నారు. విహెచ్‌పి ఆధ్వర్యంలో నుహ్‌జిల్లాలో నిర్వహించినశోభాయాత్రలో ఈ అల్లర్లు షురూ అయ్యాయి. ఇప్పటివరకూ ఇద్దరుపోలీసులు, నలుగురు పౌరులు చనిపోగా 200 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘర్షణలకు ప్రధాన కారణం భజరంగ్‌దళ్‌కు చెందిన మోనూ మనేసర్ అని చెపుతున్నారు. మోనూ అనే ఈ వ్యక్తి ఎవరన్నది ఇపుడు చర్చనడుస్తోంది. శోభాయాత్రకు మోనూ మనేసర్ వస్తున్నాడని తెలియడంతోనే వివాదం రేగింది. ఇద్దరు ముస్లిం యువకుల హత్యకేసులో మోనూ మనేసర్ కీలక నిందితుడిగా ఉన్నారు. విహెచ్‌పి నిర్వహించిన ఊరేగింపులో ఆతడు పాల్గొంటున్నట్లు తెలిసిందే. దీనితో మరో వర్గం ఆ ర్యాలీని అడ్డుకునేప్రయత్నంచేసింది. రెండు వర్గాలమధ్య ఉద్రిక్తతలు రేగాయి. భారీ స్థాయిలో ఆస్తి నష్టంజరిగింది. నలుగురు మరణించారు. గురుగ్రామ్‌లో రాత్రికి రాత్రే ఓ మసీదును కాల్చివేసారు. కాగా భజరంగ్‌దళ్ సభ్యుడు అయిన ఈ మోనూ మనేసర్ ఇద్దరు ముస్లిం యువకుల హత్యకేసులోప్రధాన నిందితుడు. 30 ఏళ్ళ లమోనూ మనేసర్ రాజస్థాన్‌లోని భివానీలో ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇద్దరు ముస్లింలను కిడ్నాప్‌చేసి హత్యచేసినట్లు ఆరోపణలున్నాయి.

# పరిహారం ఇప్పించండి

≫ సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క నేతృత్వంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, మాజి పిసిసి అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, మాజీ ఎంపి మల్లురవి, టిపిసిసి ఉపాధ్యక్షుడు సంగిశెట్టి జగదీష్ నేతృత్వంలోని బృందం కలిసి గత పదిరోజులుగా కురిసిన భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రంలోని రైతులు ప్రజలు తీవ్రంగా నష్టపోయారని వారిని ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. వరద బాధితులకు నష్టపరిహారం ఇచ్చేలా గవర్నర్ చొరవ తీసుకోవాలని వారు కోరారు. అనంతరం రాజ్‌భవన్ ఎదుట భట్టీ విక్రమార్క విలేఖరులతో మాట్లాడుతూ గవర్నర్‌తో జరిగిన సమావేశ వివరాలు వెల్లడించారు. భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు ప్రభుత్వంను హెచ్చరించినా తెలంగాణ ప్రభుత్వం మాత్రం తన యంత్రాంగంను సమాయత్త పరచలేదని ఆయన ఆరోపించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వార్షిక మెయింటెన్సుకు నిధులు విడుదల చేయకుండా చేసిన నిర్లక్ష్యం ఫలితంగానే వరదలు ముంచెత్తి ప్రజలు అల్లాడిపోయారని ఆయన నిందించారు. కాళేశ్వరం సీతారామ ప్రాజెక్టుల నిర్మాణం అశాస్త్రీయంగా జరగడంవల్లే అనేక గిరిజన గూడెంలు ముంపుకు గురైనాయి.మున్నేరు, కిన్నెరసాని నదులపై నిర్మించిన చెక్ డ్యాములు ఇంజనీరింగ్ అధికారులతో శాస్త్రీయంగా డిజైన్ చేసి నిర్మాణం చేసి ఉంటే నష్టం జరిగి ఉండేది కాదు. ప్రజల అవసరాల కోసం కాకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ అవసరాల కోసం అధికార యంత్రాంగాన్ని వాడటం వల్ల ఇలాంటి విపత్కరల పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టడంలో యంత్రాంగం వైఫల్యం చెందింది.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీతక్క, పోదెం వీరయ్య, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రభుత్వంకు విజ్ఞప్తి చేసి రెస్క్యూ టీమ్‌లను పంపించాలని కోరినా కెసిఆర్ ప్రభుత్వం పెడచెవిన పెట్టినదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో వరదలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆ బాధితులను ముంపుకు గురైన ఏజెన్సీలను సందర్శించకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ మహారాష్ట్ర టూర్ కి వెళ్ళడం ఏంటనీ ఆయన నిందించినారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరినపుడు నీతిమాలిన, పనికిమాలిన ఆలోచనలేని నాయకులు అంటూ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు తిరస్కరిస్తూ వ్యక్తిగతంగా దుర్భాషలాడినారని భట్టీ గుర్తుచేసుకున్నారు. 2023-24లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆర్టీసి విలీనం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఆ భయంతోనే కెసిఆర్ విలీనం నిర్ణయం తీసుకొందని అన్నారు.కాంగ్రెస్ పల్లెపల్లెకు బస్సు అనే నినాదంతో ఆర్టీసి సంస్థను సంస్థాగతంగా ఆర్థికంగా బలోపేతం చేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ఆర్టీసి ఆస్తులు పెంచగా బిఆర్‌ఎస్ ప్రభుత్వం కొల్లగొట్టడానికి చూస్తే రోడ్లపైకి వచ్చి వాటి పరిరక్షణకు ఉపక్రమిస్తామని హెచ్చరించారు.1978 సంవత్సరంలో ఇందిరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సమయంలో ఇంటికో దీపం ఊరికో బస్సు నినాదంతో ఊరూరికి బస్సువెయించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. ప్రజల అవసరాలు ముఖ్యమంత్రికి ముఖ్యం కాదని రాజకీయ అవసరాలే ఆయనకు ముఖ్యమని భద్రాచలం నుంచ ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతం అల్లాలాడుతుంటే మహారాష్ట్రకు ప్రత్యేక విమానాలు పంపించి అక్కడి నాయకులను ప్రగతి భవన్‌కు పిలిచి గులాబి కండువా కప్పుతున్నారని వరదబాధితులను ఆదుకునేందుకు ఆసక్తి చూపడంలేదని ఆయన అన్నారు. మహారాష్ట్రకు విమానాలు పంపే ముఖ్యమంత్రి వరద ప్రాంతాలకు ఎందుకు హెలికాప్టర్లు పంపడంలేదని నిలదీశారు.



మంగళవారం ఢిల్లీలోని కూరగాయల మార్కెట్‌లో రైతులతో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

# బిల్లులను తిప్పి పంపడం నా ఉద్దేశం కాదు

### ఎందుకు తిరస్కరించానో కారణాలు చెప్పాను: గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు1:** సోమవారం మంత్రి వర్గ సమావేశం అనంతరం గవర్నర్ తమిళిసైను ఉద్దేశించి మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను తాజాగా గవర్నర్ ఖండించారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు ఎందుకు తిరస్కరించారో కారణాలను చెప్పానని తెలిపారు. బిల్లులను తిప్పి పంపడం తన ఉద్దేశం కాదని పేర్కొన్న తమిళిసై... తాను ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని కకలావికలం చేసిన వరదలపై గవర్నర్ స్పందించారు. వర్షాల వల్ల ప్రజలు పడిన ఇబ్బందులు తనకు ఎంతో బాధను కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను చూస్తుంటే బాధేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తానని గవర్నర్ స్పష్టం చేశారు. వరద ప్రభావంతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వాన్ని నివేదిక అడిగానని... రాగానే కేంద్రానికి పంపిస్తానని తమిళిసై స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రజలకు ప్రభుత్వం మరింత రక్షణ కల్పించాల్సిందని గవర్నర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. మారుమూల ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడ్డారని, నీట మునిగిన ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని తెలిపారు. వర్షాలపై కొన్ని పార్టీలు మెమోరాండం ఇచ్చాయని... ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

**2-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పుష్యమి
పాడ్యమి రా.10-07; శ్రవణం మ.03-17
వర్జ్యం రా.07-00 ల 08-29
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు, వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**మిథునం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. సామాన్య ధన లాభం పొందుతారు.

**సింహం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశం. ఉద్యోగులకు స్థాన చలనం.

**కన్య:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** వ్యాపారులకు రుణాలు మంజూరవుతాయి. శుభ వార్తలు వింటారు.

**వృశ్చికం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సామాన్య ధన లాభం.

**ధనస్సు:** రుణాలు తీరుస్తారు. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**మీనం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. వృత్తి కళాకారులకు బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## భూములు ప్రభుత్వానికే

≫ఇచ్చింది. అనంతరం ప్రభుత్వ నోటీసులపై ఆక్రమణదారులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ప్రైవేటు వ్యక్తులకు చెందుతాయని సింగిల్ బేంచ్ తీర్పు చెప్పింది.సింగిల్ బేంచ్ తీర్పును సవాల్ చేస్తూ డివిజన్ బేంచ్ ను ప్రభుత్వం ఆశ్రయించింది. తీర్పు ప్రభుత్వంకు అనుకూలంగా రాగానే డివిజన్ బేంచ్ తీర్పును సుప్రీంకోర్టులో ప్రైవేటు వ్యక్తులు సవాల్ చేశారు. దీనిపై విచారణజరిపిన ధర్మాసనం ప్రైవేటు వ్యక్తుల పిటిషన్ కొట్టివేసింది. ఇకపై కోర్టుల జోక్యం చేసుకొనే అధికారంలేదని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో తెలంగాణ ప్రభుత్వంకు ఆ భూములపై హక్కు దఖలుపడినది.

## ఉగ్రవాది అరెస్టు

≫ విషయమై తర్ఫీదును ఇవ్వడం వంటివి ఈ సంస్థ చేసినట్లు తెలడం విదితమే. ఈ సంస్థకు చెందిన 19 మందిని గత మే నెలలోనే అరెస్టుచేయగా ఇందులో హైదరాబాద్‌లో పట్టుబడ్డ వారు ఏడుగురు వున్నారు. ఈ కేసులో తాజాగా హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో సల్మాన్ అనే ఉగ్రవాది అరెస్టు కాగా గుజరాత్‌లో ముగ్గురు పట్టుబడ్డారు. సల్మాన్‌తో పాటు పరారీలో వున్న మరో ఇద్దరు ఉగ్రవాదులు హైదరాబాద్‌లో హెచ్‌యుటి తరపున కొత్తగా యువకులను చేర్పించడంలో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులుతేల్చారు. వీరు మొహదీపట్నంలో ఓచోట రివాల్వర్ వినియోగంలో శిక్షణ పొందినట్లు తేలింది. ఓ ప్రైవేటు సంస్థలో వీరు శిక్షణ పొందిన విషయం వెలుగు చూసింది. హైదరాబాద్‌లో కొత్తవారి చేత పేలుళ్లకు పాల్పడేందుకు వీరు పథకం పన్నినట్లు తేలింది. ఈ క్రమంలోనే యువతను ఆకర్షించేందుకు యూ ట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించినట్లు పోలీసుల విచారణలో తేలింది. హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఉగ్రవాదిని గుజరాత్‌కు విచారణ నిమిత్తం తరలించారు. కాగా పట్టుబడ్డ ఉగ్రవాదుల నుంచి హార్డ్ డిస్కులతో పాటు పెన్ డ్రైవ్‌లు, ఉగ్రవాద సాహిత్యం జప్తు చేశారు.

## నష్టం ఎంత?

≫ 3వేల 65 మీటర్ల మేర రోడ్డు కోతకు గురైందని వీటి అంచనా నష్టం 40కోట్ల32 లక్షలుగా ఉందని అన్నారు. పిఆర్ 61 రోడ్డు, 138.78 కి.మీ దెబ్బతిన్నాయి. అంచాన నష్టం 59 కోట్ల 31లక్షలు జిల్లాలో 231 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా, అడీషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డీవో రమేష్, కుమార్, సీపీవో సత్యనారాయణరెడ్డి, నీటి పారుదల శాఖ మున్సిపల్ కార్పొరేషన్ రెవిన్యూ ఆర్‌అండ్‌బి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి విద్యుత్ బకాయిల కోసం తెలంగాణపై చట్టరీత్యా చర్యలు

## పన్నుల వాటా నుండి మినహాయింపునకు యత్నం

## రాజ్యసభలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌కు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిల విషయమై తెలంగాణపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. రాజ్యసభలో మంగళవారం రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్ సమాధానమిస్తూ విద్యుత్ బాకాయిల కింద ఆంధ్రప్రదేశ్‌కు 6 వేల కోట్ల రూపాయలను తెలంగాణ చెల్లించాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన అనంతరం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు అత్యధికంగా ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లాయని చెప్పారు.

ఫలితంగా కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం తీవ్ర విద్యుత్ కొరతను ఎదుర్కొందని తెలిపారు, పునర్విభజన చట్టం 2014లో పేర్కొన్న నిబంధనలను అనుసరించి కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తెలంగాణ రాష్ట్రానికి విద్యుత్ సరఫరా చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్‌ను ఆదేశించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ సరఫరా చేసిన విద్యుత్ నిమిత్తం కొంత కాలం సక్రమంగానే చార్జీలను చెల్లించిన తెలంగాణ ప్రభుత్వం తదుపరి చెల్లింపులను నిలిపివేసిందన్నారు. ఫలితంగా తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ చార్జీల బకాయిలు 6 వేల కోట్ల రూపాయలకు పైగా పేరుకుపోయాయని తెలిపారు.

బకాయిల చెల్లింపుపై కేంద్ర ప్రభుత్వం ఉభయ తెలుగు రాష్ట్రాల అధికారులతో పలు మార్లు చర్చలు జరిపిందని వెల్లడించారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సరఫరా చేసినందుకుగాను తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కూడా కేంద్ర ప్రభుత్వంపై ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఒక రాష్ట్రం బకాయిలు చెల్లించకుండా మొండికేసిన సందర్భంలో వాటి చెల్లింపు కోసం కేంద్రం అనుసరించాల్సిన విధివిధానాలపై న్యాయ, ఆర్థిక మంత్రిత్వ శాఖలతో చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర పన్నులలో వాటా కింద తెలంగాణకు ఇచ్చే నిధుల నుండి ఈ బకాయిల మొత్తాన్ని మినహాయించేలా రిజర్వ్ బ్యాంక్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు కేంద్ర విద్యుత్ మంత్రి సింగ్ తెలిపారు.

# మార్చురీలో శవాన్ని కొరుక్కుతిన్న ఎలుకలు, పందికొక్కులు

## బట్టబయలైన జిల్లా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం



**భువనగిరి, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా ఏరియా ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్య వైఖరికి మార్చురీలో ఉన్న ఓ యువకుడిమృత దేహం పంది కొక్కులు, ఎలుకలకు ఆహార మైంది. వివరాలల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా నికి చెందిన పెరికల రవిశంకర్ భువనగిరి పట్టణంలో ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. మద్యానికి తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన పోలీసులు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. పోస్టుమార్టం నిమిత్తం డాక్టర్‌లు మార్చురీకు వెళ్లి చూడగా శవం మొఖంపై చర్మంపై ఎలుకలు, పందికొక్కులు కొరికిన ఘాట్లు లోతైన గుంతలు చూసి డాక్లర్‌లు అవాక్కయ్యారు. మృతుని కుటుంబ సభ్యులు గమనించి సిబ్బందిని నిలదీశారు. ఈ విషయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్చురీలో శవాలకు భద్రత లేకుండా పోవడం శోచనీయమని మార్చురీలకు ఎలుకలకు, పందికొక్కులకు, కుక్కలకు నిలయంగా మారాయని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

### సూపరింటెండెంట్‌ను వివరణ కోరిన కలెక్టర్

మార్చురీలో మృతదేహాన్ని ఎలుకలు, పందికొక్కులు కొరికిన సంఘటనపై కలెక్టర్ పమేలా సత్పథి ఆసుపత్రి సూపరింటెండెంట్, డాక్టర్‌లు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ నాయక్‌ను కలెక్టర్ వివరణ అడిగారు.

### సూపరింటెండెంట్ వివరణ

శవాల మార్చురీ గదులు చిన్నవిగా ఉండడం వలన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండకపోవడంతో ఎలుకలు, పందికొక్కులు తిరుగుస్తున్నాయని, అదేవిధంగా శవాలను భద్రపరిచే ఫ్రిజ్‌లు కూడా సరిగ్గా లేకపోవడంతో ఈ సంఘటన జరిగిందని సూపరింటెండెంట్ నాయక్ తెలిపారు. త్వరలోనే మార్చురీ గదులను కొత్త ఫ్రీజ్‌లను ఏర్పాటు చేసి సంఘటనలు పునరావృత్తం కానివ్వమని కలెక్టర్ వివరణ ఇచ్చారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న చైర్మన్ అశ్వద్ధామరెడ్డి, కన్వీనర్ హన్మంతు తదితరులు

# ఆర్టీసి విలీన ప్రక్రియ త్వరగా పూర్తిచేయండి

## ఆర్టీసి జెఎసి చైర్మన్ అశ్వత్థామరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** టిఎస్ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న రాష్ట్ర క్యాబినేట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ అశ్వద్ధామరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కేబినేట్ నిర్ణయానికి అనుగుణంగా విలీనానికి కమిటీ వేయాలని సమ్మె సమయంలో 34మంది మరణించారని వారి కుటుంబాలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా విలీన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు. అలాగే 2017,21 వేతన సవరణ కూడా చేయాలని కోరారు. నెలలోపు ఈప్రక్రియపూర్తి చేసి కమిటీలపై కార్మికులకు ఉన్న సందేహాలు నివృతి చేయాలన్నారు. అంతేకాకుండా కార్మికుల సూచనలు కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు, కన్వీనర్ హన్మంతు మాట్లాడుతూ ఆర్టీసి ఎలాంటి నిబంధనలు లేకుండా ఆర్టీసి కార్మికులను ఉద్యోగులుగా పరిగణించాలని కోరారు. విలీనంపై త్వరగా విధిదిధానాలు ప్రకటించి ప్రక్రియ పూర్తి చేయాలని సిసిఎస్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నరేందర్‌తోపాటు వివిధ ఆర్టీసి సంఘాల నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 417 మంది తహసీల్దార్ల బదలీ

**హైదరబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణలో పెద్ద ఎత్తున తహసీల్థార్లను ప్రభుత్వం బదిలీ చేసింది. రెండు మల్టీజోన్ల పరిధిలో 417 మంది తహసీల్థార్ల బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీలు చేపట్టారు. తహసిల్థార్‌ల బదిలీ చేస్తూ సిసిఎల్ ఏ ఆదేశాలు జారీచేసింది,. తెలంగాణలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బదిలీలు చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు చేయడంతో బదలీలు అనివార్యమయ్యాయి.




# హార్డ్‌వేర్ పార్కు హటావో.. తెలంగాణ బచావో

## మహాపాదయాత్ర చేపడుతున్నాం

## తెలంగాణ జన సమతి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** హార్డ్‌వేర్ పార్కు హటావో తెలంగాణ బచావో పేరుతో మహా పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం తెలిపారు. మంగళవారం ఈ మేరకు మహాపాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ఆగస్టు 7వ తేదీన నాదర్‌గూడ్ సెంటర్‌లో ప్రారంభమై ఆదిబట్ల మీదుగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ మీదుగా సాగుతుందన్నారు. ఉమ్మడి ఏపిలో జారీ చేసిన భూ సేకరణ నోటిఫికేషన్ వల్ల గత 24 సంవత్సరాలుగా నాదర్‌గూల్, ఆదిబట్ల ఎంఎం కుంట గ్రామాల ప్రజలు భూ దోపిడికి గురౌతున్నారన్నారు. అప్పటి ప్రభుత్వం అవసరమున్నా భూమిని సేకరించిందని, కానీ అవసరం లేదని భూమిని కూడా అన్యాయంగా ప్రభుత్వ ఖాతాలో చేర్చుకున్నారన్నారు. ఆ భూమిలో దాదాపు 20వేల ప్లాట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో వరదల మీద సమీక్ష నిర్వహించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా గురుకుల పరీక్ష నిర్వహణ ఎక్కడ లేదని విధంగా ఉందన్నారు. దీనిపై ప్రభుత్వం ఆలోచించాలన్నారు.

# పార్టీ ఫిరాయించిన వారికి కండువా కప్పుతున్న సిఎం

## స్వార్థరాజకీయాల కోసం కేంద్రంతో కుమ్మక్కు

## తెలంగాణ సొమ్ముతో మహారాష్ట్రలో రాజకీయాలు

## టిపిసిసి చీఫ్, ఎంపి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి తన స్వార్థ రాజకీయాల కోసం కేంద్రంతో కుమ్మక్కై దుర్మార్గంపు పాలన చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రజల ప్రాణాలను గాలికి వదిలివేయడంతో అధికార లెక్కల ప్రకారమే 40 మంది మృతి చెందారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు, మంగళవారం న్యూఢిల్లీలో తెలంగాణభవన్ వద్ద అంబెద్కర్ విగ్రహం ముందు రేవంత్ నాయకత్వంలో ఎంపిలు బైఠాయించి వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 20లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, వరదల వల్ల రూ.5 వేల కోట్ల నష్టం సంభవించిందన్నారు. సి ఎం కెసిఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొచ్చి ప్రధానమంత్రి మోడీని, హోంమంత్రి అమిత్‌షాను కలిసి నిధులు అడగాలని ఆయన సూచించారు. బిఆర్ఎస్ ఎంపిలు ఎందుకు పార్లమెంటుకు వస్తున్నారో తెలియడంలేదని ఆయన అన్నారు. చనిపోయినవారికి 25లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని పంటనష్టపోయిన వారికి ఎకరాకు 20వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.5వేల కోట్ల నష్టం జరిగితే రూ.500 కోట్లు మాత్రమే కేటాయించారని ఆయన అన్నారు. రైతులు వరదలో నష్టపోయారని ఇపుడు కెసిఆర్‌కు రాజకీయాలు చేసే సందర్భమా అని రేవంత్ ప్రశ్నించారు. మానవత్వం ఉన్నవారు రాజకీయాలు చేయరని ఆయన అన్నారు, తెలంగాణ సొమ్ముతో మహా రాష్ట్రలో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్ళకుండా ముఖ్యమంత్రి సిగ్గు లేకుండా మహారాష్ట్రాకు వెళ్ళి పార్టీ ఫిరాయించిన వారికి కండువా కప్పుతున్నారని ఆయన నిందించారు. ముఖ్య మంత్రి డిల్లీకి వచ్చి వరద నష్టంపై కేంద్రానికి నివేదిక ఇవ్వాలన్నారు. కేంద్రం తెలంగాణను ఆదుకోక పోతే పార్లమెంట్ ను స్తంభింపజేసి వరదసహాయం సాధిస్తామని రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. ఇసుక మేటలు వేసిన భూముల రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. రోడ్ల విద్యుత్ వ్యవస్థలు నాశనమైనాయని వాటికి నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

# ఇక ఒకటిగా బహుళ పవర్ ఎక్స్ఛేంజీలు

## సిఇఆర్‌సికి కేంద్రం సూచన

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలోని పవర్ ఎక్స్ఛేంజీలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ అథారిటీ (సిఇఆర్‌సి)కి కేంద్రం సూచించింది. దేశంలోని అన్ని ప్రాంతాలు ఇప్పటికే కలిసి ఉన్నాయని, ఇప్పటికే ఒకే మార్కెట్, ఒకే ధర ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్ఛేంజీలను కూడా కలపాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. దేశంలోని బహుళ పవర్ ఎక్స్ఛేంజీలను కలిపే ప్రక్రియను ప్రారంభించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఇది ట్రేడింగ్ ఫ్లాట్ ఫారమ్‌ల వద్ద విద్యుత్ ధర ఆవిష్కరణలో ఏకరూపతను నిర్ధారించడానికి ప్రయత్నించే విధానానికి అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం దేశంలో మూడు పవర్ ఎక్స్ఛేంజీలు ఉన్నాయి. వీటిలో ఇండియన్ ఎలక్ట్రిసిటీ ఎక్స్ఛేంజ్ (ఐఇఎక్స్), పవర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (పిఎక్స్ఐఎల్), హిందుస్తాన్ పవర్ ఎక్స్ఛేంజ్ (హెచ్‌పిఎక్స్) ఉన్నాయి. ప్రస్తుతం ప్రతీ ఎక్స్ఛేంజీలో రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలైన కొనుగోలుదారులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన (జెన్‌కో) విక్రేతలు కరెంటుకు సంబంధించిన లావాదేవీలను నిర్వహిస్తున్నాయి. అంతేకాకుండా వేటికవే వివిధ రేట్లకు విద్యుత్‌ను విక్రయిస్తున్నాయి. కొన్ని ఎక్కువ, మరికొన్ని తక్కువ ఇలా ఒక రేటు లేకుండా విద్యుత్ విక్రయాలు చేస్తున్నాయి. ఈ పవర్ ఎక్స్ఛేంజీలన్నింటినీ ఒకే చోటకు చేర్చడం ద్వారా విద్యుత్ ధరలు ఒకే రీతిన ఉంటాయని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు.

# కొడుకును కడతేర్చిన కన్నతండ్రి

**కొత్తగూడెం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మద్యం మత్తులో తరచూ తనతో గొడవ పడుతున్నాడని కోపోద్రిక్తుడైన తండ్రి తన కొడుకును హత్య చేసిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ప్రధాన ఆస్పత్రి సమీపంలోని గౌతం నగర్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... గౌతంనగర్ కాలనీలో నివాసం ఉంటున్న జమ్ముల రాజయ్య తన కొడుకు అవివాహితుడైన శంకర్ (35) మద్యానికి బానిసై తరచూ కుటుంబసభ్యులతో గొడవ పడుతున్నాడు. ఈ నేపథ్యంలో మంగళవారం తెల్లవారు జామున ఉదయం 4 గంటలకు తాను మద్యం తాగడానికి రూ.300 ఇవ్వాలని గొడవ చేస్తుండగా విసిగెత్తిన తండ్రి పక్కనే ఉన్న గొడ్డలితే అతన్ని నరికాడు. దీంతో శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, సీఐలు సంఘటనాస్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

## నేటి నుంచి దరఖాస్తులు స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)కు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ పరీక్షకు సంబంధించి బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణకు ఆగస్టు 16 చివరి తేదీ. సెప్టెంబరు 15వ తేదీన పరీక్ష నిర్వహించి అదేనెల 27వ తేదిన ఫలితాలను విడుదల చేయనున్నారు. సెప్టెంబరు 15న ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.00గటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పేపర్ 2 ఉంటుంది. సెప్టెంబరు 9 వేతది హాల్‌టికెట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ పరీక్షకు సంబందించి దరఖాస్తు రుసుము రూ.400లుగా నిర్ణయించారు.

పూర్తి వివరాలను https://tstet.cgg.gov.in వెబ్‌సైట్‌లో ఉన్నాయి.

### అర్హత సాధించిన వారు

| సంవత్సరం | పేపర్ 1 | పేపర్ 2 |
| --- | --- | --- |
| 2011 | 44.27 | 49.68 |
| 2012 | 44.53 | 47.02 |
| 2012 | 45.39 | 46.56 |
| 2014 | 61.86 | 28.56 |
| 2016 | 54.45 | 25.04 |
| 2017 | 57.37 | 19.51 |
| 2022 | 32.68 | 49.64 |

పేపర్ 1 పరీక్షకు డిఈడి, బిఈడి అభ్యర్థులు పరీక్ష రాసుకునే అవకాశం కల్పించారు. బిఈడి అర్హత కలిగిన అభ్యర్థులు పేపర్ 2తో పాటు పేపర్ 1 పరీక్ష రాసుకునే అవకాశం కల్పించారు.

తాజా అంచానల ప్రకారం రాష్ట్రంలో 1.5లక్షల డిఎడ్, 4.5లక్షల మంది బిఎడ్ అభ్యర్థులు ఉన్నారు. 2017 టిఆర్‌టి నోటిఫికేషన్ ద్వారా 8792 టీచర్ల పోస్టులను భర్తీ చేశారు. గతంలో టెట్‌కు ఏడు సంవత్సరాల వ్యాలిడిటీ ఉండగా, రెండు సంవత్సరాల క్రితం టెట్‌కు వ్యవధిని జీవతకాల పొడగించారు. పైగా గతంలో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులకు పోటీపడే అవకాశం డిఎడ్ వారికే ఇవ్వగా, ఇటీవలే బిఈడి వారికి అవకాశం కల్పించారు. దీంతో గతంలో టెట్‌క్వాలిఫై అయిన వారితో పాటు బిఈడి అభ్యర్థులకు ఉపశమనం కలిగింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు రెండు లక్షల మంది టెట్ క్వాలిఫై కానివారు ఉన్నారు. వీరేకాకుండా కొత్తగా బిఈడి, డిఎడ్ పూర్తిచేసినవారు మరో 20వేల వరకు ఉన్నారు.

# తెలంగాణలో కూలనున్న కమీషన్ ప్రభుత్వం

## మహిళలు చైతన్యంతో పనిచేయాలి

## రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, నెట్టా డిసౌజా




**హైదరబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** కర్ణాటకలో 30శాతం కమీషన్ తీసుకుంటే తెలంగాణలో 50 శాతం కమీషన్ తీసుకుంటున్నారని అవినీతి ప్రభుత్వం తెలంగాణలో కూలిపోతుందని తెలంగాణ ఇంచార్జీ మాణిక్యరావ్ ఠాక్రే అన్నారు. మంగళవారం గాంధీ భవన్‌లో మహిళా కాంగ్రెస్ స్టేట్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంకు హాజరైన మాణిక్యరావ్ ఠాక్రే మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ రెండూ ఒకే తానులో ముక్కలని అభివర్ణించారు. లిక్కర్ స్కాంలో ఢిల్లీలో అరెస్టులు జరుగుతాయి కానీ తెలంగాణలో జరుగడంలేదని ఇదే ప్రబల ఉదాహరణగా అయన ఎత్తి చూపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కెసిఆర్ కుటుంబం ప్రాతినిధ్యం వహించే ప్రాంతాల్లోనే అత్యధికంగా కడుతున్నారని ఇతర ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని ఆయన కోరారు. తెలంగాణలో మిగులు బడ్జెట్ వుండేదని అలాంటిది తొమ్మిదిన్నర ఏళ్ళలో ఐదులక్షల కోట్ల అప్పులు చేసినారని ఏం అభివృద్ది చేశారో బిఆర్ఎస్ పాలకులు శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కుటుంబపాలనకు చరమగీతం పాడాలని దీనికోసం మహిళలు కృషి అవసరం అని అన్నారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నెట్టా డిసౌజా మాట్లాడుతూ పకడ్బందిగా మహిళలు పనిచేయాలని కోరారు. జిల్లా ప్రసిడెంట్లు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, జిల్లా కమిటి మెంబర్లు, మండల కమిటీ, పట్టణకమిటీలు వేసి బూతు స్థాయిలో మహిళా ప్రాతినిధ్యం పెంచాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేయాలని కోరారు. 17 పార్లమెంటు అబ్జర్వర్ను నియమిం చామని వారు పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పర్యటన చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మహేష్‌గౌడ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చింతా మోహన్

# దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయం

## ఇండియా కూటమి 350 పైచిలుకు సీట్లు గెలుస్తుంది

## కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఇండియా కూటమికి 350పైచిలుకు సీట్లు గెలుచుకుంటుందని కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ అన్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్డీఏ కూటమి పతనం ప్రారంభమైందని ప్రజలకు సరైన సాలన అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏకు 150 సీట్లు కూడా రావలన్నారు. అలాగే ఏపీలోనూ జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యాడని రాబోయే ఎన్నికల్లో వైసిపికి 10సీట్లు రావడం గగణమేనని పులివెందులలో కూడా ఓడిపోవచ్చన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ సైతం వాడుకున్న ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డి ది అన్నారు. చంద్రబాబు 14 యేళ్ల ముఖ్యమంత్రి ఉండి కూడా ఏపీకి చేసిందేమీ లేదన్నారు. అలాగే సినిమాయాక్టర్‌పై ఏపీ ప్రజలకు నమ్మకం లేదన్నారు. ఇటు తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని చింతా మోహన్ పేర్కొన్నారు.

# పాఠశాలల యాజమాన్యాలతో ట్రాఫిక్ చీఫ్ భేటీ

## విద్యార్థుల భద్రత, వాహనాల ఫిట్‌నెస్, పార్కింగ్ కోసం చర్యలపై సూచనలు

**హైదరబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జంట నగరాలలో పాఠశాల విద్యార్థుల భద్రతకు యాజమాన్యాలు చేబట్టాల్సిన చర్యలతో పాటు వాహనాల ఫిట్‌నెస్, పార్కింగ్‌కు అనుసరించాల్సిన పద్దతులపై సిటీ ట్రాఫిక్ విభాగం పాఠశాలల యాజమాన్యాలతో మంగళవారం భేటీ అయ్యింది. పబ్లిక్ గార్డెన్స్ వద్ద గల ట్రాఫిక్ పోలీసు విభాగం కార్యాలయంలో జరిగిన ఈ భేటీకి ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులు ముఖ్యంగా చిన్నారుల భద్రతకు పెద్ద పీట వేయాలని కోరారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చిన తరువాత వారు తిరిగి ఇళ్లకు వెళ్లే వరకు భద్రత విషయంలో యాజమాన్యాలు జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. ఇటీవల కాలంలో వెలుగుచూసిన కొన్ని ఘటనలు, ఇంకొన్ని ప్రమాదాల నేపథ్యంలో విద్యార్థుల విషయంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకు ండా చూడాలని ఆయన తెలిపారు. పాఠశాలల జోన్లుగా వున్న ప్రాంతాలలో ట్రాఫిక్ విషయంలో పోలీసులు తగిన చర్యలు తీసు కుంటున్నా యాజమాన్యాలు కూడా తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు. విద్యార్థుల రాకపోకల కోసం పాఠశాలల యాజమాన్యాలు వాడుతున్న బస్సు లు, ఇతర వాహనాలు నిరంతరం ఫిట్‌నెస్ కలిగి వుండాలని, ఈ విషయంలో ముందుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సుధీర్ బాబు కోరారు. ఒకే ప్రాంతంలో వు ండే పాఠశాలలు పనివేళలను కాస్త అటు ఇటుగా మార్చేందుకు సహకరించాలని, దీనివల్ల ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీని నివారించవచ్చని ఆయన కోరారు. ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్‌కు సంబంధించి అవగాహన వుండేలా చూడాలని, ఈ క్రమం లో అన్ని పాఠశాలల్లో ట్రాఫిక్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిసిపిలు శ్రీనివాస్, అశోక్ కుమార్‌లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



పాఠశాలల యాజమాన్యాలతో జరిగిన భేటీలో పాల్గొన్న ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు. చిత్రంలో డిసిపి రాహుల్ హెగ్డే తదితరులున్నారు

# జలమండలికి మరో ప్రఖ్యాత అవార్డు

## గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ -2023 అవార్డు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జలమండలికి ఈ యేడాది సైతం అవార్డుల పరంపర కొనసాగుతుంది. ఈయేడాది ఇప్పటికే మూడు అవార్డులు రాగా తాజాగా మరో అవార్డును జలమండలి ఖాతాలో వేసుకుంది. ది ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఫౌండేషన్(ఈఈఎఫ్) సంబంధించి గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ-2023 అవార్డును దక్కించుకుంది. ఈ మేరకు జలమండలి ఎండి దానకిషోర్‌కు ఈఈఎఫ్ ఫౌండేషన్ సిఈఒ డా.అనిల్ లేఖ రాసారు.

తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహ ణలో జలమండలి ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక విధానాలు రూపొందించుకోవడంలో పాటు ఐటి, రెవెన్యూ పరంగా సైతం అధునాతన టెక్నాలజీని జోడిస్తూ అమలు చేస్తుంది. ఈ అవార్డు ప్రధానోత్సవం ఆగస్టు 25న దేశ రాజధాని నగరం ఢిల్లీలోని డా.బి.ఆర్ అంబేడ్కర్ ఇంటర్నేసనల్ సెంటర్‌లో జరుగుతుంది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, ఖమ్మం నిట్ నం.11/SEK/2023-24, తేది: 27.07.2023 ప్రకారం ఖమ్మం జిల్లాలో 1 FDR పనికి టెండర్లు కోరబడుతున్నవి. ఆసక్తి గల బిడ్డర్లు టెండర్ షెడ్యూల్‌ను www.tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. చివరి తేది: 07.08.2023 సా.4.30 గం. వరకు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) ఖమ్మం సర్కిల్ :: ఖమ్మం
DIPR.No.1154-DP/CL/Advt/1/2023-24, తేది: 01.08.2023

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
'ఈ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
పర్యవేక్షక అభియంత కార్యాలయం, నీటి పారుదల వలయం నెం.2, మహబూబ్‌నగర్ జిల్లా. క్రమ సంఖ్య :1. టెండర్ నోటీసు సంఖ్య : 01/2023-24, తేది: 25.07.2023. పని పేరు: నీటి పారుదల శాఖ-FDR- మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కొత్తూర్ గ్రామము పరిధిలో కొత్తూర్ చెక్ డ్యాం యొక్క శాశ్వత మరమ్మతు పనులు చేయుట గురించి. పని విలువ రూ.లక్షలు : 36.45. స్వీకరించు చివరి తేది మరియు సమయం : తేది: 14.08.2023 సా.5.00గం. చిరునామా మరియు ఫోన్ నంబర్ : కె.శ్రీనివాస్, పర్యవేక్షక అభియంత నీటి పారుదల వలయం నెం.2, మహబూబ్‌నగర్ జిల్లా. ఫోన్ నెం.: 7331180570/9701456666. పని వివరాలకు 'ఈ'ప్రొక్యూర్‌మెంట్ నోటీసు మార్కెట్ ప్లేస్ వెబ్‌సైట్ చూడగలరు www.tender.telangana.gov.in.
సం/-. పర్యవేక్షక అభియంత కార్యాలయం, నీటి పారుదల వలయం నెం.2, మహబూబ్‌నగర్ జిల్లా.
DIPR.No.4860-PP/CL/Advt/1/2023-24 తేది: 01.08.2023

వార్త


అవినీతి అనేది ఊబి వంటిది, అంటుకుంటే వదలదు.

-ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# ధరల మంటలు!

'ప్రదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసుకన్నా గొప్పది సంకల్పం'. మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. వరదలు, కరవులు, ఒకదానిమీద ఒకటి వచ్చిపడుతున్నాయి. ఈ సమస్యల మాట ఎలా ఉన్నా వీటిని అదునుగా తీసుకొని రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న ఈ నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేసే ఆలోచనకానీ, ప్రయత్నం కానీ త్రికరణ శుద్ధిగా జరగడం లేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలకు కొరతలేదు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ అవి ఏమీ పట్టించుకునే పరిస్థితుల్లో దళారులు లేరు. ఏపార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్‌మార్కెటేరియన్లను జైళ్లకు పంపారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను వారివారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం, తమ సిఫారసులకు రాజకీయ ఒత్తిడిలకులొంగని సమర్థులైన అధికారులను బదలీవేటుతో శంకరగిరిమాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమయింది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు, బెల్లు అనే తీరులోనే వ్యవహరించే వారు ఎక్కువైపోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలక పాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారులతో మమేకమవుతున్నారన్నా ఆరోపణలు కూడా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి కుటుంబ సభ్యుల పేరుతో స్వయంగా వ్యాపారాలు చేస్తున్నవారు ఉన్నారు. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైనది కాదు. కానీ ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య దాదాపు తగ్గిపోయిందనే చెప్పొచ్చు. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలారూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈభారమంతా ప్రజలు భరించకతప్పడం లేదు. దీంతో ఎన్నికేకలుపెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో పెరిగిపోయింది. ధరలు పెరగ దానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ఇక ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం ఉప్పు, పప్పు, కారం, నూనెలు, ఒకటేమిటి అన్నింటి ధరలు పెరిగిపోయాయి. మూడు నెలల క్రితం ఉన్న ధరలు ఇప్పుడు ఒక్కసారిగా అమాంతంగా పెరిగాయి. పప్పుదినుసులే కాదు అన్నిరకాల వస్తువుల ధరలను అందుకోలేకపోతున్నారు. నియంత్రణ కమిటీలు పెట్టినా సమీక్షలతో కాలం గడుపుతున్నారు. పప్పుదినుసుల సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమేకావొచ్చు. కానీ ముందుగా పంటల దిగుబడులను అంచనా వేసి కొరతను అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడంలేదు. కొందరు దళారులు దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇక కూరగాయల ధరలు అందుకోలేనంతగా పెరిగిపోయాయి. బహుశా భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూలేని విధంగా టమోట కిలో రూ.200 దాటిపోయింది. ఏ కూరగాయలు కూడా ఎనభైరూపాయలకు తక్కువ లేవు. టమోట ధరలను నియంత్రించేందుకు అటుకేంద్రం, ఇటురాష్ట్ర ప్రభుత్వాలు కొంత ప్రయత్నంచేసినా ఆశించిన ఫలితం రావడం లేదు. కిలో ఎనభై, వంద రూపాయలు ఉండేలా చర్యలు చేపట్టారు. ఒకటి, రెండు రోజులున్నాయి. మళ్లీ రూ.200 దాటిపోయింది. టమోట ధర మార్కెట్లో ఇంత పెరుగుతున్నా రైతులకు కిలో యాభై, అరవై రూపాయలకు మించి రావడం లేదు. రైతులు నేరుగా తమ ఉత్పత్తులను వినియోగదారులకు అమ్ముకునేందుకు ప్రత్యేకంగా ప్రవేశపెట్టినరైతుబజారులు దళారు లపరమైపోయాయి. దళారులే తమ పేర్లపై నాలుగైదు గుంటల భూమి ఉన్నట్లు రికార్డులు తయారుచేసి రైతుల అవతారం ఎత్తి రైతుబజార్లను ఆక్రమించారు. ఇదంతా అధికారులకు తెలిసినా ఏమీ చేయలేని నిస్సహాయస్థితి. రైతులకోసం మార్కెట్‌యార్డుల్లో కట్టిన గోదాములు కొందరు దళారులకుకల్పతరువుగా మారాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాముల్లో రైతుల సరుకులను నిల్వచేసి బ్యాంకునుండి రుణాలు తీసుకొనిధరలు పెంచుకున్న తర్వాత అమ్ముకుంటున్న సంఘటనలు కోకొల్లలు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని నల్ల ధనస్వాములకు ఏవస్తువు ధరఎంత పెరిగినా చీకూ చింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి, పరిమితి ఆదాయ వర్గాలదే సమస్యంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రపాలకులు ధరలవిషయంలో నిర్దిష్టమైన చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికి లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

భోగాలు పెరిగితే నరుడు రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు

### మణిపూర్‌పై సుప్రీం కోర్టు చొరవ

**సభ్య సమాజం** తలదించుకునే ఘటనతో యావత్ భారతదేశం తలదించుకునేలా చేసినమణిపూర్ ఘటనకు పరిష్కారం దిశగా సుప్రీంకోర్టు అడుగులు వేయడం అభినందనీయం. పార్లమెంటులో ఈ ఘటనపై చర్చజరగాలని ప్రతిపక్షాలు పట్టుబడుతుంటే పాలకపక్షం మౌనం వహిస్తోంది. ఇది ఎంత మాత్రం సరైందికాదు. మణిపూర్ సమస్య ప్రతిష్టంభనతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో సర్వోన్నతన్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి మణిపూర్ దుర్ఘటనల మీద విచారణకు కమిటీ వేస్తామని ముందుకు రావడం జనులకు ఊరటనిస్తోంది. జరిగిన ఘటనకు బాధ్యులను శిక్షించడం, అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడడం ప్రభుత్వబాధ్యత. పాలక ప్రతిపక్షాలు పట్టువిడుపులు పక్కన పెట్టిసమస్య పరిష్కారందిశగా అడుగులువేయాలని యావత్ భారతదేశంఆశతో ఎదురుచూస్తోంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### అనాథ పిల్లలను బడిబాట పట్టించాలి

**పిల్లలను** పనికి పంపితే తప్ప కుటుంబం గడవని స్థితిలో దేశంలో లక్షలాదిమంది బాలకార్మికులుగా బతుకులు వెళ్లతీస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటర్ పరిధిలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం పేర్కొన్నాగిరిజన, మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో అటువంటి పరిస్థితిలేదు. అలాఉన్న వాటిని కూడాపాఠశాలలు విలీనంపేరుతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు దూరంచేయడం దారుణం. ప్రస్తుత విద్యాసంవత్సరంలో సుమారుగా ఎనిమిది వందల పాఠశాలలను విలీనం చేయబోతున్నట్లు విద్యాశాఖ ప్రకటించడంబాధాకరం. ఇది పేద విద్యార్థినీ విద్యార్థుల పాలిటశాపంగా మారనున్నది. దళిత, గిరిజన, ఒబిసి, మైనార్టీల్లో డ్రాపౌట్స్ అధికంగా ఉన్నాయి. ఈ డ్రాపౌట్లను అధిగమించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వేతనాలు పెంచాలి

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్మికులుగా సేవలందిస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు పెంచాలి. అలాగే వారు పనులు చేసే క్రమంలో విషపురుగులు కరువొచ్చు లేదా ఏదైనా ప్రమాదం జరగవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని వారికి జీవిత బీమా అందచేయాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. పారిశుధ్య పనులు చేయాలంటేనే చాలా మంది వెనుకాడుతారు. ఆ పనిచేవారికి మాత్రం ఎక్కువ మొత్తంలో వేతనాలు చెల్లించాలి. పారిశుధ్య కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్దిపేట జిల్లా

### మాటే మంత్రం

**కొందరు** మాటల మాంత్రికులు తమ మాటలతో ఎదుటివారిపై మంత్రం వేయగలరు. వారి మోసపూరిత మాటలు, కల్లబొల్లి కబుర్లతో ఎదుటివారిని కట్టిపడేస్తారు. పొగడ్తలతో ముంచెత్తుతారు. తాను చెప్పేదే వేదమని నమ్మిస్తారు. వారి చెప్పుడు మాటలు వింటే మనమే మోసపోతాం. అత్యంత శక్తివంతమైన ఆయుధం మోసపూరిత మాట. ఇది అన్ని రంగాలలో కనిపించే విషబీజం. ఈ మోసపూరిత మాటల వలన ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారు. నిజాన్నిమాట్లాడే వారిపై నిందలు మోపడం, నిజాన్ని నిర్భయంగామాట్లాడే వారిని కించపరుస్తూ అవమానపరచడం వీరి నైజం. లోకులు కాకులు, వ్యక్తిత్వాన్ని చూడరు. చెప్పుడు మాటల్ని మాత్రం గుడ్డిగా నమ్మేస్తుంటారు. మన ముందు ఒక మాట, మన వెనుక ఒక మాట మాట్లాడే వీరితో భౌతికంగా దూరం పాటించాలి. మాటలు చాలా పదునైనవి కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మోసపూరిత మాటలు చెప్పేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### విద్యారంగంలో మార్పులు

**విద్యాశాఖపై** ప్రభుత్వాలు వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. ఎపిలో జగన్మోహన్‌రెడ్డి ప్రయోగాలు కూడా కొన్ని ఉండడం బాధాకరం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రాథమిక పాఠశాలలో ప్రజలందరూ కోరుకుంటున్న ఎల్‌కెజి, యూకెజిలతో కూడిన ఇంగ్లీష్ మీడియం ఎలిమెంటరీ పాఠశాలలో ఎందుకు నెలకొల్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యాంశాల్లో, పాఠ్యపుస్తకాల్లో వ్యత్యాసం ఎందుకు కనిపిస్తూ ఉంది? విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో వైయుక్తిక బేధాలు ఉంటాయనే విషయం ఎందుకు మరిచిపోతున్నారు. మారుతున్న కాలంతో మనమూ మారాలి. విద్యార్థిని విద్యార్థులు అనునిత్యం స్మార్ట్‌ఫోన్లో ఉపాధ్యాయులతో కాంటాక్ట్ అయ్యేలాంటి చర్యలు చేపట్టాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### కులాంతర వివాహాలు

**ఈ మధ్యకాలంలో** యువత ఎక్కువగా కులాంతర వివాహాలు చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. లింగ నిష్పత్తి కారణం అబ్బాయిల సంఖ్య కంటే అమ్మాయిల సంఖ్య తక్కువగా ఉండటం వలన కులాంతర వివాహాలపై చూపుపడింది. అలాగే ప్రేమలో ఉన్నవారిలో ఎక్కువశాతం కులాంతర వివాహాలే చేసుకోవడం జరుగుతుంది. ఇదికులనిర్మూలనకు దోహదపడుతుంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి.

- రంగు శశిగౌడ్, సిద్దిపేట జిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బియ్యం ఎగుమతులపై నిషేధం పాక్షికమే!

వాస్తవానికి భారత్ నిషేధం విధించినది బాస్మతీయేతర బియ్యం ఎగుమతులను మాత్రమే. బాస్మతి బియ్యం ఎగుమతులపై ఎటువంటి నిషేధం లేదు. బాస్మతీ బియ్యం ఎగుమతుల విషయంలో ఎటువంటి ఆంక్షలూ లేవని భారత ప్రభుత్వం స్పష్టం చేసినా అమెరికాలోని ఉన్నత విద్యావంతులైన ఎన్నారైల్లో ఈ స్థాయిలో ఆందోళన వ్యక్తమవుతుండటం ఆశ్చర్యం కలిగించే విషయం. అంతర్జాతీయంగా ఏర్పడే ప్రభావాలను పక్కనపెడితే దేశీయంగా రైతులపై ప్రతికూల ప్రభావాలు సంభవిస్తాయని కొందరు నిపుణులు భావిస్తున్నారు. వారి ప్రకారం భారత్ నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి అధిక ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్నది. అదే ఎగుమతులు నిలిపివేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు తగ్గిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని చివరకు నష్టపోయేది రైతేనని అభిప్రాయపడుతున్నారు.



రుద్రరాజు

ప్రపంచ బియ్యంఎగుమతుల్లో భారత్ వాటా 40శాతానికి పైగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 140 దేశాలకుపైగా మనమే బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నాం. మన తర్వాత అత్యధికంగా బియ్యం ఎగుమతి చేస్తున్న థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా దేశాలు ఉన్నాయి. మన దేశంనుంచి ఎగుమతి అయ్యే బాస్మతీయేతర బియ్యాన్ని ఎక్కువగా బెనిన్, బంగ్లాదేశ్, అంగోలా, కామెరూన్, జిబౌటి, గినియా, ఐవరీకోస్ట్, కెన్యా నేపాల్ కొనుగోలు చేస్తున్నాయి. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా మాత్రం బాస్మతి బియ్యాన్ని ఎక్కువగా కొనుగోలు చేస్తాయి. 2022లో మనదేశం రికార్డుస్థాయిలో 22.2 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేసింది. ఇది థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికా దేశాలు ఎగుమతి చేసిన మొత్తం కంటే ఎక్కువ కావడం గమనార్హం. అయితే భారత ప్రభుత్వం తాజాగా బాస్మతీయేతర బియ్యం ఎగుతులు నిషేధిస్తూ ప్రకటన జారీ చేసింది. నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం, దాని అసమాన వ్యాప్తి, అతివృష్టి, అనావృష్టి కారణంగా దేశవ్యాప్తంగా ఖరీఫ్ వరి పంట విస్తీర్ణం తగ్గే ప్రమాదం పొంచి ఉండటం, ముఖ్యంగా దేశంలో వరి అధికంగా పండించే పశ్చిమ బెంగాల్, బీహార్, యూపీతోపాటు పంజాబ్‌లలో కూడా భారీ వర్షాల వలన పంటలు తీవ్రంగా నష్టపోయాయి. దక్షిణాదిలో సకాలంలో వర్షాలు పడక వరి విస్తీర్ణం తగ్గింది. వేరొకపక్క ఎన్‌లినో ప్రభావం వలన ఈ సంవత్సరం వర్షపాతం సాధారణం కన్నా తక్కువగా ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇప్పటికే దేశీయంగా బియ్యం ధరలు పెరిగాయి. గత సంవత్సర కాలంలో పరిశీలిస్తే బియ్యం ధరలు 11 శాతం పెరిగాయి. అయితే మూడు శాతం మేర గడిచిన ఒక్క నెలలోనే పెరగడం వలన వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం పెరిగింది. దీనికితోడు అంతర్జాతీయ మార్కెట్లో కూడా బియ్యం ధరలు పెరగడంతో రాబోయే కాలంలో దేశంలో బియ్యం ధరలు మరింత పెరిగి దేశ ఆహార భద్రతకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ గుర్తించింది. ఈ సమయంలో దేశ ఆహార భద్రతను కాపాడటం అనేది ప్రధాన లక్ష్యంగా ప్రజల అవసరాలకు కావాల్సిన నిల్వలు సిద్ధం చేసుకునే దిశగా తాజాగా బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఎగుమతులు తగ్గించడానికి ఎగుమతి సుంకం పెంపు కూడా ఓ మార్గం. అయితే గత సంవత్సరం ఇదే పంథాలో దేశీయంగా బియ్యం ధరల పెరుగుదలను కట్టడి చేయడానికి బియ్యం ఎగుమతులపై 20 శాతం సుంకాన్ని కూడా కేంద్రం విధించింది. అయినా ఎగుమతులు తగ్గకపోగా గతం కన్నా ఎగుమతులు మరింత పెరిగాయి. ఈ తరుణంలో దేశీయంగా వరిని సాగు చేసే విస్తీర్ణం తగ్గిపోనున్న దృష్ట్యా ఎగుమతులపై నిషేధం ఒక్కటే ప్రత్యామ్నాయ మార్గంగా ప్రభుత్వం భావించి ఎగుమతులపై నిషేధం ప్రకటించింది. దీనివలన దేశంలో బియ్యం లభ్యత పెరిగి ధరలు తగ్గుతాయి. ప్రధానంగా వచ్చే యేడాది సార్వత్రిక




ఎన్నికలు కూడా ఉండటంతో బియ్యం ధరలు పెరిగితే ప్రభుత్వంపై ప్రజల్లో ప్రతికూల ప్రభావం పడుతుందని కూడా భావించి కేంద్రం ఈ నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. అయితే ప్రభుత్వం విధించిన ఈ నిషేధంలో ఉప్పుడు బియ్యం, బాస్మతీ బియ్యానికి మాత్రం మినహాయింపు కొనసాగుతుంది. కేవలం పాక్షికంగా మరపట్టిన, పూర్తిగా మరపట్టిన, తెల్లటి బియ్యంపై మాత్రమే ఈ నిషేధం వర్తిస్తుంది. నోటిఫికేషన్‌కు ముందే ఓడల్లోకి బియ్యాన్ని లోడ్ చేసి ఉంటే అలాంటి వాటిని కూడా అనుమతి ఇస్తామని ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా ఆహార భద్రత కింద కేంద్ర ప్రభుత్వం అనుమతించిన దేశాలకు మాత్రం ఈ బియ్యం ఎగుమతులు యధావిధిగా జరుగుతాయని స్పష్టం చేసింది. ఇవిపోగా మిగిలిన వాటిపైనే నిషేధం కొనసాగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవంగా మనదేశ మొత్తం బియ్యం ఎగుమతుల్లో బాస్మతి బియ్యం వాటా అధికం కాగా, బాస్మతీయేతర తెల్లబియ్యం వాటా కేవలం 25శాతం మాత్రమే. అయితే దేశీయంగా బియ్యం ధరలు పెరగడానికి ఎగుమతులు కారణం కాదని వాదించే వాళ్లు ఉన్నారు. వారి అభిప్రాయంలో వరి సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి కేంద్రం కనీస మద్దతు ధరను క్వింటాల్‌కు ఏడు శాతం పెంచి రూ. 2,183గా నిర్ణయించింది. దీనివలన కూడా ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడింది. దానితో పాటు నేడు రుతుపవన వర్షపాతం అస్తవ్యస్తంగా ఉన్నందున వరిసాగు విస్తీర్ణం స్వల్పంగా తగ్గుతుందనే ఆందోళనల నడుమ ధరలు పెరిగే అవకాశం ఏర్పడింది తప్ప ఎగుమతుల వలన కాదని భావిస్తున్నారు. దానితోపాటు ఇప్పటికే సంక్షేమ పథకాలకు అవసరమైన దానికన్నా ఎక్కువ బియ్యాన్ని ప్రభుత్వం నిల్వ చేసింది. అలాంటప్పుడు ఎగుమతుల్ని నిషేధించాల్సిన అవసరమే లేదని ఎగుమతుల నిషేధాన్ని విమర్శిస్తున్నారు. ప్రధానంగా ఈ నిర్ణయం వలన ఎగుమతులు నిలిచిపోయి వ్యాపారస్తులు రైతుల నుండి చాలా తక్కువ ధరకు కొనుగోలు చేయడం వలన చివరికి రైతులే నష్టపోవడం మాత్రం ఖాయం. కేంద్రప్రభుత్వ తాజా నిర్ణయంతో మనదేశంలో బియ్యం ధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ భారత్‌పై ఆధారపడిన దేశాల్లో ఆహార సంక్షోభం ఏర్పడవచ్చన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అంతర్జాతీయ బియ్యం వ్యాపారంలో 40 శాతం వాటాను కలిగి ఉన్న భారత్ నుంచి బంగ్లాదేశ్, చైనా, నేపాల్, ఆఫ్రికన్ దేశాలు పెద్ద మొత్తంలో బియ్యం దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ నిషేధం ఎక్కువ కాలం కొనసాగితే ఈ దేశాల్లో బియ్యం కొరత ఏర్పడి ఆహార భద్రతకు ముప్పు ఏర్పడవచ్చు. ఈ నిషేధం ప్రకటించిన వెంటనే అమెరికాలో ఎన్నారైలలో ఒక్కసారిగా గాభరా మొదలయింది. ఇక్కడ ఇలా నిషేధ ప్రకటన వెలువడిందో లేదో అమెరికాలోని ఎన్నారైలు బియ్యం కోసం దుకాణాల ముందు బారులు తీరారు. భారత్‌లో నిషేధం ప్రకటన వెలువడగానే డిమాండ్‌ను ఊహించిన వ్యాపారులు అమెరికాలో బియ్యం ధరలను ఒక్కసారిగా పెంచేశారు. ఈ మేరకు ఆయా దుకాణాల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. అయితే వాస్తవానికి భారత్ నిషేధం విధించినది బాస్మతీయేతర బియ్యం ఎగుమతులను మాత్రమే. బాస్మతి బియ్యం ఎగుమతులపై ఎటువంటి నిషేధం లేదు. బాస్మతీ బియ్యం ఎగుమతుల విషయంలో ఎటువంటి ఆంక్షలూ లేవని భారత ప్రభుత్వం స్పష్టం చేసినా అమెరికాలోని ఉన్నత విద్యావంతులైన ఎన్నారైల్లో ఈ స్థాయిలో ఆందోళన వ్యక్తమవుతుండటం ఆశ్చర్యం కలిగించే విషయం. అంతర్జాతీయంగా ఏర్పడే ప్రభావాలను పక్కనపెడితే దేశీయంగా రైతులపై ప్రతికూల ప్రభావాలు సంభవిస్తాయని కొందరు నిపుణులు భావిస్తున్నారు. వారి ప్రకారం భారత్ నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి అధిక ధరలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తున్నది. అదే ఎగుమతులు నిలిపివేస్తే రైతులకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశాలు తగ్గిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని చివరకు నష్టపోయేది రైతేనని అభిప్రాయపడుతున్నారు. ●

# సమస్య తీవ్రతను తెలియచేయడానికే 'అవిశ్వాసం'!



ఫిరోజ్‌ఖాన్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై 'ఇండియా' కూటమి ఇటీవల అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. దీన్ని అనుమతించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నిపార్టీల నేతలతో చర్చించి తీర్మానంపై చర్చిస్తామని వెల్లడించారు. అయితే సర్కారును కూల్చివేసే బలం ప్రతిపక్షానికి లేనప్పుడు ఈ అవిశ్వాసానికి అర్థం లేదని అధికారపక్ష నేతలు వాదిస్తున్నారు. ఇదంతా రాజకీయం మాత్రమే అని కొట్టిపారేస్తున్నారు. అయితే అవిశ్వాసం అంటే ప్రభుత్వాన్ని కూల్చివేయడం మాత్రమే కాదని, అతి తీవ్రమైన సమస్యలపై ప్రభుత్వం చర్చించకుండా నిర్లిప్తంగా, నిష్క్రియాత్మక ధోరణిలో ఉన్నప్పుడు 'నో కాన్ఫిడెన్స్ మోషన్' ద్వారా సర్కార్‌ను తట్టిలేపడమే కాకుండా సమస్య తీవ్రతను తెలియచేయవచ్చని దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని విపక్ష నేతలు అభిప్రాయపడుతున్నారు. పార్లమెంటులో సంఖ్యాబలాన్ని చూస్తే అవిశ్వాసం వీగిపోతుందని ఇట్టే తెలిసిపోతుంది. ఆ విషయం 'ఇండియా కూటమి'కి సైతం అవగతమే. 543 మంది సభ్యులు గల లోక్‌సభలో ప్రస్తుతం ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. బిజెపి నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 330 మంది ఎంపిలు ఉన్నారు. కాంగ్రెస్‌తో కూడిన విపక్ష కూటమికి సుమారు 140 మంది ఎంపిల మద్దతు ఉన్నది. ఈ రెండు గ్రూపుల్లో లేని ఇతర పార్టీలకు 60 మంది ఎంపిలు ఉంటారు. అంటే ఈ అవిశ్వాసం నుంచి అధికార పక్షం ఈజీగా గట్టెక్కవచ్చు. ఈ పరిస్థితుల్లో మోడీ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందని, ప్రభుత్వం కూలిపోతుందని ఊహించే వారు ఎవరూ ఉండరు. అయితే మణిపూర్ అంశంపై చర్చ జరిగేలా విపక్షం ఈ అవిశ్వాస తీర్మానాన్ని ఆయుధంగా చేసుకుంటున్నది. మణిపూర్ రాష్ట్రంలో దాదాపు రెండు నెలలుగా అంతర్యుద్ధమే జరుగుతున్నది. తెగలమధ్య తలెత్తిన వివాదం మూకుమ్మడిదాడులు, గృహదహనాలు, లూటీల వరకు వెళ్లింది. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన యావత్‌దేశాన్ని సిగ్గుపడేలా చేసింది. సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఈ విషయంపై యూరోపియన్ పార్లమెంట్ సైతం చర్చించింది. అయినా దేశంలో చర్చించకుండా చేయడాన్ని, ప్రధాని మౌనం వహిస్తుండటాన్ని ప్రతిపక్షం తప్పుపడుతున్నది. దీంతో మణిపూర్‌లో జరిగిన హింసాకాండతో సహా పలు అంశాలకు సంబంధించి ప్రధాని నుంచి సమాధానాలు రాబట్టేందుకు అవిశ్వాస తీర్మాన మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తున్నది. ప్రజాస్వామ్యం మనుగడకు అవిశ్వాస తీర్మానాలు అవసరం. వాటిని స్వాగతించాలి. ఇలాంటి తీర్మానాలు పీరియాడిక్‌గా రావాలి. ప్రభుత్వాలు వాటిని ఎదుర్కొనితీరాలి. (తన ప్రభుత్వంపై ఆచార్య జెపి కృపలాని ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటులో అప్పటి ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చేసిన వ్యాఖ్యలివి) ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలనుకున్నా, కొన్ని కీలక అంశాలపై చర్చ జరగాలని భావించినా, విపక్ష పార్టీలు అరుదుగా అవిశ్వాస తీర్మానంపై స్పీకర్‌కు నోటీసు ఇస్తాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రక్రియలో ఇదో కీలక ఘట్టం. చరిత్రను పరిశీలిస్తే కేంద్ర ప్రభుత్వంపై 27 సార్లు అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టారు. తాజా అవిశ్వాస తీర్మానం 28వది. 1962లో చైనాతో యుద్ధంలో భారత్ ఓడిపోవడంతో అప్పటి నెహ్రూ ప్రభుత్వంపై ఆచార కృపలానీ 1963లో మొదటిసారిగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఆ తీర్మానం వీగిపోయినా, నాలుగు రోజులపాటు 21 గంటలు చర్చ జరిగింది. సభలో బలాన్ని నిరూపించుకునే క్రమంలో విశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో ఓడిపోయి వీపిసింగ్, వాజపేయి ప్రభుత్వాలు మాత్రమే కూలిపోయాయి. మాజీప్రధాని ఇందిరా గాంధీ అత్యధికంగా 15సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొన్నారు. 1979లోఅవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగకుండా ప్రధాని మొరార్జీ దేశాయ్ ముందుగానే రాజీనామా చేశారు. పివి నరసింహారావు సైతం మూడుసార్లు ఈ గండం నుంచి గట్టెక్కారు. భారతదేశానికి ఇప్పటి వరకు 14 మంది ప్రధానమంత్రులు పనిచేయగా, ఒక్క చౌదరి చరణ్‌సింగ్ మాత్రమే అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోలేదు. మణిపూర్‌పై పార్లమెంటులో చర్చ జరిగేందుకు గల అన్ని మార్గాలను పరిశీలించామని, అవిశ్వాసం అనేది అత్యుత్తమ మార్గంగా కనిపించిందని విపక్ష కూటమి నేతలు చెబుతున్నారు. ఎన్డీయేను గద్దెదించడం కన్నా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నదే తమ లక్ష్యమని పేర్కొంటున్నారు. చర్చల్లో మణిపూర్‌లో అల్లర్లకు కారణాలు, ప్రభుత్వ వైఫల్యం, ఘటనల వాస్తవాలు అంటే అనేక అంశాలు తెరమీదకి వస్తాయని చెబుతున్నారు. అవిశ్వాస తీర్మానం వల్ల ఓటింగ్‌లో ప్రభుత్వానికి వచ్చే నష్టమేమీలేదు. కాకపోతే చర్చల సందర్భంగా మోడీ వ్యవహారశైలిని, ఫెయిల్యూర్స్‌ను ప్రతిపక్షాలు ఎండగట్టడం ఖాయంగా కనిపిస్తున్నది. ●

# జీవవైవిధ్య సంరక్షణతోనే మానవ మనుగడ

నేదునూరి కనకయ్య

జనాభా పెరుగుదల అభివృద్ధి పేరున వనరులను మితిమీరి వినియోగించడం విచక్షణారహిత పారిశ్రామికీకరణ ఆధునిక సాంకేతిక విజ్ఞానం వినియోగించిన ఫలితంగా జీవవైవిధ్య పరిరక్షణ ఒక సంక్లిష్ట సవాల్‌గా పరిణమించింది. భారీ ప్రాజెక్టుల నిర్మాణం పరిశ్రమల ఏర్పాటు కొరకు అడవుల నరికివేత యధేచ్ఛగా, గనుల తవ్వకం ప్రణాళికారహిత నగరీకరణ అణువిద్యుత్ కేంద్రాలు ప్లాస్టిక్ వినియోగం వ్యవసాయంలో మితిమీరి వాడుతున్న రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందుల వినియోగం మున్నగు తదితర అంశాలు జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా భూమిపై జీవిస్తున్న కోట్లాది జీవరాశుల్లో మూడింట రెండువంతులు అంతరించే ప్రమాదం ఉందని సర్వేలో తేలింది. ప్రకృతి మానవాళికి జీవనాధారం. మానవ ఆరోగ్యం, ఆహారం, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి శ్రేయస్సు ప్రకృతిపై ఆధారపడిఉంది. జీవవైవిధ్యం ప్రపంచీకరణ కార్పొరేటీకరణ ప్రభావం వల్ల ప్రకృతి సంక్షోభంలో పడింది. తత్ఫలితంగా ప్రపంచంలో 80లక్షల వృక్ష, 10లక్షల జంతుజాతులు అంతరించిపోయే ప్రమాదంఉందని అంతర్జాతీయ పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. పర్యావరణ రక్షణ పేదరిక నిర్మూలన సుస్థిర జీవనోపాధి సమాన అభివృద్ధి సాధించాలంటే జీవవైవిధ్యం బహుముఖ పాత్ర పోషిస్తుంది. భూగోళంపై ఉన్న వివిధ జీవుల మధ్యఉన్న భేదాన్ని జీవవైవిధ్యం అంటారు. నేడుమన భూమిపై అనేక మిలియన్ల వివిధజాతుల మీద జీవవైవిధ్యం సుమారు 3.5 బిలియన్ సంవత్సరాలు పరిమాణం. మనజీవన శైలితో పర్యావరణ కాలుష్యం పెరిగి భూగోళం వేడెక్కిపోతుంది. దాదాపు 20ఏళ్లలో ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలు 150 శాతం మేర పెరిగాయని పర్యావరణ పరిశోధకులు వెల్లడించారు. వాతావరణ భూ భౌతిక వైపరీత్యాల వల్ల 13 లక్షల మంది మరణించారు. సముద్ర మట్టాలు సాగరాల ఆమ్లత పెరుగుతుంది. రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగి దాదాపు 10 లక్షల మొక్కలు జీవజాతులు కనుమరుగయ్యే స్థితిపొంచి ఉంది. భూమి ఏర్పడి 350కోట్ల సంవత్సరాలైంది. ప్రపంచవ్యాప్తంగా కోటి 40 లక్షల జీవరాశులు ఉన్నాయి. వీటిల్లో 80 లక్షలు మాత్రమే గుర్తించాం. మనదేశంలో కేవలం 17 లక్షల జీవరాశుల సమాచారం మాత్రమే ఉంది. ప్రపంచవ్యాప్తంగా అధిక వృక్ష జలజీవరాశులు ఉన్న దేశాల్లో భారత్ 12వ స్థానంలో ఉంది. ఇప్పటికీ మనదేశంలో జీవవైవిధ్యంపై 60శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వాలు అవలంబించిన విధానాల వల్ల గత దశాబ్దాల్లో దేశంలో 50 శాతంపైగా అడవులు 70 శాతంపైగా జలవనరులు తగ్గిపోయినాయి. దీనితో జీవవైవిధ్యం దెబ్బతిని ఎన్నో జాతులు అంతరించిపోతున్నాయి. పిచ్చుక ప్రతి ఇంటిలో



కనిపించేది రానురాను అవి కనుమరుగైపోతున్నాయి. జీవులన్ని బతకాలి. భూమిపై ఉన్న ప్రాణులన్నీ బతకాలి మిగతా ప్రాణుల మీద జీవవైవిధ్యం ఆధారపడి ఉంది. అన్ని ప్రాణులకు ఆహారం దొరకాలంటే జీవులన్నీ బతకాలి. మహాత్మాగాంధీ చెప్పినట్లు మనిషిలో దురాశ లాభాపేక్ష వల్ల ప్రకృతి విధ్వంసానికి గురవుతుంది. లాభాల వేటలో పర్యావరణానికి హానిచేసే పారిశ్రామిక ఉత్పత్తులకు పారిశ్రామిక వేత్తలు పాల్పడటం కొనసాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట గ్రామీణ ప్రాంతాల్లో పంటల రక్షణ కొరకు రైతులు వాడుతున్న కరెంటు కంచెలు వేటగాళ్ల విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి వన్యప్రాణులను వేటాడుతున్నారు. మైనింగ్ 'క్వారీ పేలుళ్ల వల్ల వన్యప్రాణులు మరణిస్తున్నాయి. అడవుల నరికివేత అక్రమ కలప రవాణావల్ల జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. అంతరించిపోతున్న జీవ జాతులు అడవుల్లో వన్యప్రాణుల వేట సముద్రాలలో జలచరాలు వేటాడటం చిత్తడి నేలలు మాయం కావడం వల్ల జీవ వైవిధ్యం ప్రమాదంలో పడింది. నేటి వరకు భూమి మీద 14.36 లక్షల జాతులకు చెందిన జీవరాశులు ఉన్నట్లుగుర్తించారు. ప్రతియేటా 1.6కోట్ల ఎకరాల్లో అడవులు అంతరిస్తున్నాయి. 20వేల జాతులు కనుమరుగవుతున్నాయి. 75 శాతం పంటలు 24 శాతం క్షీరదాలు 12 శాతం పక్షి జాతులు అంతరించే దశలో ఉన్నాయి. ప్రపంచ భూభాగంలో 2.4 శాతం భూభాగం ఉన్న భారతదేశంలో జీవవైవిధ్యం 8.1శాతంఉంది. జీవవైవిధ్యం రక్షణలో ప్రభుత్వనిర్లక్ష్యం రాజ్యమేలడం శోచనీయం. భారత రాజ్యాంగ అధికరణ 48(ఎ)ప్రకారం ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ చట్టాలను ప్రభుత్వం అమలుచేయాలి. ప్రకృతి పర్యావరణానికి నష్టంజరిగితే పౌరులు ప్రభుత్వానికి తెలియచేయాలి. పర్యావరణ రక్షణ సామాజిక బాధ్యత రాజ్యాంగంలోని 21వ అధికరణం ప్రతి పౌరునికి జీవించే హక్కును ఇచ్చింది. జీవించేహక్కు భాగంగా మంచిగాలి, నీరు ఆరోగ్యకరమైన వాతావరణంలో బతికే హక్కు కూడా ఉంది. పౌరులు పర్యావరణ రక్షణ తమ విధిగా సామాజిక బాధ్యతగా గుర్తించాలి. ఆదివాసీల సంస్కృతి రక్షణ జీవ వైవిధ్యం భారతదేశంలో 53మిలియన్స్ ఆదివాసీలు కొండ జాతి గిరిజనులు నివసించే ప్రాంతాలలో జీవవైవిధ్యం రక్షణవారి సంస్కృతిలో భాగమైంది. దేశంలో 53 తెగలున్నాయి. అరుణాచల్‌ప్రదేశ్, మేఘాలయ మిజోరం నాగాలాండ్ ప్రాంతాలలో 80శాతం గిరిజనులు ఉన్నారు. జీవావరణం పర్యావరణం ప్రకృతి రక్షణమధ్య సంతులిత విధానాలను అమలుచేయాలి. జంతువులను, పక్షులను మొక్కలను రక్షించాలి. జంతు చర్మాలతో తయారుచేసిన వస్తువులను వాడకూడదు. ప్రభుత్వం అభివృద్ధి పేరుతో ఒక చెట్టును నరికితే 10చెట్లు నాటాలి. అన్న నిబంధనలను కచ్చితంగా అమలుచేయాలి. జీవవైవిధ్య వనరుల పరిరక్షణలో పౌరులు అందరూ భాగస్వాములు కావాలి. అటవీ వినాశనాన్ని అరికట్టాలి. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి. ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. నేలకాలుష్యాన్ని భూమికోతను అరికట్టాలి. పారి శ్రామిక వ్యర్థాలను అరికట్టాలి. జీవ వైవిధ్యం సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ఆర్థికపాలనవిధానాలను రూపొందించి అమలు చేయాలి. ●

# పిల్లలను తాకట్టు పెట్టి టమాటాలతో పరార్, ఒడిశాలో నయా మోసం



**భువనేశ్వర్, ఆగస్టు 1:** టమాటా ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది వాటిని కొనడం మానేశారు. కొంతమంది మాత్రం కొత్తరకం మోసాలకు పాల్పడుతూ టమాటాలను ఎత్తుకెళుతున్నారు. టమాట లారీ బోల్తా పడడంతో పోలీసులు కాపలాగా ఉన్నా వాహనం బోల్తా పడడంతో గాయపడిన డ్రైవర్‌ను పట్టించుకోకుండా టమాటాలను తీసుకెళ్లిన జనం వంటి వార్తలు చూస్తూనే ఉన్నాం. ఒడిశాలో మాత్రం ఓ కొత్త రకం మోసం బయటపడింది. టామాటా వ్యాపారిని ఓ వ్యక్తి బురిడీ కొట్టించాడు. తనతో వచ్చిన ఇద్దరు పిల్లలను షాపు దగ్గర కూచోబెట్టి నాలుగు కిలోల టమాటాలతో పరారయ్యాడు. కటక్‌లోని ఛత్రబజార్ ఏరియాలో ఉన్న ఓ కూరగాయల దుకాణంలో ఈ ఘటన జరిగింది. ఇద్దరు పిల్లలతో కలిసి వచ్చిన ఓ వ్యక్తి నాలుగు కిలోల టమాటాలు తీసుకున్నాడు. మరో పది కిలోలు కూడా కావాలని చెప్పాడు. ఆపై బ్యాగు తీసుకొస్తానని అప్పటి వరకు తన పిల్లలు ఇక్కడే ఉంటారని నాలుగు కిలోల టమాటాలతో వెళ్లిపోయాడు. ఎంతసేపటికి తిరిగి రాలేదు. దాంతో వ్యాపారి అనుమానించాడు. పిల్లలను విచారించడంతో తన అనుమానం నిజమేనని నిర్ధారణ అయింది. తమను తీసుకొచ్చిన వ్యక్తి ఎవరో అసలు తమకు తెలియదని ఆ పిల్లలు చెప్పారు. పని ఇప్పిస్తానని చెరో రూ.300 ఇస్తానని చెప్పడంతో ఆయనతో కలిసి వచ్చామని వివరించారు. తమను ఇక్కడ కూర్చోబెట్టి వెళ్లిపోయాడని చిన్నారులు బోరుమన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,665కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,274మంది కోలుకోగా 1474 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,917కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,70,155కి చేరగా,80,21,524మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,07,109కి చేరింది. అందులో 68,34,149మంది కోలుకున్నారు. 71,946 మంది మరణించారు.

## ప్రధాని మోడీకి లోకమాన్యతిలక్ పురస్కారం

### అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ రాష్ట్రాలు :పిఎం



**పూణె, ఆగస్టు 1:** దేశంలోని రెండు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు అభివృద్ధిని నిర్లక్ష్యంచేశాయని ప్రధానిమోడీ ధ్వజమెత్తారు. కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాలప్రభుత్వాలు అభివృద్ధిపట్ల ఏమాత్రం శ్రద్ధచూపించలేదన్నారు. పూణెలో లోకమాన్యతిలక్ పురస్కారం స్వీకరించిన తర్వాత మోడీ రెండు పూణె మెట్రోలైన్లను ప్రారంభించారు. 15వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేసారు. కర్ణాటక ప్రభుత్వం తమవద్ద అభివృద్ధికి నిధుల్లేవని అంగీకరించిందని, రాజస్థాన్‌లో కూడా అదేపరిస్థితి ఉందని, ఈ రాష్ట్రాలు భారీ రుణభారంతో సతమతం అవుతున్నాయని, అందువల్లనే అభివృద్ధి ప్రాజెక్టులు నిలిచిపోయాయన్నారు. బెంగళూరు వ్యాపారనికిగ్లోబల్ ఇన్వెస్టర్లకు కేంద్రం అని ఐటీహబ్ అని రాష్ట్రప్రభుత్వ నిష్క్రియ కార్యాచరణవల్లనే ఈపరిస్థితి దాపురించిందన్నారు. ఏపార్టీ అయినా తన స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్ర ఖజానాలను ఖాళీచేస్తే ప్రజలపైనే ఆభారం పడుతుందని మోడీ పేర్కొన్నారు. ఇపుడు అదేపరిస్థితి రాజస్థాన్‌లో మనంచూస్తున్నామని, అక్కడ అభివృద్ధి ప్రాజెక్టులన్నీ స్తంభించిపోయాయన్నారు. గవర్నర్ రమేష్‌బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో కలిసి రెండు మెట్రో ప్రాజెక్టులనుప్రారంభించారు. డిప్యూటీసిఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్‌పవార్, శాసనమండలి డిప్యూటీఛైర్మన్ నీలమ్ గోర్హే, మంత్రులు చంద్రకాంత్ పాటిల్,దిలీప్ వాల్సే పాటిల్ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా డిప్యూటీ ఫడ్నవీస్ మాట్లాడుతూ గతేడాది మార్చిలో వచ్చినపుడు పూణె మెట్రోను ప్రధాని మోడీ ప్రారంభించారని, ఇపుడు హాజరయిన మేం ముగ్గురం కూడా విభిన్న పోడ్లల్లో వచ్చామని, తాను ప్రతిపక్ష నేతగా ఉన్నానని, అజిత్‌పవార్ డిప్యూటీ సిఎంగా ఉన్నారని, ఏక్‌నాథ్‌షిండే పట్టణాభివృద్ధి మంత్రిగా ఉన్నారని గుర్తుచేసారు. ఇపుడు ముగ్గురం కూడా సమిష్టిగా కలిసి వచ్చామని, పూణె ప్రజల కలల సాకారంచేసేందుకు సమిష్టికృషితో ఉన్నట్లు తెలిపారు.

# ఢిల్లీపాలన సేవల నియంత్రణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వ అధికారుల బదిలీలు, నియామకాల విషయంలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో రూపొందించినే ది గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ కేపిటల్ టెర్రిటోరీ ఆఫ్ ఢిల్లీ 2023' బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఓవైపు మణిపూర్ అంశంలో ఉభయసభల్లోనూ ప్రతిష్టంభన పరిస్థితులు కొనసాగుతుండగా, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఢిల్లీకి సంబంధించిన ఏ చట్టాన్నైనా రూపొందించే అధికారాన్ని లోక్‌సభకు రాజ్యాంగం కల్పించిందని అన్నారు. అంతేకాకుండా చట్టాన్ని తీసుకొచ్చే అధికారం కేంద్రానికి ఉందని సుప్రీంకోర్టు కూడా గతంలో స్పష్టం చేసిందని చెప్పారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే ఢిల్లీ ప్రభుత్వం బిల్లును అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని, ఈ బిల్లును తీసు కొచ్చేం దుకు అనుమతించాలని స్పీకర్‌ను కోరారు. దీనిపై విపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి.



ఈ బిల్లును తీసుకురావడాన్ని సమాఖ్య విధానంపై దాడిగా కాంగ్రెస్ అభివర్ణించింది. ' ఢిల్లీ సర్వీసెస్ బిల్లు' అప్రజాస్వామికమని, సమాఖ్య విధానానికి విరుద్ధమని కాంగ్రెస్ ప్రధాని కార్యదర్శి, రాజ్యసభ ఎంపీ కెసి వేణుగోపాల్ విమర్శించారు. కేంద్రం తీసుకొచ్చిన బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి ఈ బిల్లును తీసుకొచ్చారని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. దేశంలో సమాఖ్య విధానంపై దాడి ఆమోదయోగ్యం కాదని, రాష్ట్రీయ జనతాదళ్ ఎంపీ మనోజ్ ఝా మండిపడ్డారు. ఇవాళ ఈ ఢిల్లీపై దాడి జరుగుతోందని, రేపు ఏ రాష్ట్రంలోనైనా జరగొచ్చని ఆయన వ్యాఖ్యానించారు. దేశ రాజధానిలోని పరిపాలన సేవలపై నియంత్రణను లెఫ్టినెంట్ గవర్నర్‌కి అప్పగించేలా కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చినప్పటి నుంచి ఢిల్లీ ప్రభుత్వం దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ విపక్షాలను కూటగట్టే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ సహా పలు విపక్షపార్టీలు అతడికి మద్దతు తెలిపాయి. ఢిల్లీ పరిపాలన సేవల బిల్లు లోక్‌సభకు చేరిన నేపథ్యంలో ఏం జరుగుతుందో చూడాలి. ఢిల్లీలో గ్రూపు-ఎ అధికారుల బదిలీలు, నియామకాలు, క్రమశిక్షణ చర్యలకుగానూ నేషనల్ కేపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీ' ఏర్పాటు చేయాలని కేంద్రం ప్రతిపాదిస్తోంది. ఆప్ సర్కారు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఢిల్లీలో ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలపై నియంత్రణాధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వానిదేనని మే 11న తీర్పు వెలువడింది. ఆ నేపథ్యంలో అదే నెల 19న కేంద్రం ఆర్డినెన్స్ జారీచేసింది. ఇప్పుడు పార్లమెంటు సమావేశాలు జరుగుతుండడంతో దానిని బిల్లు రూపంలో కేంద్రం ప్రవేశపెట్టింది.



## ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండికి రాహుల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మండికి వెళ్లారు. ఇది దేశంలోనే అతిపెద్ద కూరగాయల హోల్‌సేల్ మార్కెట్. అక్కడ కూరగాయలు, పండ్ల వ్యాపారులు, స్థానికులతో రాహుల్ ముచ్చటించారు. ఈ సందర్భంగా కూరగాయల ధరలపై రాహుల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన విడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాహుల్ గాంధీ గత శనివారం ట్విట్టర్ ఖాతాలో ఆజాద్‌పూర్ మార్కెట్‌కు సంబంధించిన ఓ విడియోను పంచుకున్న తర్వాత ఆ ఆకస్మిక పర్యటన చోటు చేసుకుంది. ఆయన పంచుకున్న విడియోలో ఓ వక్యక్తి కన్నీటి పర్యంతమైన దృశ్యం కనిపిస్తోంది.' దేశాన్ని రెండు వర్గాలుగా చీల్చారు. ఒకవైపు అధికారాన్ని కాపాడుకునే వాళ్లు. మరోవైపు సాధారణ వ్యక్తి. ఎవరి సలహాలతో దేశ విధానాలను రూపొంది స్తున్నారు. కూరగాయలు, నిత్యావసరాలు కనీస ధరలలో సామాన్యులకు అందడం లేదు. పేద, ధనిక మధ్య తారతమ్యం లేకుండా చూడాలి. సామాన్యుల కన్నీళ్లను తుడవాలి' అన్నారు.

## సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదం

### 17 మందిమృతి

### మరికొందరికి తీవ్రగాయాలు

**థాణే,ఆగస్టు 1:** నిర్మాణపనుల్లో వినియోగించిన గర్డర్ లాంచింగ్‌మెషిన్ కూలిపోవడంతో రిగిన ప్రనమాదంలో కనీసం 17 మంది చనిపోయారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. థాణేలోని షాపూర్‌లో ఈ సంఘటన నమోదయింది. సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌హైవే మూడోఒదశ నిర్మాణపనులకోసం ఈ గర్డర్‌ను వినియోగించారు. ఈ ప్రమాదం మంగళవారం తెల్లవారుఝామున జరిగింది. షాపూర్ తహసీల్‌లోని సార్లాంబే గ్రామంలో ఈ ప్రమాదంజరిగిందని పోలీసులు తెలిపారు. మహా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఈ ప్రమాదంపై ది గ్రాబ్రంతిని వ్యక్తంచేసారు.



మృతుల కుటుంబాలు ఒక్కొక్కరికి ఐదు లక్షలచొప్పున పరిహారం ప్రకటించారు. తీవ్రంగా గాయపడినవారికి చికిత్స ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. మంగళవారం తాను ప్రధాని కార్యక్రమం కారణంగాప ఊణెలో ఉన్నానని,ఈ వార్త తెలిసిన వెంటనే అవాక్కయినట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా ఈసంఘటనపై ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రెండులక్షలపరిహారం గాయపడినవారికి 50 వేల రూపాయలు చొప్పున పరిహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతంప్రమాద స్థలంలో ఎన్‌డిఆర్‌ఎఫ్ స్థానిక యంత్రాంగం పనిచేస్తోంది. ప్రత్యేక పనులకోసం వినియోగించే మొబైల్ గాంట్రీ క్రేన్‌ను కేవలం వంతెలన నిర్మాణప్రాజెక్టుల్లోనే వినియోగిస్తారు.

పోలీసులు, ఫైర్‌బ్రిగేడ్ సిబ్బంది స్పాట్‌కువెళ్లి రక్షణ చర్యల్లో పాల్గొన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ ప్రమాదంలోమృతుల సంఖ్య మరింతగా పెరుగుతుందని ప్రమాద స్థలంలో ఉన్న అధికారులు పేర్కొంటున్నారు.




## బిఏసి మీటింగ్ బాయ్‌కాట్ చేసిన ఇండియా కూటమి

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** విపక్ష ఐక్యకూటమి ఇండియా లోక్‌సభ బిజినెస్ సలహా కమిటీ సమావేశంనుంచి వాకౌట్ చేసింది. స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షతన జరిగినీ బిఎసి సమావేశంనుంచి వాకౌట్‌చేస్తూ వెంటనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేసింది. ఈనెల 8, పది తేదీల్లో లోక్‌సభల్లో అవిశ్వాసంపై ,చర్చను ప్రవేశపెడతామని ఇప్పటికేస్పీకర్‌ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోడీకూడా ఈ అవిశ్వాసంప్రతిపాదనపై తన సమాధానం అదేరోజు ఇస్తారు. ఈ నిర్ణయం లోక్‌సభ బిఎసి సమావేశంలో తీసుకున్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ విప్ మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ ఇండియా కూటమి పార్టీలు ప్రధాని నరేంద్రమోడీ సభలో ఉండాలని డిమాండ్‌చేస్తూ తాము సభలో నిరసన తెలపడంతో సభ వాయిదాపడిందని, మణిపూర్ అల్లర్లపై ప్రధాని నేరుగా సమాధానం ఇవ్వాలని విపక్ష కూటమి పట్టుబట్టింది. 16వ లోక్‌సభలో ఆనాడు తెలుగుదేశం పార్టీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించిందని, ఆతర్వాతరోజే ఈప్రతిపాదనను అజెండాలో ,చేర్చారని అన్నారు. ఇపుడు కావాలని జాప్యంచేస్తున్నారని, ఇది సమంజసం కాదని అన్నారు. అందువల్లనే ఇండియా భాగస్వామ్య పార్టీలన్నీ కూడా ఈ కమిటీ సమావేశాన్ని వాకౌట్‌చేసినట్లు కాంగ్రెస్ ఠాకూర్ తెలిపారు. డిఎంకె నాయకుడు టిఆర్‌బాలు మాట్లాడుతూ ప్రభుత్వం అవిశ్వాసంపై తీర్మానం చర్చను ఎనిమిదవ తేదీకి మార్చిందని జాప్యంపైనే విపక్ష కూటమి ఇనరసన తెలిపిందన్నారు. అవిశ్వాసం ప్రతిపాదనను అన్నింటికంటే ముందుగానే చేపట్టి చర్చకు ప్రవేశపెట్టాలని విపక్ష కూటమి డిమాండ్‌చేస్తోంది. ఇతర అన్ని అంశాలను పక్కనపెట్టి అవిశ్వాసంపైనే చర్చ నిర్వహించాలన్నారు. అయితే అవిశ్వాస తీర్మానంపై చర్చను పదిరోజుల్లోపు అనుమతించవచ్చని ప్రభుత్వం వాదిస్తోంది. కాంగ్రెస్ సభ్యుడు గౌరవ్ గగోయ్ గతవారంలో ప్రభుత్వంపై ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు.

# డిపాజిట్ల రూపంలో బ్యాంకులకు చేరిన రెండువేల నోట్లు!

## 88శాతం జమ అయ్యాయని ఆర్బీఐ వెల్లడి





**ముంబయి,ఆగస్టు 1:** రద్దుచేసిన 2వేల రూపాయల కరెన్సీ నోట్లలో 88శాతం డిపాజిట్లరూపంలో బ్యాంకులకు చేరినట్లు రిజర్వుబ్యాంకు ప్రకటించింది. గడచిన మేనెలలో రెండువేల నోట్ల చెలామణిని నిలిపివేస్తున్నట్లు బ్యాంకుప్రకటించిన తర్వాత సెప్టెంబరు 30వ తేదీలోపు ఈ నోట్లను మార్పిడిచేసుకోవాలని ఆర్బీఐ వెల్లడించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా రెండువేల నోట్లు సుమారు 42 వేల కోట్లవిలువైనవి చెలామణిలో ఉన్నాయి. ఆర్బీఐ గణాంకాలను పరిశీలిస్తే ఈ మొత్తంలో 88శాతం విలువైన రెండువేల కరెన్సీ నోట్లు బ్యాంకులకు డిపాజిట్లరూపంలో అందాయని వెల్లడించింది. మొత్తం రెండువేల రూపాయల కరెన్సీనోట్లవిలువలు 3.56 లక్షల కోట్ల వరకూ ఉనాఉన్నాయి. అదే మార్చినెలాఖరు వరకూ ఉన్న చెలామణిని పరిశీలిస్తే 3.62 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు తెలిపింది. ఈ వివరాలను బట్టిచూస్తే నోట్ల చెలామణి గణనీయంగా తగ్గిపోయింది. అంతేకాకుండా ఇక స్వల్ప మొత్తం మాత్రమే ఉన్నట్లు కూడా ఆర్బీఐ నివేదికను బట్టి తెలుస్తోంది. గత మే 19వ తేదీనుంచి రెండువేలరూపాయల నోట్లను చెలామణి నిలతిపివేస్తున్నట్లు ప్రకటించింది. వివిధ బ్యాంకులనుంచి అందిన నివేదికలను బట్టిచూస్తే మొత్తం జులై 31వ తేదీలోపు బ్యాంకులకు 3.14 లక్షలకోట్లు జమ అయ్యాయని, అదే జులై 31వ తేదీనాటికి 0.42 లక్షలకోట్లుగా ఉన్నట్లు వెల్లడించింది. దీన్ని బట్టిచూస్తే 88శాతం రెండువేల నోట్లు డిపాజిట్లరూపంలో బ్యాంకులకు అందినట్లు రిజర్వుబ్యాంకు వివరించింది. 87శాతం డిపాజిట్లు, మిగిలిన 3శాతం ఇతర చిన్న డినామినేషన్ నోట్లకు మార్పిడిచేసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండునెలలను కూడా కస్టమర్లు వినియోగించుకుని తమ వద్ద ఉన్న రెండువేల బ్యాంకు నోట్లను మార్పిడిచేసుకోవాలని, సెప్టెంబరు 30వ తేదీవరకే గడువు ఉన్నట్లు స్పష్టంచేసింది.చ మార్చి 2017కు ముందు రెండువేల డినామినేషన్ బ్యాంకనోట్లను నాలుగైదేళ్లపాటు మాత్రమే కాలపరిమితి ఉంటుందని కూడా స్పష్టంచేసింది. లాంటి నోట్లు చెలామణిలో ఉన్నవి రానురాను తగ్గడం ప్రారంభించాయి. 2018 మార్చి 31వ తేదీనాటికి 6.73 లక్షలనోట్లు చెఆమణిలో ఉన్నాయి. అప్పటినుంచి చూస్తే ఈ ఏడాది మార్చి 31వ తేదీనాటికి 3.62 లక్షలకోట్లకు తగ్గిపోయాయి. మొత్తం కరెన్సీ చెలామణిలో 10.8శాతం మాత్రమే రెండువేల నోట్ల వాటా ఉంది. ఆనాడు ఆర్థిక వ్యవస్థలోని కరెన్సీ అవసరాలకు అనుగుణంగా ఈ ఎక్కువ డినామినేషన్ కరెన్సీ నోట్లు ప్రచురించి విడుదల చేసారు. ఈనోటు విడుదలతోపాటే రూ.500, రూ.1000 బ్యాంక్ నోట్లను నిలిపివేసిందిజ. ఆతర్వాత సంవత్సరాల్లో ఈ రెండువేల నోట్లను ఎక్కువగా లావాదేవీలకు వినియోగించడంలేదని తేలింది. ఇతర డినామినేషన్లు ఉన్న కరెన్సీ నోట్లు అంటే 500, 200,100 నోట్లు చెలామణి ఎక్కువ అవుతున్నట్లు గుర్తించింది. దీనితో ఆర్బీఐ 2000 రూపాయలనోట్లను చెలామణినుంచి విత్‌డ్రా చేయాలని నిర్ణయించింది. మే 19వ తేదీ నోటిఫికేషన్ జారీ చేసింది. డిపాజిట్లు చేసుకోవడం లేదా చిన్న నోట్లకు మార్చుకోవడం వంటి సెప్టెంబరు 30 గడువు తేదీగా నిర్ణయించింది.

# మూడు రాష్ట్రాల్లోని 79 ఎస్సీ స్థానాలపై బిజెపి ఫోకస్

## ఎస్సీ ఓటుబ్యాంకు రాబట్టేందుకు కమలం పెద్దల వ్యూహం

**రాయ్‌పూర్,ఆగస్టు 1:** ఎన్నికలు జరగనున్న మూడు రాష్ట్రాల్లోని 79 ఎస్సీ స్థానాలపై బిజెపి దళితమోర్చా ప్రత్యేక వ్యూహం సిద్ధంచేస్తోంది. ఛత్తీస్‌ఘర్ రాజధానిలో మంగళవారం ఇందుకోసం వ్యూహాత్మక భేటీ నిర్వహించింది. ఛత్తీస్‌ఘర్; మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్సీ మోర్చా వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలపైనా ఫోకస్ పెంచింది. మొత్తం 79 స్థానాలు ఈమూడు రాష్ట్రాల్లో ఉన్నాయి. ఛత్తీస్‌ఘర్‌లో 10, మధ్యప్రదేశ్‌లో 35, రాజస్థాన్‌లో 34స్థానాలు ఎస్సీలకు రిజర్వు అయి ఉన్నాయి. బిజెపి నాయకుల అంచనాలప్రకారం 80 మంది సీనియర్ ఎస్సీ బిజెపి నాయకులు దేశవ్యాప్తంగా ఈ సదస్సుకు హాజరవుతున్నట్లు తెలిపారు. బిజెపి సంస్థాగత వ్యవహారాల కార్యదర్శి బిఎల్ సంతోష్, జాతీయ నిర్వాహకులు వి.సతీష్, జాతీయ బిజెపి ఎస్సీమోర్చా అధ్యక్షుడు లాల్‌సింగ్ ఆర్య,ఎస్సీ మోర్చా 35 రాష్ట్రాల ఇన్‌ఛార్జిలు కూడా వస్తున్నట్లు ప్రకటించారు. తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉన్న బిజెపి చేపట్టిన అభివృద్ధి, కీలక నిర్ణయాలను విస్తృత ప్రచారంచేయాలని, ఎస్సీ సంక్షేమానికి చేసిన కృషిని కూడా ప్రజలకు వివరించాలని, బలంగాప్రజల్లోకి తీసుకెళ్లాలనినిర్ణయించారు. అలాగే ఎస్సీ వర్గీయులు ఎదుర్కొన్న అరాచకాలను, దళిత మహిళలపై జరిగిన లైంగిక హింస కేసులు కూడా ప్రస్తావించాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పాలిత ఈ మూడు రాష్ట్రాల్లో ఎస్సీ మోర్చా ప్రత్యేకించి వీటినే ప్రచార అజెండాగా తీసుకుంటున్నదని మాజీ ఎమ్మెల్యే రాజస్థాన్ బిజెపి ఎస్సీమోర్చా అధ్యక్షుడు నవిన్ మార్కెండేయ్ అన్నారు. 2018 ఎన్నికల్లో పార్టీ పనితీరు అధ్వాన్నంగా ఉందని, కేవలం రెండు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ స్థానాలను గెలుచుకుందని, అధికారంలోని కాంగ్రెస్ ఏడుస్థానాలు గెలిచిందని నేతలు గుర్తుచేసారు. 2013లో బిజెపి మొత్తం తొమ్మిది ఎస్సీ రిజర్వుడుస్థానాలను గెలిచింది. మాయావతి బహుజన్‌సమాజ్‌పార్టీ ఛత్తీస్‌ఘర్, పొరుగుననే ఉన్న మధ్యప్రదేశ్‌లలో తన ఉనికిని కోల్పోతున్నదని, ఆ పార్టీ కేడర్ మద్దతును మనం చూరగొనాలని పార్టీనేతలు పేర్కొంటున్నారు.



బిఎస్‌పి, కాంగ్రెస్ ఎస్సీ ఓట్ల మద్దతును సాధించేందుకు ఇపుడు బిజెపి కసరత్తులు షురూచేసిందని రాజకీయ విశ్లేషకులు అశోక్ తోమర్ అన్నారు. ఈ సమావేశం ప్రత్యేకించి ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావంచూపిస్తుందని పార్టీకి వేలుంచేనస్తుందని చెపుతున్నారు. రాజస్థాన్‌లో అయితే రాష్ట్రజనాభాలో 18శాతం ఎస్సీ వర్గీయు లున్నారు. మధ్యప్రదేశ్‌లో కూడా 16శాతం ఎస్సీ జనాభా ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సంత్ రవిదాస్ సమరస్థాయాత్రను ప్రారంభించింది. 2018 ఎన్నికల్లో బిజెపి 35 ఎస్‌సి రిజర్వుడు స్థానాల్లో 20స్థానాలను గెలుచుకోగలిగింది. ఇపుడు ఈమూడు రాష్ట్రాల్లోని 79స్థానాలపైనే బిజెపి కన్నేసింది.

## ఆంగ్ సాన్ సూకీకి క్షమాభిక్ష: శిక్ష తగ్గించిన సైనిక ప్రభుత్వం

**బ్యాంకాంక్, ఆగస్టు 1:** మయన్మార్ కీలక నేత, నోబెల్ బహుమతి విజేత ఆంగ్ సాన్ సూకీకి స్వల్ప ఊరట లభించింది. ఆ దేశ సైనిక ప్రభుత్వం ఆమెకు క్షమాభిక్షను ప్రసాదించింది. దీంతో ఆమెకు ఆరేళ్ల జైలు శిక్ష తగ్గనుందని ఆ దేశ అధికార ప్రతినిధి జామిన్ తెలిపారు. గత వారం సూకీని జైలు నుంచి గృహనిర్బంధానికి తరలించారు. మయన్మార్‌లో దేశవ్యాప్తంగా నిర్వహించే బౌద్ధ పండుగ సందర్భంగా సూకీ, మాజీ అధ్యక్షుడు విన్ మైంట్ సహా ఏడు వేల మంది ఖైదీలకు అక్కడి సైనిక ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించింది. ఇందులో భాగంగా విన్ మైంట్‌కు నాలుగేళ్ల జైలు శిక్ష తగ్గనుంది.



ఆంగ్ సాన్ సూకీని 19కిపైగా కేసుల్లో దోషిగా తేలుస్తూ మయన్మార్ కోర్టు ఆమెకు 33యేళ్ల జైలు శిక్ష విధించింది. తాజా క్షమాభిక్షలో భాగంగా వీటిలో నాలుగు కేసుల్ని రద్దు చేశారు. తొలిసారిగా 1989లో సైనిక పాలనకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టినందుకు ఆమెను గృహనిర్బంధంలో ఉంచారు. 1991లో ప్రజాస్వామ్య స్థాపనకు కృషి చేసినందుకు ఆమెకు నోబెల్ బహుమతి వరించింది. 2010లో ఆమెకు గృహనిర్భందం నుంచి విముక్తి లభించింది. 2015లో మయన్మార్‌లో జరిగిన ఎన్నికల్లో ఆమె పార్టీ విజయం సాధించడంతో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటైంది. తర్వాత 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమె పార్టీ మరోసారి విజయం సాధించింది. 2021లో సూకీ నేతృత్వంలోని ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూలదోసి సైన్యం బాధ్యతలు చేపట్టింది. అప్పటి నుంచి మయన్మార్‌లో సైనిక పాలన సాగుతోంది. ఆ తర్వాత సూకీతో పాటు ఆమె అనుచరులపై ఎన్నికల్లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో కోర్టు జైలు శిక్ష విధించింది. దాంతోపాటు మరికొన్ని కేసుల్లో కోర్టు ఆమెను దోషిగా




## నైగర్ సంక్షోభం.. తమ పౌరులను తరలించనున్న ఫ్రాన్స్!


**నియామి, ఆగస్టు 1:** పశ్చిమ ఆఫ్రికాలోని నైగర్‌లో అధ్యక్షుడు మహ్మద్ బజౌమ్‌కు వ్యతిరేకంగా సైన్యం తిరుగుబాటు చేసిన విషయం విదితమే. ప్రభుత్వాన్ని కూలదోసినట్లు సైన్యం ప్రకటించింది. ఈ క్రమంలోనే ఇటీవల రాజధాని ' నియామి'లో సైనిక ప్రభుత్వ మద్దతుదారులు భారీ ర్యాలీ నిర్వహించారు. గతంలో తమను పాలించిన ఫ్రాన్స్‌పై మండిపడుతూ, ఫ్రాన్స్ రాయబార కార్యాలయానికి నిప్పటించారు. ఈ పరిణామాల మధ్య ఫ్రాన్స్ ప్రభుత్వం అప్రమత్తమైంది. నైగర్‌లో నివాసం ఉంటున్న ఫ్రాన్స్ పైరులను తరలించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు అక్కడి రాయబార కార్యాలయం ఓ ప్రకటన చేసింది.' నైగర్ భద్రతా పరిస్థితులు క్షీణిస్తున్నాయి. ఇటీవల మన దౌత్య కార్యాలయంపై దాడి జరిగింది. గగనతలం మూసివేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఫ్రాన్స్ పౌరులను, ఐరోపావాసులను ఇక్కడి నుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేశాం. నియామి నుంచి విమానాల ద్వారా ఈ తరలింపు ప్రక్రియను ప్రారంభిస్తాం' అని ఫ్రాన్స్ రాయబార కార్యాలయం పేర్కొంది. ఇదిలా ఉండగా, ఫ్రాన్స్ రాయబార కార్యాలయం, తమ దేశ ప్రయోజనాలపై దాడులను ఉపేక్షించబోమని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఫ్రాన్స్ పౌరులు, సైన్యం, రాయబారులు, ఫ్రాన్స్ అధికారులపై ఎవరైనా దాడికి పాల్పడితే తక్షణం ప్రతిస్పందనను చవిచూస్తారని హెచ్చరించారు. ఈ పరిణామాల మధ్య పౌరుల తరలింపు ప్రక్రియ చేపడుతున్నట్లు ఫ్రాన్స్ ప్రకటించింది.

## మూసేవాలా హత్య కేసు భారత్‌కు మరో నిందితుడు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** ప్రముఖ పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా హత్య కేసులో మరో కీలక నిందితుడిని భారత్‌కు తీసుకువచ్చారు. సచిన్ బిష్ణోయ్ అనే వ్యక్తిని ఢిల్లీ పోలీస్ ప్రత్యేక సెల్ మంగళవారం అజర్‌బైజాన్ నుంచి దేశానికి రప్పించింది. ఈ మేరకు ఢిల్లీ పోలీసు ఉన్నతాధి కారులు వెల్లడించారు. గతేడాది మే 29న సిద్ధూ మూసేవాలా దారుణ హత్యకు గురైన విషయం విదితమే. స్నేహితులతో కలిసి సిద్ధూ మాన్సా జిల్లాల్లోని తన స్వగ్రామానికి వెళ్తుండగా, కొందరు అడ్డగించి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సిద్ధూ అక్కడికక్కడే మృతి చెందారు. అతడి హత్య వెనుక గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ హస్తం ఉన్నట్లు పోలీసులు ప్రకటించారు. ఈ కేసులో ఇప్పటి వరకు పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందగా, మరో ఇద్దరు జైలులో జరిగిన ఘర్షణలో మరణించారు. హత్యతో సంబంధ మున్న సచిన్ బిష్ణోయ్‌ని ఢిల్లీ భారత్‌కు రప్పించింది.



# ఆత్మాహుతిదాడుల్లో 200 మంది మృతి



## 450మందికిపైగా తీవ్రగాయాలు

### పాక్‌లోని ' పిక్స్' నివేదిక వెల్లడి

**ఇస్లామాబాద్, ఆగస్టు 1:** పాకిస్థాన్‌లో ఈ ఏడాది మొదటి ఊఏడునెలల్లో మొత్తం 18సార్లు ఆత్మాహుతి దాడులు జరిగాయని దేశంలోని ఒక మేధావుల మండలి ఆందళన వ్యక్తంచేసింది. ఈ దాడుల్లో సుమారు 200 మంది మృతిచెందగా 450 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారని, మేధోమథన మండలి వెల్లడించింది. పాకిస్థాన్ రక్షణ రంగ వివాదాలు, అధ్యయనసంస్థ (పిక్స్) వెలువరించిన నివేదికలో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఉగ్రవాద సంస్థ ఇస్లామిక్‌స్టేట్ ఆత్మాహుతి బాంబర్ నిర్వహించిన దాడిలో 54 మంది చనిపోయిన సంఘటన తర్వాతమరుసటిరోజే పిక్స్ సంస్థ ఈ వివరాలను ప్రకటించింది. ఖైబర్ ఫక్తూన్‌కర్వా ప్రాదేశిక ప్రాంతంలో జరిగిన ఒకకార్యక్రమంలో ఐఎస్ ఆత్మాహుతి బాంబర్ చేసిన దాడివల్ల ఈఘోరం జరిగింది. 2022లో పాకిస్థాన్‌లో 15 ఆత్మాహుతి దాడులుజరిగాయి. 2023 మొదటి ఏడునెలలోజరిగిన దాడులతోపోలిస్తే గత ఏడాది తక్కువ జరిగినట్లు ఈ పిక్స్ అధ్యయనంలో తేలింది. ఖైబర్ ఫక్తూన్‌క్వాప్రాదేశిక ప్రాంతంలోని గిరిజన జిల్లాల్లోనే ఈ దాడులు ఎక్కువజరిగాయి. తొమ్మిది దాడుల్లో 60 మందిప్రాణాలు కోల్పోగా 150 మంది తీవ్రంగా గాయపడినట్లు వెల్లడి అయింది. అయితే ఆదివారం జామియల్ ఉలేమా ఇస్లామ్, ఫాజిల్, జెయుఐ ఎఫ్ సంయుక్త సమావేశం నిర్వహిస్తుండగా ఈ దారుణ ఆత్మాహుతి దాడిజరిగింది. ఈ దాడికి తామే బాధ్యులమని ఇస్లామిక్ స్టేట్‌కూడాప్రకటించింది. ఖైబర్ ఫక్తూన్‌క్వా ప్రధాన ప్రాంతంలో నాలుగుసార్లు ఆత్మాహుతి దాడులుజరిగాయి.110 మంది చనిపోగా 245 మంది తీవ్రంగా గాయపడ్డారు. బెలూచిస్తాన్‌ప్రాంతంలో హింస మరింతగా రగులుతున్నది.మొదటి ఏడునెలల్లో నాలుగుసార్లు ఆత్మాహుతి దాడులు జరిగాయి. 14 మంది చనిపోగా 27 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. సింధ్‌ప్రావిన్స్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో ఐదుగురు చనిపోగా 18 మంది గాయపడినట్లు పిక్స్‌సంస్థ తన అధ్యయన నివేదికలో ప్రకటించింది.



మీర్‌పేట్ పిఎస్‌లో వికల్ప్ కౌన్సెలింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో సునీత కృష్ణన్, రాచకొండ సిపి డిఎస్ చౌహాన్, ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ తదితరులు

# ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాల కల్పనలో పోలీసు శాఖ సహకారం

## డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** వికల్ప్ కేంద్రం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు తగిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి పోలీసు శాఖ సహకరిస్తుందని తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ అన్నారు. హైదరాబాద్ శివార్లలోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధి కిందకు వచ్చే మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం వికల్ప్ కౌన్సిలింగ్ కేంద్రం ప్రారంభమైంది. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారం, వారికి ఉపాధి అవకాశాలు కల్పించి వారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికల్ప పేరిట ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ముఖ్య అతిథిగా హాజరైన డిజిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేర రహిత ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగంగా మంచి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి కౌన్సిలింగ్ సెంటర్లు సమాజంలో మంచి గొప్ప మార్పును తీసుకువస్తాయని ఆయన పేర్కొన్నారు. వికల్ప కేంద్రం ద్వారా ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తామని ఆయన అన్నారు. నేర రహిత సమాజాన్ని తయారు చేయడంలో వికల్ప కేంద్రం ప్రముఖ పాత్ర వహిస్తుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన ప్రజ్వల సంస్థను, రాచకొండ పోలీస్ కమీషనరేట్‌ను డిజిపి అభినందించారు. రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్లు కూడా సమాజంలో ఒక భాగమనీ వారికి అందరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు.

సమాజంలోని సమస్యలకు మూల కారణాన్ని గుర్తించడం ద్వారానే దీర్ఘకాలిక పరిష్కారం సాధ్యమవుతుందని అన్నారు. వికల్ప్ కేంద్రం ద్వారా ట్రాన్స్‌జెండర్ల సమస్యలను గుర్తించి వారికి అవసరమైన కౌన్సిలింగ్ ఇస్తామనీ వారి విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. వికల్ప్ ఏర్పాటు ద్వారా సమాజంలో నేర శాతం కూడా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రజ్వల సంస్థ వ్యవస్థాపకురాలు సునీత కృష్ణన్, రాచకొండ పోలీస్ జాయింట్ కమీషనర్ వి.సత్యనారాయణ, ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ, వనస్థలిపురం ఎసిపి భీంరెడ్డి, పలువురు పోలీసు అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఎన్నికల కుంభకర్ణుడు

## అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్‌ఎస్ మేనిఫెస్టోపై చర్చించాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఎన్నికల ముందైనా ఆర్‌టిసి కార్మికుల కోరిక నెరవేరడం శుభపరిణామం అని ఇది ఆర్‌టిసి కార్మికులు సాధించిన ఘనత, అమరవీరుల త్యాగఫలితం అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. భూమి, ఆకాశం ఉన్నంత వరకు ఆర్‌టిసి విలీనం సాధ్యపడదని చెప్పిన కెసిఆర్ నోటి నుంచే ఆర్‌టిసి విలీనం చేస్తామనే మాట చెప్పించి కార్మికుల పోరాటానికి సలామ్ అన్నారు. సకల జనుల సమ్మెను మించి 52 రోజుల పాటు సాగిన ఆర్‌టిసి సమ్మె, ఇతర పోరాటాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆర్టిసి కార్మికులకు కెసిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి సమ్మెపై ఎస్మా ప్రయోగించి, 29 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్నాడన్నారు. ఇందులో నాలుగు ఆత్మహత్య చేసుకున్నాన్నారని అన్నారు. కెసిఆర్ నియంత తీరు వల్ల 48వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. జీతాలు లేక అప్పుల పాలు అయ్యారని, పోలీసుల లాఠీ దెబ్బలకు వేలాది మంది గాయాలపాలయ్యా రన్నారు. ఆర్‌టిసి విలీనం చేయడంతో పాటు ఆర్‌టిసి కార్మికుల డిమాండ్‌లను నెరవేర్చాలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన 2017, 2021 వేతన సవరణలు వెంటనే అమలు చేసి రూ.3500కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. మంత్రి కెటిఆర్ ప్రకటన వెనుక రియల్ ఎస్టేట్ స్కాం దాడి ఉందన్నారు. కెటిఆర్‌ను ఐటి మంత్రి అని పిలిచినదాని కంటే రియల్ ఎస్టేట్ బ్రోకర్ అని పిలువాలన్నారు.

# విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్

**హైదరాబాద్(ధర్నాచౌక్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష



ప్రధాన కార్యదర్శులు దోమకొండ సునీల్‌కుమార్, గుమ్మడి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా యాజమాన్యాన్ని నమ్ముకుని విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న మీటర్ రీడింగ్ కార్మికులకు కనీస వేతనాలు కూడా అమలుచేయకుండా అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీసురేటు విధానం రద్దు చేయాలని, నెలవారీ పని దినాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈపీఎఫ్ ఈఎస్ఐ వంటివి డిపార్ట్‌మెంట్ చెల్లించాలని, ఇన్సూరెన్స్ కట్టాలని ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హతను బట్టి సబ్ స్టేషన్ ఆపరేటర్ పోస్టులు ఇవ్వాలని, డ్యూటీ సమయంలో మరణించినా, ప్రమాదానికి గురైనా నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మీటర్ రీడింగన కార్మికుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లేవిధంగా పోస్టుకార్డులు రాయటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి, మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షం సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ ధర్నాకు 1535 యూనియన్ అధ్యక్షులు వజీర్ హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి అమృతం శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీటర్ రీడింగ్ కార్మికులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# పార్కింగ్ సమస్య పరిష్కారానికి సలహాలు ఇవ్వండి

## నెటిజన్లతో పురపాలక శాఖ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలోని ప్రధాన నగరాలలో పార్కింగ్ సమస్య పెనుసవాలుగా మారుతుందని పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు అన్నారు.

హైదరాబాద్‌లో పార్కింగ్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ట్విట్టర్‌లో నెటిజన్లను కోరారు. సికింద్రాబాద్, పాతబస్తీలోని మార్కెట్‌లకు దగ్గరల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి అందులో పార్కింగ్ కోసం బిల్డింగ్‌లను నిర్మించాలని బిపిన్ సక్సేనా ట్విట్టర్‌లో మంత్రిని కోరారు. ఈ మేరకు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే ఐడియాతో ఒక వీడియోను పోస్టు చేశారు.

దీనికి స్పందించిన మంత్రి కెటిఆర్ దేశంలోని అన్ని ప్రధాన నగరాలకు పార్కింగ్ అనేది ప్రధాన సమస్యగా మారిందని అంగీకరించారు. పార్కింగ్ సమస్య తలెత్తకూడదనే కొత్తగా నిర్మించబోయే మెట్రో మార్గాలలో పెద్ద ఎత్తున పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసి పార్క్ అండ్ మోడ్‌ను ప్రయోగాత్మకంగా ప్రయత్నించబోతున్నామని వెల్లడించారు. అదేవిధంగా ప్రజలు స్థానిక మున్సిపల్ అధికారులతో కలిసి తమ ఖాళీ స్థలాలను పార్కింగ్ స్థలాలుగా మార్చుకుని రెగ్యులర్‌గా ఆదాయం పొందవచ్చునని సలహా ఇచ్చారు.

ఇవే కాకుండా పార్కింగ్ సమస్యను పరిష్కరించడం కోసం తమ టీమ్స్ మరిన్ని ఆలోచనలను చేస్తుందన్నారు. పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రజల వద్ద ఎలాంటి ఆలోచనలు ఉన్నా స్వీకరిస్తామన్నారు.

## వరంగల్‌ను ఇస్తాంబుల్; హైదరాబాద్‌ను డల్లాస్ చేస్తానన్న

# సిఎం కెసిఆర్ మాట వట్టిదేనా?

- కొండపోచమ్మ ప్రాజెక్టు నీటితో ఫాంహౌజ్‌లో పంటల సాగు
- మాజీ ఎంపి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి

**గజ్వేల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** వరంగల్‌ను ఇస్తాంబుల్, హైదరాబాద్‌ను డల్లాస్ చేస్తానని సిఎం కెసిఆర్ చెప్పిన మాటలన్నీ ఉత్త మాటలేనా అని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి సిఎం కెసిఆర్‌పై విరుచుకుపడ్డారు. మంగళవారం గత వారం పది రోజులుగా కురిసిన వర్షాల కారణంగా నియోజకవర్గంలో ఇళ్ళు కూలిన బాధిత కుటుంబాలను పరామర్శించి నిత్యావసర సరుకులు అందించారు. అనంతరం జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాలకు సాధారణ ప్రజల జీవితాలు అతలాకుతలం అయ్యాయని, ప్రభుత్వం రాష్ట్రంలో ఎవరినీ పట్టించుకోవడంలేదన్నారు. కొండపోచమ్మ ప్రాజెక్టు నీటితో తన ఫాంహౌజ్‌లో పంటలను సాగు చేసుకుంటున్నాడని, రైతులు అకాల వర్షాలతో ఇబ్బందులు పడుతున్నా కనీసం సిఎం కెసిఆర్ పట్టించుకోవడంలేదన్నారు. తెలంగాణ సొమ్మును మహారాష్ట్రలో ఖర్చు చేస్తున్నాడని, అక్కడ ఇక్కడ కాకుండా పోతావని హెచ్చరించారు. దేశ ప్రజల కోసం మోడి తపిస్తుంటే కెసిఆర్ కుటుంబం ఎలా బాగుపడాలో ఆలోచన చేస్తున్నాడని, కెసిఆర్ అన్న కొడుకును మహారాష్ట్రలో బిఆర్‌ఎస్ అధ్యక్షునిగా చేసిన ఘనత కెసిఆర్‌ది కాదా అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఉత్త మాటలు చెప్పి నమ్మించి గొంతు కోసే అలవాటు సిఎం కెసిఆర్‌కు ఉందన్నారు. కెసిఆర్ నీకు రోజులు దగ్గర పడ్డాయని, వచ్చే ఎన్నికల్లో నీ పతనం ఖాయమన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయఢంకా మోఘిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, మెదక్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి జయశ్రీ, బిజెపి పార్లమెంట్ కన్వీనర్ రాంమోహన్‌గౌడ్, రాంరెడ్డి, గురువారెడ్డి, నందన్‌గౌడ్, వెంకటరమణ,



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి

కుడిక్యాల రాములు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ సాయిబాబా, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, బిజెపి అసెంబ్లీ కో-కన్వీనర్ మహేష్, ఎల్కంటి సురేష్, వివిధ మండలాల అధ్యక్షుడు ఉప్పల మధుసూదన్, పంజాల అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, పల్లె రమేష్, శ్రీరామ్ శ్రీకాంత్, మహేష్‌యాదవ్, శేఖర్, మహిపాల్, ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలి

## సిఇఒ వికాస్‌రాజ్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నగరంలో అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో జిహెచ్‌ఎంసి పరిధిలోని 24 అసెంబ్లీ నియోవర్గాల బూత్‌స్థాయి అధికారులు, సూపర్‌వైజర్ అధికారులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ గతంలో శేరిలింగంపల్లి జోనల్‌లో ఆర్‌డబ్ల్యు ప్రతినిధులతో సమావేశం అయినప్పుడు కొన్ని సమస్యలు తెలియజేశారన్నారు. అలాంటి సమస్యలు పునరావృతం కాకుండా కాలనీలో ఓటరు నమోదు చేయాలన్నారు. ఓటరు గుర్తింపులో ఆర్‌డబ్ల్యు ప్రతినిధిలు సహకారం తీసుకోవాలన్నారు. అందుకోసం ముందుకు రెసిడెన్షియల్ కాలనీ ప్రతినిధి సహకారంతో ఓటరు నమోదు చేయాలన్నారు. ఓటరు నమోదు కోసం సంబంధించిన ప్రామాణికతను తెలియజేయడం జరిగిందన్నారు. అందుకోసం అర్హులైన వారిని ఓటరు నమోదుకు ప్రణాళికను రూపొందించుకుని బిఎల్‌ఓలు ముందుకు పోవాలన్నారు. ఓటరు నమోదుకు ఒకసారి పూర్తి వివరాలతో వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కాలనీలలో ఉన్న గృహాలకు సంబంధించిన వారే కాకుండా కాలనీ దగ్గరలో ఉన్న గృహాలలో కూడా అర్హత గల వారిని కూడా ఓటరు నమోదు చేయాలని, ఈ ప్రక్రియను 10 రోజుల్లో పూర్తిచేయాలన్నారు.

అదనపు ఎన్నికల ప్రధాన అధికార లోకేష్‌కుమార్ మాట్లాడుతూ తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారీలో బూతస్థాయి అధికారులు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు ఒకే ఇంటిలో ఉన్న వారు ఇంకొక పోలింగ్ స్టేషన్, లేదా బార్డర్ నియోజకవర్గంలో ఉన్న పక్షంలో వాటిని సరి చేయాలన్నారు. అంతేకాకుండా ఫోటోలు మిస్ మ్యాచ్, తప్పులు, ఇంటినెంబరు, అడ్రస్ మార్పు, ఒకే కుటుంబ సభ్యుల ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండే విధంగా, పుట్టిన తేది, రిలేషన్ లాంటి తప్పులను కూడా సవరించేందుకు కృషి చేయాలన్నారు. ఓటరు జాబితాలో మార్పుల కోసం ఫారం.8ద్వారా చేయాలన్నారు. అర్హత గత ప్రతి ఒక్కరిని మిస్‌కాకుండా ఓటరు నమోదు చేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి రోనాల్ రోస్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి పరిధిలో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. వివిధ పార్టీల నుంచి వస్తున్న ఆరోపణలు నేపథ్యంలో వాటిని పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# దళిత కుటుంబ భూమికబ్జాకు పరకాల ఎమ్మెల్యే యత్నం

- ప్రాణాలకు, మా భూమికి రక్షణ కల్పించాలి : సిఎంకు బిఆర్‌ఎస్ మాజీ నాయకురాలి వినతి



మీడియాతో మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ మాజీ నాయకురాలు జన్ను సంతోష

**హైదరాబాద్(సైఫాబాద్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉమ్మడి దళిత కుటుంబానికి చెందిన 25 ఎకరాల భూమిని ఆక్రమించుకుని చిత్రహింసలకు గురిచేసిన అధికార పార్టీ ఎమ్మెల్యేపై తక్షణమే చర్యలు తీసుకుని తమ కుటుంబానికి, తనకు ప్రాణభిక్ష పెట్టాలని బిఆర్‌ఎస్ వరంగల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జన్ను సంతోష సిఎం కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఎస్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హనుమకొండలోని ఆత్మకూర్‌కు చెందిన సంతోష మట్లాడుతూ ఆత్మకూర్ మండలం, గుడెప్పాడ్ చెరువు శిఖంలోని సర్వే నెంబరు 791లోగల 25 ఏకరాల భూమి (లావాణి పట్టా వ్యవసాయ భూమి) తమ ఉమ్మడి కుటుం బానికి చెందినదని చెప్పారు. కాగా ఈ భూమిపై పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కన్ను పడిందని ఆరోపించారు. ఎమ్మెల్యే తన అనుచరుల ద్వారా తమ భూమిని అక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, భౌతిక దాడు లు చేయిస్తున్నారని, భూమిలోకి అడుగుపెడితే చంపేస్తామని బెదరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాలపై ఆత్మకూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, అయితే ఆ పోలీస్‌స్టేషన్ సిఐ ఎమ్మెల్యేకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. తనని రెండు రోజులపాటు సిఐ 10 మంది పోలీసులతో బంధించి తెల్ల కాగితాలపై సంతకం పెట్టమని వేధించారని, చిత్రహింసలకు గురిచేశారని, కనీసం తినడానికి అన్నం కూడా పెట్టకుండా దారుణంగా హింసించారని ఆమె రోదిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఎమ్మెల్యే, పోలీసులపైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని, తమ కుటుంబానికి భూమి ఇప్పించాలని సిఎంకు, డిజిపికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలిచానని, సిఎం కెసిఆర్‌తోపాటు తాను ఢిల్లీ వరకు వెళ్లి ఉద్యమంలో పాల్గొన్నానని, ఉద్యమ నాయకు రాలికి ఇదేనా న్యాయం అని ఆమె ప్రశ్నించారు. తనకు జరిగిన అన్యాయంపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫిర్యాదు చేస్తే స్పందించలేదన్నారు.

# వరదలతో ప్రజలు కష్టాల్లో ఉంటే మహారాష్ట్రలో సిఎం కెసిఆర్ రాజకీయాలు

## ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలు వరదలతో కష్టాల్లో ఉంటే మహారాష్ట్రకు పోయి సిఎం కెసిఆర్ రాజకీయాలు చేస్తున్నాడని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శించారు. మంగళవారం రాష్ట్రపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజల దగ్గరు వెళ్లేందుకు రూ.5కోట్ల రూపాయలు బస్సును కొనుగోలు చేశానని అన్నాడు. అయితే ఆ బస్సులో ప్రజలకు దగ్గరకు వెళ్లడం లేదు కానీ భూపాలపల్లి జిల్లా మోరాంచ గ్రామానికి వెళ్లేందుకు సమయం లేదన్నారు. మంత్రులైనా మెరాంచ గ్రామానికి వెళ్తారని అనుకున్నాం కానీ వాళ్లు కూడా వెళ్లడం లేదన్నారు. మంత్రులు కూడా పోలేదు, అక్కడ ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని పరట్టించుకోవడం లేదన్నారు. పాతబస్తీలో ఐదు కిలోమీటర్ల మేర రైల్ వేయని వ్యక్తి 250 కిలోమీటర్ల మేర మెట్రోరైల్ వేస్తాడా ప్రజలు ఆలోచించాలన్నారు. ఎన్నికలు వస్తున్నాయని కేబినెట్‌లో చర్చించామని మెట్రోరైల్ వేస్తామని అబద్ధాలు చెప్పున్నాడన్నారు.

# ఈ యేడాది కోటి బతుకమ్మ చీరెలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఈ యేడాది కోటి బతుకమ్మ చీరెలను పంపిణీ చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే చేనేత జౌళి శాఖ అధికారులు సిరిసిల్లలోని నేత కార్మికులకు అప్పగించారు. వీటిలో దాదాపు 90 శాతం చీరలు సిరిసిల్లాలో తయారవుతుండగా, మిగిలిన 10 శాతం కరీంనగర్‌లో తయారు చేస్తున్నారు. గత ఏడాది అందించిన 10 రంగులు, 17 డిజైన్లకు బదులుగా ఈ సారి 25 రంగులు, 20 డిజైన్లలో బతుకమ్మ చీరలను తయారు చేస్తున్నారు. గత ఏడాది అనుభవాలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యంగా వర్షాల కారణంగా ఏర్పడిన జాప్యాలను గమనంలో ఉంచుకుని చేనేత జౌళి శాఖ అధికారులు ముందుగానే ఈ ఏడాది బతుకమ్మ చీరల తయారీకి అప్పగించారు. ఇందుకు గాను 339 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. అక్టోబరు మొదటి వారం నుండి చీరల పంపిణీని ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు అనుగుణంగా ప్రతీ రోజూ లక్ష చీరలను తయారు చేస్తున్నారు. ఈ చీరలను సిరిసిల్లలో 20 వేల మంది పవర్‌లూమ్ నేత కార్మికులు తయారు చేస్తున్నారు. ఎలాంటి కొరత లేరకుండా చూసేందుకు 3 లక్షల చీరల బఫర్ స్టాక్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# జనాభా ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి

## కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బీసీబిల్లు పెట్టి ,చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జగణనలో కులగణన చేయాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించేలా ప్రధానిని ఒప్పించాలని కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌ను ఎంపి.ఆర్



కేంద్రమంత్రి భూపేందర్‌యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ, నందగోపాల్, రాజ్‌కుమార్ తదితరులు

కృష్ణయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి 16డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో 56శాతం ఉన్న బిసిలకు స్థానిక సంస్థలల్లో 18నుంచి 22శాతం వరకు రిజర్వేషన్లు ఇస్తున్నారన్నారు. అలాగే కేంద్ర స్థాయిలో విద్యా,ఉద్యగాలల్లో కేవలం 27శాతం మాత్రమే ఉందన్నారు. రాజ్యాంగంలోని 15(4) ,16(4) ఆర్టికల్‌లో జనాభా ప్రకారం ఎస్సీ,ఎస్టీ,బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉందని ,ఎస్సీ,ఎస్టీలకు జనాభా ప్రకారం స్థానిక ,చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించారు కానీ బిసిలకు కల్పించకపోవడం అన్యాయం కాదా అని మంత్రిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ బిజెపి ప్రభుత్వం కులాల వారిగా లెక్కలు తీయడానికి సుముఖంగా ఉందని, సంబంధిత అధికారులతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య తెలిపారు. ఈకార్యక్రమాలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నందగోపాల్, టి.రాజ్‌కుమార్, గోవింద్, భాషయ్య, పరుషరామ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి నందిని పాలు లీటరుకు రూ.3 పెంపు

## తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరా నిలిపివేత

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** నందిని పాల ధరను లీటరుకు 3 రూపాయలు చొప్పున పెంచుతూ ఆ సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఈ పెంపుదల మంగళవారం నుండి అమల్లోకి వచ్చింది. మరోవైపు పాల ఉత్పత్తుల ధరలు కూడా స్వల్పంగా పెరిగాయి. పశు గ్రాసం ధరలతో పాటు, రవాణా చార్జీలు పెరగడంతో పాల రేటును లీటరుకు కనీసం 5 రూపాయల మేర పెంచాలని పాల సమాఖ్య సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

**తిరుపతి దేవస్థానానికి షాక్ ఇచ్చిన నందిని**

తిరుమల తిరుపతి దేవ స్థానానికి మిల్క్ ఫెడరేషన్ షాక్ ఇచ్చింది. నందిని పాల బ్రాండ్ నెయ్యిని తిరుపతి దేవస్థానానికి సరఫరా చేయకూడదని నిర్ణయించింది. నెయ్యి ధరకు సంబంధించిన సమస్య వల్ల టెండరు ప్రక్రియలో పాల్గొనేది లేదని కర్నాటక మిల్క్ ఫెడరేషన్ స్పష్టం చేసింది. రైతు ప్రయోజనాల కోసం ఏర్పాటు అయిన తమ సంస్థ తక్కువ ధరకు నెయ్యిని సరఫరా చేసి నష్టపోవడం సరైనది కాదని మిల్క్ ఫెడరేషన్ భావిస్తోంది. తిరుపతి దేవ స్థానానికి నెయ్యి సరఫరా చేసేందుకు కర్నాటక నందిని మిల్క్ డెయిరీ టెండర్లో కేజీకి 400 రూపాయలకు పైగా కోట్ చేసిందని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ ఎండి జగదీష్ మంగళవారం మీడియాకు తెలిపారు. 400 రూపాయల కంటే తక్కు కోట్ చేస్తే మాత్రం నష్టాలు వస్తాయని, అందుకే తాము తిరుపతి దేవ స్థానం టెండర్లలో పాల్గొనబోమని స్పష్టం చేశారు.

# మణిపూర్ ఖనిజ సంపద కార్పొరేట్లకు దోచిపెట్టే కుట్ర

## అందులో భాగంగానే అక్కడ హింస

## పౌర హక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మణిపూర్‌లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టడానికి సాగుతున్న కుట్ర ఫలితంగానే అక్కడ హింస చెలరేగుతుందని పౌరహక్కులనేత ప్రొఫెసర్ హరగోపాల్ ఆరోపించారు.

ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా ఎడ్యూకేషన్ ఫౌండేషన్ ఇండియా (మెఫి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన మెయితీ తెగవారిని రెచ్చగొట్టి, వారి ఆకృత్యాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. విభజించు పాలించు సిద్ధాంతాన్ని పాటిస్తున్న ప్రభుత్వాలు చూసిచూడటన్లుగా వ్యవహరిస్తుండటం వల్లే హింస మరింత ప్రజ్వరిల్లుతోందని అన్నారు. అధికార వర్గాలకు సన్నిహితంగా ఉన్న మెయితీలకు దొడ్డిదారుణ ప్రభుత్వవ ఆయుధాలు అందుతున్నా స్థానిక పోలీసులు, పారా మిలిటరీ బలగాలు మౌన ముద్ర పాటిస్తున్నాయని ఆరోపించారు.

మూడు వేల నుంచి నాలుగు వేలదాకా తుపాకులను, రెండు మూడు లక్షల దాకా బుల్లెట్లను మెయితీలు లూటీ చేస్తే వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాల్సిన భద్రతా దళాలు.. "అయ్యా..బాబు,ఆయుధాలు అప్పగించండి" అని అంటూ ప్రాధేయపడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటి దాకా మణిపూర్ రాజధాని ఇంపాల్‌లోనూ, దాని పరిసర ప్రాంతాల్లోనూ నివసిస్తూ ప్రభుత్వ కాంట్రాక్టులతో ధనికులుగా మారిన మెయితీలు ఇప్పుడు కొండ




మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

ప్రాంతాల్లోని అటవీ సంపదపై కన్నేశారన్నారు.

మెయితీ వర్గాన్ని కూడా షెడ్యూల్ తెగగా గుర్తించి వారిని ఆజాబితాలో చేర్చడానికి చర్యలు చేపట్టాల్సిందిగా మణిపూర్ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడంతో నిరుపేద ఆదివాసీలైన కుకీ వర్గం వారు ఆందోళన ప్రారంభించారని దీంతో వారిమీద మెయితీలు దాడులకు తెగబటంతో హింసకాండ చెలరేగిందని హరగోపాల్ వివరించారు. దాడులు ఆపి శాంతిని నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం కానీ,కేంద్ర ప్రభుత్వం కానీ చిత్తశుద్ధితో చర్యలు చేపట్టలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మణిపూర్ పర్యటించిన తర్వాతే అక్కడ ఘర్షణలు ఎక్కువయ్యాయని ఆరోపించారు.

ఈ కార్యక్రమానికి హెఫీ ట్రస్టీ సీనియర్ జర్నలిస్టు ఆలపాటి సురేష్ అధ్యక్షతన వహిం చగా, ఐజేయూ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, ఏపీ ప్రభుత్వసలహాదారు దేవులపల్లి అమర్, ప్రెస్‌క్లబ్ కోశాధికారి ఏ.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.'

# అన్నాభావ్ రచనలు విశ్వజనీనం.. ఆ యుగ కవికి భారతరత్న ఇవ్వాలి

## మహారాష్ట్రలో పర్యటించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** భారత్ రాష్ట్ర సమితి అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మహారాష్ట్ర పర్యటనకు వెళ్లారు. బేగంపేట విమానాశ్రయం నుంచి బయలుదేరి ముందుగా కొల్హాపూర్ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ అంబాబాయి అమ్మవారి ఆలయానికి ముఖ్యమంత్రి వెళ్లారు. సిఎం అక్కడి మహాలక్ష్మీ స్వరూపమైన అంబాబాయి అమ్మవారిని దర్శించుకుని.. ప్రత్యేకమ పూజలు నిర్వహించారు. అనంతరం సాంగ్లి జిల్లాలోని వాటేగావ్ గ్రామంలో ప్రముఖ సంఘ సంస్కర్త దివంగత అన్నాభావ్ సాఠే 103వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి కెసిఆర్ నివాళులు అర్పించారు. అనంతరం అన్నాభావ్ కుటుంబ సభ్యులను కలిశారు. ఇస్లాంపూర్‌లోని రఘునాథ్ దాదా పాటిల్ ఇంట్లో భోజనం చేశారు.

అనంతరం కొల్హాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. అన్నాభావ్ సాఠేను లోక్‌షాహిర్ బిరుదుతో సత్కరించారు. వంచిత,పీడిత ప్రజల తరఫున ఆయన నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. ఎన్ని సమస్యలు వచ్చినా ఆయన వెనకడుగు వేయలేదని అన్నారు. అన్నా భావ్‌ను రష్యా గుర్తించినా... భారత్ మాత్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. రష్యా ప్రభుత్వం ఆయనను పిలిపించి సత్కరించిందని గుర్తు చేశారు. రష్యాలోని గ్రంథాలయాల్లో ఆయన విగ్రహాలు పెట్టారని తెలిపారు. రష్యా కమ్యూనిస్టు నేత మాక్సిమ్ గోర్కీ నవల 'అమ్మ' ప్రపంచ ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. వివిధ భాషల్లో అనువాదం జరిగి ప్రతి దేశంలోనూ నవల అందుబాటులో ఉందని వివరించారు. రష్యా ప్రభుత్వం అన్నాభావ్‌ను భారత మాక్సిమ్ గోర్కీ అని ప్రశంసించిందని... ఆయన రచనలు మరాఠీలో మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అతని రచనలు ఏ ఒక్క వర్గానికి పరిమితం కాదని... సార్వజనీనమని అన్నారు. ఆ రచనల వల్ల ప్రపంచానికి విజ్ఞానం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన రచనలను దేశ భాషల్లో ప్రచురించాలని మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన రాసిన గ్రంథాలను వెలుగులోకి తీసుకువస్తే దేశానికి గర్వకారణమని అన్నారు. అంతటి వ్యక్తిని గౌరవిస్తే దేశానికి గౌరవం లభిస్తుందని వెల్లడించారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని మహారాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో తెలంగాణ కూడా సిఫార్సు చేస్తుందని తెలియజేశారు.

సిఎం కెసిఆర్ వెంట మహారాష్ట్రకు వెళ్లిన వారిలో సిఎం సలహాదారు సోమేశ్‌కుమార్, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, మహారాష్ట్ర బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ వంశీధర్‌రావు,పార్టీ మహారాష్ట్ర సీనియర్ నేతలు శంకరన్న దోంగే,మాణిక్ కదం ఉన్నారు.



## రాజ్‌భవన్ ముట్టడికి ఎస్ఎఫ్ఐ యత్నం

### విద్యార్థులను అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** నూతన జాతీయ విద్యావిధానంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్‌భవన్ ముట్టడికి యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడి నుంచి ఎస్ఎఫ్ఐ నేతలను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలన్నారు. అంతేకాకుండా ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ల జోక్యం తగ్గించాలని అలాగే విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## రంజీ క్రికెట్ ఆడిస్తానని డబ్బులు వసూలు

### పోలీసుల అదుపులో కిలాడీ

**హైదరాబాద్ (చార్మినార్), ఆగస్టు 1, ప్రభాతవార్త :** రంజీ క్రికెట్‌లో ఆడిస్తానంటూ డబ్బులు వసూళ్లు చేసి తప్పించుకు తిరుగుతున్న ఓ ఘరానా కిలాడీని చార్మినార్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితుడు, పోలీసులు కథనం ప్రకారం.....చార్మినార్ క్రికెట్ క్లబ్ పేరుతో ఓ వ్యక్తి గత కొంత కాలంగా ప్రచారం చేస్తున్నాడు.కాగా పాతబస్తీకి చెందిన ఓ యువకుడి నుంచి లక్ష రూపాయలు తీసుకుని రంజీ క్రికెట్ మ్యాచ్‌లో ఆడిస్తానని చెప్పి తీసుకున్నాడు. ఓ మ్యాచ్‌లో ఓపెనర్‌గా ఆడిస్తానని నమ్మించి నాలుగో స్థానంలో ఆడించాడు. తాను ఆడిన మ్యాచ్ రంజీ క్రికెట్ కాకుండా నామ మాత్రపు మ్యాచ్ కావటంతో తాను మోస పోయానని భావించిన యువకుడు చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఈ కేసును చార్మినార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణలో తొలివిడ..

# 21 అమృత్ భారత స్టేషన్‌లకు శంకుస్థాపన

### 6న శంకుస్థాపన చేయనున్న ప్రధాని మోడీ

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దేశంలో రైల్వేస్టేషన్‌ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లుగా అధునాతన సౌకర్యాలతో ఆధునీకరించడం కోసం కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్‌ల పథకాన్ని ప్రారంభించింది. అయితే దేశ వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో 30 స్టేషన్‌లను గుర్తించి వీటిని సంపూర్ణంగా ఆధునీకరించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్‌లకు సంబంధించి పనులు ఆగస్టు 6వ తేదిన ప్రధానమంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రైల్వే స్టేషన్‌ల ఆధునీకరణ కోసం ప్రారంభించిన అమృత్ భారత్ స్టేషన్‌ల పథకంలో భాగంగా స్టేషన్‌లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండచం, స్టేషన్‌లో స్వచ్ఛత ఉండేలా చూడటం, నప్రయాణికులకు వెయిటింగ్ హాల్, టాయిలెట్స్ లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఉచిత వైఫై సదుపాయాన్ని కల్పించడం, స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు వన్ స్టేషన్ వన్ ప్రాడక్ట్ దుకణాలు, ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటీవ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనుక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్ లాంటి ప్రత్యేక ఏర్పాటు చేస్తారు. స్టేషన్ అవసరాలకు అనుగుణంగా బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాటు చేయనున్నారు. దీంతో పాటు అవసరమైన నిర్మాణాలు చేపట్టడం, నగరానికి ఇరువైపులా ఉన్న ప్రాంతాలను అనుసంధానం చేయడం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సుస్థిర- పర్యావరణ అనుకూల పరిష్కారాలు, పట్టాలకు ఇరువైపులా కాంక్రీట్ బాటలు, రూఫ్ ప్లాజాలు దీర్ఘకాలంలో అవసరమయ్యే ఇతర వసతులను కూడా అమృత్ భారత్ స్టేషన్‌ల పథకంలో భాగంగా చేపట్టారన్నారు. ఇవి కాకుండా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలతో వచ్చే 40 సంత్సరాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రూ.715 కోట్లు, చర్లపల్లి టర్మినల్ అభివృద్ధి రూ.221కోట్లు కేటాయించిందన్నారు.

## భారీగా పెరిగిన ఆర్టీసి డే-పాస్ ధరలు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** వివిధ రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు వచ్చే ప్రయాణీకులు, స్థానికులకు ఆర్టీసీ షాక్ ఇచ్చింది. నగరంలో డే పాస్ ధరలను భారీగా పెంచుతూ సంస్థ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 100 రూపాయలు ఉనన డే పాస్‌ను 120 రూపాయలకు పెంచింది. గతంలో మహిళలు, సీనియర్ సిటిజన్స్‌కు 80 రూపాయలు ఉన్న డే పాస్‌ను 100 రూపాయలు చేసింది.

## ఎఐసిసి ఇన్‌చార్జీ పిసి విష్ణునాథ్‌తో డిఎస్ కుమారుడు సంజయ్ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎఐసిసి ఇంచార్జీ పిసి విష్ణునాథ్ తో సీనియర్ నేత, మాజీ ఎంపీ డి.శ్రీనివాస్ కుమారుడు,నిజామాబాద్ మాజీ మేయర్ డి.సంజయ్ భేటి అయ్యారు. మంగళవారం గాంధీభవన్‌లో భేటి అయిన సందర్భంగా పార్టీ నిర్మాణం, కార్యకలాపాలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలపై ఇరువురు చర్చించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనిచేయాలని పిసి విష్ణునాథ్ సంజయ్‌కు హితవు చెప్పారు. నిరంతరం జనాల్లో వుండి పార్టీ పటిష్టతకు ప్రజాసంక్షేమం కోసం పనిచేయాలని ఆయన సూచించారు, కాంగ్రెస్ పాలసీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చబోతున్న అంశాలపై నిజామాబాద్ ప్రజలు ఆసక్తితో చర్చిస్తున్నారని తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి నావంతు కృషిచేస్తానని ఆయన హామి ఇచ్చారు. రైతు, యువజన వంటి పార్టీ డిక్లరేషన్ ప్రజలకు వివరిస్తున్నామని విశ్వనాథ్‌కు తెలిపారు. సంజయ్ రాజకీయ విశ్లేషణ పట్ల సంతృప్తి చెంది విశ్వనాథ్ భుజం తట్టి అభినందించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## రాష్ట్రంలో అరాచక పాలన

### సిఎం కెసిఆర్ ప్రకటనలకే పరిమితం: జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అరాచక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా పాల ఉత్పత్తి దారులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.పాల ఉత్పత్తి దారులు ప్రోత్సహించాలని ప్రతి లీటర్‌కు రూ.4 కల్పించాలని ప్రకటన కూడా చేశారు.నాలుగున్నర ఏళ్లలో ఇంతవరకు ప్రోత్సాహకం ఇవ్వలేదు. గతంలో మండలిలో ప్రతి చర్చలో ఈ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని అన్నారు.మంత్రులు చర్యలు తీసుకుంటామని చెప్పడం తప్పా ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్‌తో ప్రోత్సాహం చెల్లించాలని దృష్టికి తీసుకెళ్లారు.ప్రభుత్వం స్పందించి పాల ఉత్పత్తి దారులకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలు చెల్లించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.రైతుబంధు పెట్టుబడి కోసం ఉపయోగపడుతుందని భావిస్తే ఆరు ఎకరాలు మించి ఎవరికి రైతుబంధు రాలేదన్నారు.దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న హామీ మొదటి సంవత్సరంలో కనుమరుగు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు గిరినాగభూషణం,బండ శంకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జున్ను రాజేంధర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, పిసిసి ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా,చందా రాధాకిషన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్‌బాబు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, మొగిలి, కొయ్యడ మహిపాల్, జలందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మూడో వన్డేలో టీమిండియా 351 /5 ఆలౌట్

## బ్యాటింగ్ ప్రారంభించిన విండీస్

**టరౌబా(ట్రినిడాడ్), ఆగస్టు 1 :** మొదటి వన్డే గెలిచి రెండో వన్డేలోప్రయోగాలకు పోయి చేతులు కాల్చుకున్న టీమిండియా ఇపుడు తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో భారీ స్కోరు సాధించింది. టబౌరు స్టేడియంలో జరిగిన మూడో వన్డేలో 50 ఓవర్లకుగాను టీమిండియా ఐదు వికెట్ల నష్టానికి 351 పరుగుల భారీస్కోరు చేసింది. సిరీస్ గెలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో భారీ స్కోరుపై ఫోకస్ పెంచడంతోపాటు విండీస్‌ను కట్టడిచేయడం ప్రధాన లక్ష్యంగా ఎంచుకుంది. మూడో వన్డేలోకి రుతురాజ్ గైక్వాడ్, జయదేవ్ ఉనద్కత్‌లులు వచ్చారు. ఉమ్రాన్ మాలిక్, అక్షర్‌ఫటేల్‌లు బెంచ్‌కేపరిమితం అయ్యారు. మరోవైపు వెస్టిండీస్ ఎలాంటి మార్పులులేకుండానే బరిలోకి దిగి ముందు ఫీల్డింగ్ ఎంచుకుంది. కెప్టెన్‌గా ఉన్న హార్ధిక్ పాండ్య అర్థశతకం చేసాడు.



అల్జారీ జోసెష్ వేసిన 49వ ఓవర్‌లో సిక్స్‌బాదిన హార్దిక్ తర్వాత రెండు పరుగులుచేసి అర్థసెంచరీపూర్తిచేసుకున్నాడు. 49 ఓవర్లకుగాను స్కోరు 333/5గా సాగింది. సీల్స్‌వేసిన 48వ ఓవర్‌లో 13 పరుగులు రాబట్టారు. 47వ ఓవర్‌లో షెపర్డ్ వేసిన ఐదో బంతికి కరియాకు చిక్కి సూర్యకుమార్‌యాదవ్ 35 పరుగులవద్ద ఔట్ అయ్యాడు. 309పరుగులవద్దనే భారత్‌ఐదో వికెట్‌నష్టపోయింది. 47 ఓవర్లకు స్కోరు 310/5గా కొనసాగినా మొత్తం 50 ఓవర్లు పూర్తయ్యేవరకూ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించింది. కాగా ఈ మ్యాచ్‌లో ఇషాన్‌కిషన్ 77 పరుగులుచేసి జట్టుస్కోరును పెంచాడు. విండీస్ సిరీస్‌లో టీమిండియా ఓపెనర్ ఇషాన్‌కిషన్ హ్యాట్రిక్ అర్ధసెంచరీతోమెరిసాడు. 43 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్కు సాధించి కిషన్ ఓవరాల్‌గా 64 బంతుల్లో 77 పరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఆతని ఇన్నింగ్స్‌లో ఎనిమిదిఫోర్లు, మూడు సిక్సర్లున్నాయి. ఒకదశలో గిల్‌ను ఒక ఎండ్‌లో నిలబెట్టి వేగంగా ఆడిన ఇషాన్ సెంచరీచేస్తాడనిపించాడు. అయితే కారియా బౌలింగ్‌లో స్టంపౌట్‌గా వెనుదిరగాల్సి వచ్చింది. హ్యాట్రిక్ అర్థసెంచరీలు సాధించిన ఆరో టీమిండియా క్రికెటర్‌గా ఇషాన్‌కిషన్ నిలిచాడు. ఇక జట్టులో రవీంద్ర జడేజా ఏడు బంతుల్లో ఎనిమిది, హార్దిక్ పాండ్యా 52 బంతుల్లోనే 70 పరుగులుచేసి జట్టుకు స్కోరును ఒక్కసారిగాపెంచాడు.

# బట్టల షాపునకు కన్నం.. బంగారం దుకాణంలో చోరీ

**హైదరాబాద్ (సైబరాబాద్) ప్రతినిధి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** బట్టల దుకాణం గోడకు కన్నం వేసి అందులోంచి బంగారం దుకాణంలోకి మరో కన్నం వేసి అందినకాడికి డబ్బు నగలు దోచుకున్న ఘటన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం ఈఘటన వివరాలు ఇలావున్నాయి. చందానగర్ గాంధీ విగ్రహం వెనక ఉన్న వీధిలో పుఖ్‌రాజ్‌లాల్‌చంద్ అనే పేరుతో గత కొన్నేళ్లుగా బంగారు ఆభరణాలు, పాన్‌బ్రోకర్ దుకాణం కొనసాగుతోంది. దానిపక్కనే అప్‌డేట్స్ పేరుతో మహిళలకు చెందిన బట్టల దుకాణం కొనసాగుతోంది. అయితే ఈరెండు దుకాణాలకు మధ్య కామన్‌వాల్ ఒకటే ఉండడంతో ఈవిషయాన్ని గుర్తించిన దుండగులు సోమవారం రాత్రి సమయంలో అపార్టుమెంటు వెనకవైపు నుంచి లోపలికి ప్రవేశించారు. ముందుగా బట్టల దుకాణం గోడకు కన్నంవేసి అందులోకి ప్రవేశించారు. అనంతరం అదే దుకాణంలోంచి నగల దుకాణంలోకి మరో కన్నం వేసి ప్రవేశించారు. అందులోవున్న లాకర్‌ను తెరిచేందుకు విఫలయత్నం చేసిన దుండగులు చివరికి బయట ఉన్న కొన్ని బంగారు, వెండి ఆభరణాలను కౌంటర్‌లో ఉంచిన కొంత డబ్బును తీసుకొని పరారయ్యారు. మంగళవారం ఉదయం ఈవిషయాన్ని గుర్తించిన షాపు యజమానులు చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించారు. అయితే ఇటీవల ఆభవనానికి షార్ట్ సర్క్యూట్ కావడంతో దుకాణదారులు రాత్రి వేళల్లో సిసి కెమెరాలకు విద్యుత్తును ఆపుచేసి వెళ్తున్నారని తెలిసింది. అయితే బంగారు ఆభరణాల దుకాణంలో ఎంత చోరీ అయిన విషయం ఇంకా తెలియరాలేదని, లాకర్‌ను తెరిచేందుకు ప్రయత్నించినా అందులో కొంత సాంకేతిక లోపం ఏర్పడ్డ కారణంగా అది తెరుచుకుంటే తప్ప ఎంత బంగారం చోరీకి గురైందన్న విషయం తెలియదని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆపరేషన్ ముస్కాన్-9లో 2,617 బాలలను కాపాడిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** గత జూలై నెల ఒకటవ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల పోలీసులు చేబట్టిన ఆపరేషన్ ముస్కాన్‌లో 2617 మంది బాలలను రక్షించారు. ఇందులో 20182354 మంది బాలురు 263 మంది బాలికలు వున్నారు. వీరిలో వారి తల్లిదండ్రులకు 2230 మంది బాలలను అప్పగించారు. ఇందులో 2018 మంది బాలురు, 212 మంది బాలికలు వున్నారు. 387 మంది బాలలను రెస్క్యూ హోంకు తరలించారు. పోలీసులు రక్షించిన బాలలలో 800 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారు. వీరిలో 731 మంది బాలలు, 69 మంది బాలికలు వున్నారు. పోలీసులు రక్షించిన వారిలో 40 మంది వీధి బాలలు, 1531 మంది బాల కార్మికులు కూడా వున్నారు. ఇటుక బట్టీలలో కార్మికులుగా పనిచేస్తున్న 23 మంది బాలలు, బిక్షాటన చేస్తున్న బాలలు 109, ఇతర ప్రాంతాలలో కార్మికులుగా వున్న వారు 914 వున్నారు. దర్పన్‌లో భాగంగా 390 మంది బాలల ను ఎన్‌రోల్ చేయగా ఇందులో కొందరిని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇదే సమయంలో 2307 మంది బాలలను తప్పిపోయిన బాలలతో దర్పన్ ద్వారా పరిశీలించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా 429 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కాగా, ఈ సందర్భంగా 436 మందిని నేర గాళ్లుగా గుర్తించారు. బాల కార్మికుల గురించి ఎలాంటి సమాచారం వున్నా మహిళా భద్రతా విభాగం నంబర్ 9440700906కు ఫోన్ చేయాలని ఆ విభాగం అదనపు డిజి శిఖా గోయల్ కోరారు.

# కెసిఆర్ పాలనలో గోసపడుతోన్న తెలంగాణ

## రూ. 5,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలి

## 1.91 లక్షల ఉద్యోగాలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి

## విద్యార్థి సంఘ ఎన్నికలు నిర్వహించాలి: ఎబివిపి

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 1, ప్రభాతవార్త:** నీళ్ల నిధులు నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణా ముఖ్యమంత్రి కే సీ ఆర్ పాలనలో మోసపోయి గోసనపడుతుందని,అర కొర వసతులు అధ్వాన స్థితిలో ప్రభుత్వ పాఠశాలలు ఆగమైపోతున్నాయని,అఃల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపి) మంగళవారం పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణా విద్యార్థి కదనభేరి పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణా రాష్టంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థి నాయకులు తరలి వచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యజ్ఞవల్క్య శుక్ల మాట్లాడుతూ తెలంగాణ వస్తే కార్పొరేట్ కాలేజీలను తెలంగాణా పొలిమేర నుంచి తరిమేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు వాటికి అండగా ఉంటున్నాడన్నారు. పేపర్ లీక్‌తో నిరుద్యోగులకు రాష్టంలో తీవ్ర అన్యాయం చేసారన్నారు. అమరుల ఆశయాలకు విరుద్దంగా కేసీఆర్ పాలన సాగుతుందన్నారు. విద్యార్థులు రాష్ట్ర పొలిమేర వరకు తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ సురేష్ కమల్ మాట్లాడుతూ శ్రీకాంత్‌చారి వంటి విద్యార్థుల ఆత్మార్పణతో తెలంగాణా రాష్టం వచ్చిందన్నారు.ప్రస్తుతం సంక్షేమ హాస్టల్స్ లో పరిస్థితి ఎంతో దయనీయంగా ఉందన్నారు.ఈ పరిస్థితిని మీరైన మీ తాత కేసీఆర్‌కు చెప్పాలని హిమాన్షును కోరుతున్నానన్నారు. సంక్షేమ హాస్టళ్లకు ఇప్పటికైనా సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అప్పట్లో నిజాం ను తరిమి కొట్టినట్లు ఈ ప్రభుత్వాన్ని సమాధి చేయడానికి 33 జిల్లాల్లో ఏబీవీపీ కదులుతుందని హెచ్చరించారు.

స్టేట్ జాయింట్ సెక్రటరీ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థి సంఘటిత శక్తి చూపెట్టడానికి ఈ కదనభేరి నిర్వహించామన్నారు .తొమ్మిదేళ్లగా రాష్టంలో విద్యావ్యవస్థ నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీహరి మాట్లాడుతూ కార్పొరేట్ విధ్యాసంస్థలను తరిమి కొడతాం అన్నారు.నేషనల్ సెక్రటరీ అనితా పవార్ మాట్లాడుతూ ఇక్కడ పరేడ్ గ్రౌండ్‌లో మన అరుపు ప్రగతి భవన్ లో వారి గుండెల్లో భయం పుట్టించాలన్నారు. రాష్టంలో ఎక్కువ పాఠశాలలు ఒక్క టీచర్ తో నడుస్తున్నాయని,విద్యార్థినులకు కనీసం టాయ్‌లెట్లు లేవని ఆమె ఆవేదన వ్యక్తంచేసారు.స్టేట్‌జాయింట్ సెక్రటరీ జీవన్ మాట్లాడుతే అడుగడుగున




తెలంగాణ విద్యార్థి కదనభేరి కార్యక్రమంలో పాల్గొన్న ఎబివిపి నేతలు

సమస్యలు ఉన్నాయని చెప్పడానికి ఈ కదనభేరికి రాష్టం నలుమూలల నుంచి తరలి వచ్చిన విద్యార్థులను చూస్తే తెలుస్తుందన్నారు. సెంట్రల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీహరి మాట్లాడుతూ రాష్టం అయితే వచ్చింది కానీ విద్యార్థులకు ఉద్యోగాలు రాలేదన్నారు. ఇంకా ఈ విద్యార్థి కదన భేరిలో శివ,ప్రవీణ్‌రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ సిటీ సెక్రటరీ శ్రీకాంత్ తదితరులు ప్రసంగించారు.ఈ సందర్భంగా పోలీసులు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసారు.

# వక్ఫ్‌భూములు కబ్జా చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం: మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** వక్ఫ్‌భూములు కబ్జా చేసినట్లు ఆరోపిస్తున్నారని, నిరూపిస్తే దేనికైనా సిద్ధమని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సవాల్ విసిరారు. బిఆర్ఎస్ శాసనసభ పక్ష కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలను ఖండించారు.' కులం చూసి కాదు... ప్రజలు మా గుణం చూసి గెలిపించారు.అధిక మెజారిటీతో గెలిచిన మాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాయ మాటలతో ప్రజల ఓట్లు సంపాదించుకోలేరని, ప్రజల మన్ననలు పొందితేనే ఎన్నికల్లో గెలుస్తారని పేర్కొన్నారు., బిఆర్ఎస్ నాయకులపై మీకెందుకంత అక్కసు... రాజకీయంగా ఎదుర్కోలేకే ప్రజలను రెచ్చగొడుతున్నారు' అని శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ కింద రూ.1,737.57 కోట్ల నిధుల వ్యయం

### రాజ్యసభలో డా.లక్ష్మణ్ ప్రశ్నకు కేంద్రమంత్రి సమాధానం

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** తెలంగాణలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద 24 సెక్టార్‌లలో గత మూడు ఆర్థిక సంవత్సరాలుగా రూ.1737.57కోట్ల నిధులను ఖర్చు చేసిందని కేంద్రమంత్రి సమాధానం ఇచ్చారు. మంగళవారం రాజ్యసభలో ఎంపి డా.లక్ష్మణ్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద తెలంగాణలో వరుసగా 2019-20లో రూ.445.80కోట్లు, 2020-21లో రూ.621.71 కోట్లు, 2021-22లో రూ.670.06కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు.

## టిఎస్‌పిఎస్సీ..

# గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫైనల్ కీ విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షకు సంబంధించిన తుది కీ విడుదలైంది. జూన్ 11న రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షకు 2.32 లక్షల మందికి పైగా అభ్యర్థులు హాజరైన విషయం తెలిసిందే. మొత్తం 503 గ్రూప్1 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్ష ప్రాథమిక కీని జూన్ 28న విడదుదల చేసిన అధికారులు... జూలై 1 నుంచి 5 వరకు అభ్యంతరాలను స్వీకరించారు. దాని ఆధారంగా తాజాగా తుది కీని విడుదల చేశారు. ప్రిలిమ్స్ పరీక్ష తుది కిని వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చని ఓ ప్రకటనలో తెలిపారు.

# జెసి ప్రభాకర్‌రెడ్డిపై హైకోర్టులో తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి పిటిషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** టిడిపి నేత జేసీ ప్రభాకర్‌రెడ్డిపై తెలంగాణ హైకోర్టులో తాడిపత్రి వైఎస్సార్సీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పిటీషన్ దాఖలు చేశారు. తెలంగాణలో బిఎస్3 వాహనాలను అక్రమంగా నడుపుతున్నారని పిటీషన్‌లో పేర్కొన్నారు. ఏడాది క్రితం ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని, బిఎస్-3 వాహనాలను బిఎస్-4గా తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ప్రభాకర్‌రెడ్డి వాహనాలను జప్తు చేసి సిబిఐ దర్యాప్తు చేయించాలని పెద్దారెడ్డి పిటీషన్‌లో కోరారు. పెద్దారెడ్డి పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు... కౌంటర్ దాఖలు చేయాలని రవాణా,హోం శాఖ ముఖ్య కార్యదర్శులు,డిజిపి,రవాణా శాఖ కమిషనర్,జేసీ ప్రభాకర్‌రెడ్డికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ సెప్టెంబర్ 12కి వాయిదా వేసింది.

# జుబ్లీహిల్స్ నియోజవకర్గంలోని బోగస్ ఓట్లను తొలగించాలి

### హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతంరావు

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** జుబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఉన్న బోగస్ ఓట్లను వెంటనే తొలగించాలని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతంరావు చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌ను కోరారు. మంగళవారం బూర్గుల రామకృష్ణారావు భవన్‌లో ఎన్నికల కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం గౌతంరావు మాట్లాడుతూ ఎన్నికల కమిషనే స్వయంగా బోగస్ ఓట్లను గుర్తించి తొలగించాల్సి పోయి బిజెపి నేతలు బోగస్ ఓట్లను గుర్తించాల్సి వస్తుందన్నారు.

# ఓట్ల కోసమే మెట్రో పొడిగింపు

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** హైదరాబాద్ ప్రజల ఓట్ల కోసమే తెలంగాణ ముఖ్యమంత్రి మెట్రో పొడగింపు ప్రకటన చేశారని, అదేవిధంగా, ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకుంటూ కొందరు అధికారులు ముఖ్యంగా మెట్రో ఎండి ఎన్వీఎస్ రెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తగా వ్యవహరిస్తుండని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ హైదరాబాద్‌కు మెట్రోను తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని గుర్తుచేశారు. వైఎస్ కాలంలోనే 70శాతం పనులు పూర్తి అయినవి బిఆర్ఎస్ పాంప్లెంట్‌ను ఎన్వీఎస్‌రెడ్డి చదువుతున్నారని దుయ్యబట్టారున మూడుఫేజుల్లో మెట్రోను నిర్మిస్తామని చెప్పే రెడ్డి గారు ఎక్కడ నుంచచి నిధులు తెస్తారో వివరించడంలేదని విమర్శలు చేశారు.


# మృణాల్ ఠాకూర్ బర్త్‌డే స్పెషల్..
# 'హాయ్ నాన్న' విషెస్

నాచురల్ స్టార్ నాని, నూతన దర్శకుడు శౌర్యున్ దర్శకత్వంలో చేస్తున్న కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'.. ఈచిత్రం గ్లింప్స్‌కు అన్నివర్గాల నుంచి విశేష స్పందన లభించింది.. టీజర్ చివరల్లో మృణాల్ ఠాకూర్ నానిని హాయ్ నాన్న అని పిలవటం క్యూరియాసిటీని పెంచింది.. గ్లింప్స్ సీక్వెన్స్ చూడటానికి అందంగా ఉండటంతోపాటు సినిమాలో వారి రిలేషన్ గురించి మరింత తెలుసుకోవాలనే ఆసక్తిని రేకెత్తించింది. తాజా మృణాల్ ఠాకూర్ పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు చెబుతూ, మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. ఇందులో ఆమె ఆకర్షణీయంగా చిరునవ్వుతో కన్పించగా, నాని బ్యాగ్రౌండ్‌లో కన్పించారు.. చెవి




పోగులు, ముక్కుపుడక ధరించింది మోడల్‌లుక్‌లో మృణాల్ ఆకట్టుకుంది.. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి , డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈపాన్‌ఇండియా ఎంటర్‌టైనర్‌కి ప్రతిభావంతులైన సాంకేతిక వర్గం పనిచేస్తోంది.. హీషమ్ అబ్దుల్ సంగీతం అందిస్తున్నారు.. సతీష్ ఈవివి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. 'హాయ్ నాన్న' చిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'టైగర్ నాగేశ్వరరావు'.. అనుకున్న సమయానికే...



పాన్‌ఇండియా స్థాయిలో బ్లాక్‌బస్టర్లను అందించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ ..దేశవ్యాప్తంగా పేరున్న మాస్ మహారాజా రవితేజ, టైటిల్ రోల్‌లో మరో పాన్‌ఇండియా ప్రాజెక్టు 'టైగర్ నాగేశ్వరరావు'తో వస్తోంది.. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్న ఈచిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని దసరా కానుకగా అక్టోబర్ 20న విడుదల చేయటానికి ప్లాన్‌చేశారు. అయి తే సినిమా ఆలస్యమయ్యే అవకాశం ఉందనే ఊహాగానాలు విన్పిస్తున్న నేపథ్యంలో టైగర్ నాగేశ్వ రరావు విడుదలలోఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేస్తూ మేకర్స్ ఓ ప్రకటన చేశారు.. ఈచిత్రం అక్టోబర్ 20న విడుదల కావటం లేదని కొన్ని శక్తులు రూమర్స్‌ను వ్యాప్తి చేస్తున్నాయని, ఎందుకంటే మా చిత్రం ప్రేక్షకుల నుంచి గొప్ప ఆసక్తిని సంపాదించిందని అన్నారు. థియేట్రికల్ ఎకో సిస్టమ్‌లోని వివిధ స్టేక్ హోల్డర్స్ నుంచి మొదటి ప్రాధాన్య పొందిందన్నారు. ఎలాంటి వదంతులను నమ్మవద్దని, అత్యుత్తమ సినిమా అందించటానికి మేం కృషిచేస్తున్నామని తెలిపారు. అక్టోబర్ 20 నుంచి బాక్సాఫీసు వద్ద టైగర్ వేట ప్రారంభం అవుతుందన్నారు. త్వరలో టీజర్ విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. మయాంక్ సంఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రవితేజకు జోడీగా నుపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

# ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్...



ఉస్తాద్ రామ్ పోతినేని , సంచలన దర్శకుడు పూరిజగన్నాథ్ క్రేజీ ఇండియన్‌ప్రాజెక్టు 'డబుల్ ఇస్మార్ట్' ప్యాక్డ్ ఫస్ట్ షెడ్యూల్‌ను ముంబైలో విజయవంతంగా పూర్తిచేసుకుంది.. టీం త్వరలో మరో క్రేజీ షూట్‌ను ప్రారంభించనుంది.. రామ్‌తోపాటు పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ కూడ తొలి షెడ్యూల్‌లో పాల్గొన్నారు.. ఇటీవల ఆయన పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్‌లుక్ మంచి స్పందన వచ్చింది. 'మా ఫస్ట్ యాక్షన్ ప్యాక్డ్ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది.. మరియు ఇపుడు మరోక్రేజీ షూటింగ్ కోసం భారతదేశం నుంచి బయలు దేరటానికి సమయం ఆసన్నమైంది.' డబుల్ ఇస్మార్ట్ థియేటర్లలో వచ్చేఏడాది 2024 మార్చి 8న ' అంటూ చార్మీ ట్వీట్ చేశారు.. రామ్‌తోపాటు ఆమె సెల్ఫీని కూడ షేర్ చేశాడు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మికౌర్ నిర్మిస్తున్నారు. విషురెడ్డి సిఇఒగా వ్యవహరిస్తున్నారు. వచ్చేఏడాది మార్చి 8న మహా శివరాత్రికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం విడుదల కానుంది.




# భారీ సెట్‌లో పాట చిత్రీకరణ

నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడిల క్రేజీ ప్రాజెక్టు 'భగవంత్ కేసరి'.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది విడులయ్యే భారీ అంచనాల సినిమాల్లో ఇదొకటి.. ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్ ఆర్‌ఎఫ్‌సిలో వేసిన భారీ సెంట్‌లో జరుగుతోంది.. బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, శ్రీలీల ప్రధాన తారాగణంపై ఓ పాటను చిత్రీకరిస్తున్నారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ప్రధాన తారాగణం అంతా కన్పించబోయే ఈ పాటను బిగ్‌స్క్రీన్స్‌పై చూడటం కనులపండువగా ఉంటుంది.. ఈచిత్రం యూనిక్ కాన్సెప్ట్‌తో హై యాక్షన్‌గా ఉంటుంది. బాలకృష్ణను మునుపెన్నడూ చూడని క్యారెక్టర్‌లో అనిల్ రావిపూడి ప్రజెంట్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. బాలకృష్ణ పవర్‌ఫుల్ ప్రజన్స్, తెలంగాణ యాసలో డైలాగులు చెప్పటం ఎంతగానో అలరించింది.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈసినిమాతో టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. ఇందులో ఆయన విలన్‌గా నటిస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు. దసరా కానుకగా అక్టోబరన 19న ఈచిత్రం విడుదల కానుంది.

# 'దయా' అందరినీ థ్రిల్‌కు గురిచేస్తుంది: రమ్య నంబీషన్

జేడీ చక్రవర్తి, ఈషారెబ్బా, నంబీషన్ రమ్య, కమల్ కామరాజ్ వంటి వారు ముఖ్యపాత్రల్లో నటించిన 'దయా' ఆగస్టు 4న డిస్నీహాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.. శ్రీకాంత్ మొహతా, మహేంద్రసోని నిర్మిస్తున్నారు. ఈవెబ్‌సిరీస్‌ను పవన్ సాదినేని తెరకెక్కించారు. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో ప్రమోషన్స్‌లో భాగంగా హీరోయిన్ రమ్య నంబీషన్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..ఆమె మాటల్లోనే.. నా పేరు రమ్మ నంబీషన్.. నేను ఎక్కువగా తమిళ, మలయాళ చిత్రాలు చేశాను.. దయా..తో తెలుగులోకి వస్తున్నాను.. ఇందులో నేను కవిత అనే జర్నలిస్టు పాత్రలో నటించాను. నేను ఏపాత్రకు కనెక్ట్ అయితే ఆ సినిమా చేస్తాను.. పవన్‌గారు నాకు ఈ కథను చెప్పినపుడు షాక్ అయ్యాను. తెలుగు పరిశ్రమ నుంచి ఒక ఆఫర్ వస్తుందని నేను అనుకోలేదు.. ఈ ప్రాజెక్టులో ప్రతి క్యారెక్టర్‌కు ఇంపార్టెన్స్ ఉంటుంది.. చివరి వరకు బిగిపట్టుకుని చూసేలా ఉంటుంది.. తెలుగులో సారాయి వీర్రాజు అని ఓ సినిమాను చేశాను. కానీ నాకు నచ్చే పాత్రలు రాకపోవటంతో ఇక్కడ సినిమాలు చేయలేదు.. తమిళ, మలయాళంలో సినిమాలు చేశాను. అయితే ఇపుడు దయా వెబ్ సిరీస్ ఏడు భాషల్లో రిలీజ్ అవుతోంది. ఇపుడు అందరూ కూడ పాన్ ఇండియన్ యాక్టర్స్ అయ్యారు. జేడీ



చక్రవర్తిగారి పక్కన ఉంటేనే ఎనర్జీ వస్తుంది. ఆయనతో నాకు ఎక్కువ సీన్లు ఉండవు.. మళ్లీ తనతో కలిసి నటించాలని ఉంది.. ఆయనతో పనిచేయటం ఆనందంగా ఉంది.. నాకు తెలుగులో నాని అంటే ఇష్టం. బెంగాలీలో వచ్చిన థక్డీర్‌కు రీమేక్ అయినా కూడచాలా కొత్తగా ఉంటుంది.. అందులోని సారాన్ని మాత్రమే తీసుకుని పవన్ ఈ స్క్రిప్టును కొత్తగా మలిచారు. ఇషారెబ్బా, విష్ణుప్రియ, నాకు ఇలా అందరికీ మంచి ప్రాధాన్యం ఉన్న పాత్రలు లభించాయి.. పవన్‌గారు మహిళలకు మంచి పాత్రలు ఇచ్చారు. ప్రతి క్యారెక్టర్‌కు వైవిధ్యం ఉంటుంది. ఇందులో నా కవిత పాత్ర అద్భుతంగా ఉంటుంది..ఓ లేడీ జర్నలిస్టుకు ఎలాంటి పరిస్థితులుఎదురవుతాయి అనేది చక్కగా చూపించారు. ఈచిత్రం అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది. ఓటిటి ప్లాట్‌ఫామ్ రావటంతో చాలా మందికి మంచి అవకాశాలు పెరిగాయి.. నిజంగా ఓటిటి అనేది గొప్ప పరిణామం.. అందరికీ కొత్త అవకాశాలు వస్తున్నాయి..సరిహద్దులు చెరిగిపోతున్నాయి. భరద్వాజ్ ఇచ్చిన ఆర్ఆర్ అద్భుతంగా ఉంటుంది.. పాటలు బాగుంటాయి.. దియా..ను కచ్చితంగా థ్రిల్ అవుతారు.. 'పుష్ప' చిత్రం కోసం మలయాళంలో.. 'ఊ..అంటావా??' అనే పాటను పాడాను. అంత పెద్దహిట్ అవుతుందని అనుకోలేదు.. అదంతా దేవిశ్రీ ప్రసాద్ వల్లే జరిగింది. 'డియర్ కామ్రేడ్' చిత్రంలోనూ మలయాళీ వెర్షన్‌కు ఓ పాట పాడాను.

# 'సగిలేటి కథ' ట్రైలర్‌రిలీజ్



హీరో నవదీప్ సి–స్పేస్ సమర్పణలో, రవి మహాదాస్యం,విషిక లక్ష్మణ్ జంటగా నటిస్తున్న చిత్రం 'సగిలేటి కథ'. రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈచిత్రానికి రాజశేఖర్ సుద్మూన్ రచన, ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని అకోక్ ఆర్ట్స్, షేడ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో దేవీ ప్రసాద్ బలివాడ, అశోక్ మిట్టపల్లి సంయుక్తంగా కలిసి నిర్మిస్తున్నాను. ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా సమర్పకుడు, హీరో నవదీప్ సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో హీరో సోహెల్, ప్రొడ్యూర్ జి. సుమంత్ నాయుడు పాల్గొన్నారు. ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ వీడియో క్లిప్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. కోడి అహంకారంతో కూడిన ఫన్నీ స్కిట్‌తో ఈవెంట్ ప్రారంభమైంది.. ఈచిత్రం రుచికరమైన చికెన్ తినటానికి తహ తహలాడే ఒక పాత్ర దురాశ చుట్టూ తిరిగే కథ.. మూవీ ఇంత కంటే రంజింపజేసేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు. సెప్టెంబర్‌లో ఈచిత్రం ప్రేక్షకుల ముం దుకు రాబోతోంది.. కార్యక్రమంలో సోహెల్, నిర్మాత దేవీ ప్రసాద్, నిర్మాత అశోక్ మిట్టపల్లి, సురేష్ కొండేటి, దర్శకుడు రాజశేఖర్, హీరో రవి మహాదాస్యం, హీరోయిన్ విశిక లక్ష్మణ్ సమర్పకుడు నవదీప్ తదితరులు మాట్లాడారు.

# 'దిల్ సే' ప్రీరిలీజ్ ఈవెంట్

శ్రీ చైతన్య క్రియేషన్స్, శ్రీరామ్ క్రియేషన్‌న బ్యానర్‌పై అభినవ్ మదిశెట్టి, స్నేహసింగ్ హీరోహీరోయిన్లుగా ముకల్ వీరేంద్ర, రవికుమార్ సబ్బాని స్వీయ దర్శకత్వంలో వస్తున్న సినిమా దిల్‌సే.. ట్రాయింగిల్ లవ్‌స్టోరీతో వస్తున్న ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని ఆగస్టు 4న థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. యూనిట్ సభ్యులతోపాటు తెలంగాణ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కుమారుడు పి.కౌశిక్ రెడ్డి, నిర్మాత బెక్కం వేణుగోపాల్ పాల్గొన్నారు. కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం టీజర్,సాంగ్స్ ట్రైలర్‌ను చూశామని, మేకింగ్ బాగుందన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నామని, ఈచిత్రానికి నూతన సంగీత దర్శకుడు శ్రీకర్ సంగీతం అందిస్తున్నారు..



# 'జవాన్' నుంచి 'దుమ్మే దులిపేలా..'

ఎంటైర్ ఇండియా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'జవాన్'.. షారూక్‌ఖాన్ హీరోగా నటిస్తున్న ఈభారీ బడ్జెట్ మూవీపై ఇప్పటికే అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.. తాజాగా ఈ అంచనాలను నెక్ట్స్‌లెవల్‌కు పెంచుతూ 'దుమ్మే ..దులిపేలా' సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. రోమాలు నిక్కబొడుచుకునేలా ఆకట్టుకున్న యాక్షన్ సన్నివేశాల తర్వాత జవాన్ నుంచి అద్భుతమైన డాన్సింగ్ సాంగ్ రిలీజ్ అయ్యింది.. అనిరుధ్ సంగీతం ఆకట్టుకుంది.. సాంగ్‌ను తెరకెక్కించిన తీరు, అందులోని మూమెంట్స్ చూస్తుంటే ఈ పాట ఓ వేడుకలా అన్పిస్తోంది.. శోభి నేతృత్వంలో



కొరియోగ్రఫీ అదిరిపోయింది.. ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. ఈ పాటను అయిదు రోజులపాటు చిత్రీకరించారు. ఇందులో వెయ్యికిపైగా లేడీ డాన్సర్లు పాల్గొన్నారు. బీట్ పరంగా, విజువల్‌గా ఇండియా అంతటినీ ఈ పాట ఆకట్టుకుంటోంది. ఈచిత్రాన్ని రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అట్లీ దర్శకత్వంలోగౌరీ ఖాన్ నిర్మిస్తున్నారు. గౌరవ్ వర్మ ఈచిత్రానికి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సెప్టెంబర్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'ఎల్‌జిఎం'

కుటుంబంలోని మనుషులు అందరూ ఒకేలా ఉండాలనేం లేదు.. ఒక్కొక్కరి మనస్తత్వం ఒక్కోలా ఉంటుంది. దీని వల్ల మనస్పర్ధలు వస్తుంటాయి, పోతుంటాయి.. కానీ బంధాలు, బంధుత్వాలను మనం విడిచి పెట్టలేం.. ముఖ్యంగా కొత్తగా పెళ్లిచేసుకునే అమ్మాయి, అబ్బాయిలకు మనసులో తెలియని భయాలు ఎన్నో ఉంటాయి.. మరీ ముఖ్యంగా అత్త కోడళ్ల మధ్య ఉండే రిలేషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే..వైవిధ్యమైన పాయింట్‌తో తెరకెక్కిన ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఎల్‌జిఎం.. ఆగస్టు 4న ఈచిత్రాన్ని తెలుగు రాష్టాల్లో జెపిఆర్‌ఫిల్మ్స్, త్రిపుర ప్రొడక్షన్స్ బ్యానర్లు భారీ



స్థాయిలో విడుదల చేస్తున్నాయి.. ప్రధాన పాత్రల్లో హరీష్ కళ్యాణ్, ఇవానా, నదియాలే ఈసినిమాకు ప్రధాన బలం... పెళ్లికి ముందే కాబోయే అత్తను కండీషన్స్ పెట్టిన గడసరి కోడలిగా ఇవానా కన్పిస్తుంది.. ఈచిత్రానికి రమేష్ తమిళ్ మణి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇండియన్ లెజెండ్ క్రికెటర్ ధోనీ ఎల్‌జీఎంతో చిత్ర నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు. ఈసినిమాను ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై సాక్షిధోని, వికాస్ హస్జా నిర్మిస్తున్నారు. ఆగస్టు 4న ఈచిత్రం రిలీజ్ కాబోతోంది.

# 'ప్రియమైన ప్రియ' రిలీజ్‌కు రెడీ

గోల్డెన్ గ్లోరి బ్యానర్‌పై అశోక్‌కుమార్, లీపా ఎక్లెయిర్స్ హీరోహీరోయిన్లుగా ఏజె సుజిత్ దర్శకత్వం వహించిన సస్పెన్స్‌థ్రిల్లర్ మూవీ 'ప్రియమైన ప్రేమ'. ఏజె సుజిత్, ఎ.బాబు నిర్మించిన ఈచిత్రం ఆగస్టు 4న మన స్క్రీన్ మ్యాక్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా థియేటర్లలో విడుదల కానుంది.. తమిళ్‌లో ప్రియముడన్ ప్రియ, తెలుగులో ప్రియమైన ప్రియగా రూపొందుతున్న ఈచిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు దేవా కుమారుడు శ్రీకాంత్ దేవా సంగీతం అందించారు. ఇది ఆయనకు 100వ చిత్రం కావటం విశేషం.. సిహెచ్ సీతారామ్ యాదవ్ నిర్మాణ నిర్వ హణలో రూపొందిన ఈ మూవీకి సెన్సార్ యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. దర్శకుడు సుజిత్ మాట్లాడుతూ, సస్పెన్స్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందించిన ప్రియమైన ప్రియ చిత్రాన్ని ఆగస్టు 4న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. సినిమా నిర్మాణంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా రూపొందించిన ఈ మూవీని తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.




# 'వచ్చినవాడు గౌతమ్' టైటిల్ ఫిక్స్

యూనిక్ థ్రిల్లర్ 'హిడింబ'తో తన అద్భుతమైన యాక్షన్ ప్యాక్డ్ నటనతో అందరినీ సర్‌ప్రైజ్ ఏసిన టాలెంటెడ్ హీరో అశ్విన్ బాబు ఇపుడు మరో ఎక్సయిటింగ్ చిత్రానికి సిద్ధమవుతున్నారు.. అశ్విన్‌బాబు 8వ చిత్రం 'ఎబిబి8' మామిడాల, ఎంఆర్ కృష్ణ దర్శకత్వంలో తాజాగా అనౌన్స్‌చేశారు.. షణ్ముఖ పిక్చర్స్‌పై ఆలూరి సురేష్ నిర్మిస్తున్న ఈచిత్రాన్ని ఆలూరి హర్షవర్ధన్ చౌదరి సమర్పిస్తున్నారు.. అశ్విన్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఈచిత్రానికి 'వచ్చినవాడు గౌతమ్' అనే టైటిల్‌ను అనౌన్స్ చేశారు. మెడికో థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందనుంది.. ఆసక్తికరమైన టైటిల్ పోస్టర్ స్తెతస్కోప్ పట్టుకున్న హీరో చేతిని చూపి స్తోంది. అతని ముఖాన్ని చేయి కవర్ చేస్తోంది. చేతి నుంచి రక్తం కారుతుండటం గమనించ వచ్చు.. ఈచిత్రం కోసం అశ్విన్‌బాబు మేకోవర్ అయ్యారు. గౌరహరి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో హీరోయిన్, ఇతర వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.



# డబుల్‌చిన్‌ను తగ్గించుకోవాలంటే..



అందం విషయంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. కొన్ని చిన్న చిన్న సమస్యలు ముఖ వర్ఛస్సును దెబ్బతీస్తుంటాయి. డబుల్ చిన్ కూడా అలాంటిదే. గడ్డం దగ్గర అదనపు లేయర్‌లా కనిపించే ఈ సమస్యతో నలుగురిలోకి వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతుంటారు అమ్మాయిలు. అయితే కొన్ని ఇంటి చిట్కాల ద్వారా డబుల్‌చిన్‌ను సులభంగా తగ్గించు కోవచ్చంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాంరండి..

**ఎందుకిలా?**

డబుల్ చిన్ రావడానికి ముఖ్యంగా 3 కారణలున్నాయని చెబుతున్నారు నిపుణులు.

- అధిక బరువు-ఒకేసారి బరువు పెరగడం లేదా తగ్గడం వల్ల ఈ సమస్య వస్తుంది. బరువు పెరిగినప్పుడు గడ్డం దగ్గర కొవ్వులు పేరుకుపోవడం, తగ్గినప్పుడు అక్కడి చర్మం వదులుగా మారడమే ఇందుకు కారణం.
- వంశపారంపర్యంగా - డబుల్ చిన్ రావడానికి జన్యుపరమైన కారణాలూ ఉన్నాయంటున్నారు నిపుణులు.
- వయసు పైబడడం-వయసు పెరుగుతున్న కొద్దీ ముఖ కండరాలు దృఢత్వాన్ని కోల్పోవడం, తద్వారా గడ్డం కింద కొవ్వు పేరుకుపోవడం, అక్కడి చర్మం వదులవడం వల్ల కూడా డబుల్ చిన్ వస్తుందట.



**ఇలా తగ్గించుకోవచ్చు.....**

**బాగా నమలండి... !** ... డబుల్ చిన్ సమస్యతో బాధపడే వారు ఆహారాన్ని బాగా నమిలి మింగాలి. ఇలా చేయడం వల్ల ముఖ కండరాలకు వ్యాయామం అంది పటిష్టంగా తయారవుతాయి. దీనివల్ల అదనపు కొవ్వులు పేరుకుపోకుండా చక్కటి ముఖ వర్ఛస్సును సొంతం చేసుకోవచ్చు. అలాగే మార్కెట్లో లభించే షుగర్ ఫ్రీ చూయింగ్ గమ్స్ నమలడం కూడా మంచిదే. తద్వారా దవడల దగ్గర పేరుకున్న కొవ్వు సులభంగా కరుగుతుంది.

**తెల్లసొనతో...** రెండు గుడ్లలోని తెల్లసొన ఒక టేబుల్‌స్పూన్ పాలు, కొద్దిగా తేనె-నిమ్మరసం.. ఇవన్నీ బాగా కలిపి ఈ మిశ్రమాన్ని డబుల్ చిన్ ఉన్న చోట ప్యాక్‌లా అప్లై చేసుకోవాలి. అలా 30 నిమిషాలు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చని నీటితో కిగేసుకోవాలి. తెల్లసొన చర్మాన్ని బిగుతుగా



మారుస్తుంది. ఇలా తరచూ చేయడం వల్ల డబుల్ చిన్ క్రమంగా తగ్గుముఖం పడుతుంది. గుడ్డు వాసన నచ్చని వారు ఈ మిశ్రమంలో కొన్ని చుక్కల ఏదైనా ఎసెన్షియల్ ఆయిల్ కూడా వేసుకోవచ్చు.

**గ్రీన్ టీ....** గ్రీన్ టీ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తుంది. చెడు కొవ్వును కరిగిస్తుంది. కాబట్టి కాఫీ, టీలకు బదులుగా గ్రీన్ టీని డైట్‌లో చేర్చుకుంటే డబుల్ చిన్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

**విటమిన్ 'ఇ'.....** మనం రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్ 'ఇ' ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. బ్రౌన్ రైస్, ఆకుకూరలు, పాల ఉత్పత్తులు, స్వీట్ కార్న్, యాపిల్, సోయా బీన్స్, పప్పు దినుసులు.. ఇలాంటి వాటిల్లో విటమిన్ 'ఇ' ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి వీటిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

**నీళ్లు ఎక్కువగా...** రోజుకు కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగడం వల్ల శరీరంలో ఉండేకొవ్వుతో పాటు దవడ, గడ్డం కింద పేరుకున్న అనవసరం కొవ్వులు కూడా కరిగిపోతాయి. అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లను కూడా ఆహారంలో చేర్చుకోవాలి.

**ఈ వ్యాయామాలతో....** ఎక్కువగా నవ్వడం, మాట్లాడటం వల్ల కూడా ముఖ కండరాలకు చక్కని వ్యాయామం అందుతుంది. తద్వారా డబుల్ చిన్ సమస్యను తగ్గించుకోవచ్చు.


- మెడ గుండ్రంగా, నెమ్మదిగా కొద్ది సమయం పాటు తిప్పం, పైకి-కిందకు కదిలించడం.. మొదలైన చిన్న చిన్న వ్యాయామాల ద్వారా కూడా ఫలితం ఉంటుంది.
- అలాగే క్యాలరీలు, కొవ్వులు లేని ఆహార పదార్థాల్ని మెనూలో చేర్చుకోవాలి. ❑

# ముంబయిని రంగులతో తీర్చిదిద్దుతోంది..



**ముంబయి అంటే మెరిసే మేడలేకాదు.. మురికివాడలూ కనిపిస్తాయి. వాటిని రంగులతో తీర్చిదిద్దుతోంది సంగీత. అవే కాదు.. నగరగోడలు, రద్దీ ప్రదేశాలన్నీ ఆమె చిత్రాలతో నిండిపోతున్నాయి. దేశంలో జి20 సదస్సు జరగనున్న సందర్భంగా ముంబయి కార్పొరేషన్ ఈ పనిని ఆమెకు అప్పగించింది. ఇంతకీ ఎవరీమె?**

సవాళ్లను స్వీకరించడమంటే సంగీతా బబానీకి చాలా ఇష్టం. బాంద్రా అండర్‌పాస్ గోడలపై 15 అడుగుల మ్యూరల్‌ని అయిదు రోజుల్లో పూర్తిచేయడం, మిలాన్ సబ్‌వే ఫ్లైఓవర్‌పై చారిత్రక కట్టడాలు. ఇవన్నీ ఆమెలో పోటీతత్వానికి చిహ్నాలే ఇవేకాదు.. దీనిపైనా చిత్రాలు గీయొచ్చా అని ఆశ్చర్యపోయేలా చేసిన సందర్భాలెన్నో. స్కై, స్క్రేపర్స్, కార్లు, వాహనాలు.. ఇలా ఎన్నో ఆమె కాన్వాసులుగా మారాయి. సంగీత పుట్టి పెరిగిందంతా స్పెయిన్‌లో పెళ్లయ్యాక ముంబయిలో స్థిరపడ్డారు. చిన్నతనం నుంచీ బొమ్మలు గీయడం, ఆకృతుల తయారీపై ఆసక్తి, దానిలోనే డిగ్రీ పట్టా అందుకొని ఆర్టిస్ట్‌గా కొనసాగుతున్నారు. తన చిత్రాలు, ఆకృతులతో ఎగ్జిబిషన్లు నిర్వహి స్తుంటారు. 2016లో పిరమల్ గ్రూప్ కోసం 18 అడుగులు ఎత్తులో పల్లాడియం మాల్‌లో వృథా వస్తువులు, బాటిల్ మూతలు టైప్‌రైటర్ మొదలైన వాటితో ఓ ఆకృతిని తయారుచేసి అందరి దృష్టి ఆకర్షించారు. తర్వాత అలాంటి ఎన్నో అవకాశాలు అందుకున్నారు ఆమె టాటా సహా ఎన్నోకార్ల కంపెనీలతోనూ పనిచేశారు. టాటా తమ నానోకారు ప్రచారంలో భాగంగా కెమెరా ముందు ధైర్యంగా పెయింట్ చేయగల ఆర్టిస్ట్ కోసం చూసింది. అప్పుడు సంగీత ముందుకొచ్చారు. అలా 2012లో తొలిసారి నానో కారుపై చిత్రాలు వేసినామె తర్వాత బిఎండబ్ల్యూ , జీప్, బెంజ్, ఆడి వంటివాటిపైనా తన ప్రతిభను ప్రదర్శించి ఎన్నో పురస్కారాలూ అందుకున్నారు. ఆర్ట్ గొప్పదనాన్ని వివరించేలా 'అల్బాజ్ పేరుతో లఘుచిత్రాన్ని రచించి, తీసినామె ఆర్ట్‌తో సోలో షోలనూ నిర్వహించారు. దాత కూడా. క్యాన్సర్ రిసెర్చ్‌కోసం నిధుల సమీకరణ కార్యక్రమాలను నిర్వహిస్తుం టారు. ఇవే ఆమెను ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ దృష్టిలో పడేలా చేశాయి. రూ.100 కోట్ల బ్యూటిపై ముంబయి ప్రాజెక్టులో భాగస్వామిని చేసింది.



నిజానికి గతంలోనూ సంగీత ఈ సంస్థతో కలిసి పనిచేశారు. ప్రతి ప్రాజెక్టుకీ ఓ పేరు పెడతా. దానివెనుక అర్థమూ ఉండేలా చూసుకుంటాననే సంగీత ముంబయి బాంద్రాలోని రద్దీ ప్రదేశాలు, అండర్‌పాస్‌లు, ఎక్స్‌ప్రెస్ హైవేలన్నింటినీ భిన్న చిత్రాలతో నింపేస్తున్నారు. ముంబయి ల్యాండ్ మార్క్స్ పేరుతో.. మిలాన్ ఫ్లైఓవర్‌కి



గేట్‌వే ఆఫ్ ఇండియా, తాజ్‌మహల్ హోటల్, వాంఖడే స్టేడియం వంటి చిత్రాలు వేస్తానంటే నా భర్తతో సహా అందరూ చాలా కష్టం అన్నవారే. నాకేమో చేయలేవు అనగానే పట్టుదల వచ్చేస్తుంది. అందుకే 15 రోజులు గడువు పెట్టుకొని మరీ పూర్తిచేశాననే సంగీత గత ఏడాది నుంచి ఈ పనిలో ఉన్నారు. 38 డిగ్రీల వేడి, తాజా వర్షాల్లోనూ పనిచేస్తూ శెభాష్ అనిపించుకుంటున్నారు. ❑

# చినుకు పడినా చెదరకుండా..

**ఎంత చక్కగా మేకప్ వేసుకుంటే ఏం లాభం. చినుకులకుకరిగి పోవాల్సిందేగా! ఈ చిట్కాలు పాటిస్తే.. తాజాగా ఉండే మేకప్‌ని సొంతం చేసుకోవచ్చు.**



- మేకప్‌కు ముందు మ్యాటీ ప్రైమర్ రాయండి. ఇది చర్మాన్ని మేకప్‌కి అనువుగా మారుస్తుంది. అదనపు నూనెలుత్పత్తిని అడ్డుకుని, జిడ్డు రాకుండా చేస్తుంది. ఎక్కువ సేపు తాజాగానూ ఉంచుతుంది.
- లైట్ వెయిట్, వాటర్‌ప్రూఫ్ ఫౌండేషన్‌ని ఈ కాలంలో ఎంచుకోవాలి. ఇది మేకప్‌ని కరిగిపోకుండా చేస్తుంది.
- వీలైనంతవరకూ తక్కువ మేకప్ వేసుకోవడం మేలు. అయితే, ఆ భావన రాకుండా ఉండేందుకు కళ్లు, పెదాలను హైలైట్ చేయడం మంచిది. వాటర్ రెసిస్టెంట్ ఐషాడో, ఐలైనర్, మస్కారాలు మీ కళ్లను అందంగా కనిపించేలా చేస్తాయి. పాడవకుండానూ ఉంచుతాయి.
- ఈ కాలంలో పెదాలకు బోల్డ్ షేడ్స్ బాగుంటాయి. మరీ కాంతిమంతంగా కనిపిస్తాయనుకుంటే సెమీ మ్యాటీ లిప్‌స్టిక్‌లను వాడండి. వర్షపు చినుకులకు పాడవకుండా స్మడ్జ్ ప్రూఫ్ రకాల్ని ఎంచుకోవాలి.
- ఈ కాలంతో తేమ ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మంపై ఉన్న నూనె మెరిసేలా చేస్తుంది. దీన్ని అడ్డుకోవడా నికి టాల్కం పౌడర్ వాడితే సరిపోతుంది. చివరగా మేకప్ ఎక్కువ సేపు తాజాగా ఉండేందుకు సెట్టింగ్ స్ప్రే చల్లండి. అలాగే జిడ్డుగా ఉన్నప్పుడు బ్లాటింగ్ పేపర్‌తో అద్దుకుంటే చాలు. ❑

# చేతుల అందానికి జాగ్రత్తలు



- ఒక స్పూన్ రోజ్‌వాటర్‌లో రెండుచుక్కలు గ్లిజరిన్ కలిపి స్నానం చేసిన తర్వాత చేతులకు మర్దన చేసుకుంటే నలుపుపోయి నున్నగా, తెల్లగా ఉంటాయి.
- పెదాలు పగిలి నల్లగా వుంటే ఒక చుక్క గ్లిజరిన్ వేలుమీద వేసుకొని పూసారంటే (పెదాలమీద) పగుళ్లుపోయి గులాబీలాగా ఉంటుంది.
- గులాబీరేకుల రసాన్ని ముక్కుల్లో పిండినచో తల నొప్పి తగ్గుతుంది.
- రాత్రినిద్రపోయేటప్పుడు ఒక పువ్వురేకులను తింటే మోషన్ ఫ్రీగా అవుతుంది. శరీరానికి కండరాలకు శక్తిని కలగజేస్తుంది.
- నేలమీదగానీ, ఇంకెక్కడైనాకాని నూనె ఒలికితే చేతులు జిడ్డులు జిడ్డులుగా ఉండకుండా ఉండాలంటే, ఆ నె ఒలికినచోట టేబుల్‌సాల్టును చల్లండి. పది, పదిహేను నిమి షాలు పాటుంచి, తర్వాత తుడిస్తే నూనె మరకలు కన్పించవు.
- మీ బంగారునగలు క్లీన్ చేయాలంటే, ఒక స్టీలు గిన్నెలో ఒక చిటికెడు పసుపు, కొద్దిగా బ్లూ డిటర్జెంట్ పౌడర్ సరిపడ నీరు పోసి దానిలో నగలు వేసి, బాయిల్ అయ్యాక టూత్‌బ్రష్‌తో బ్రష్‌చేస్తే కొత్త వాటిలా తళతళలాడ్తాయి.
- కరేపాకు నిల్వ ఉండాంటే ఒక సీసాలో వేసి మూతపెట్టే ఉంటుంది. ❑

**చెలి చిట్కా**

పంచ దార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి .

# మీ మీద బెంగ పెట్టుకున్నారేమో !

**పిల్లల్ని పెంచడం అంటే మాటలేం కాదు. ఒకప్పటిలా ఇంటిల్లిపాదీ.. వారిని గమనిస్తూ.. మంచి చెడులు చెప్పే రోజులు కావివి. దాంతో ఆ పసి మనసులు తల్లి దండ్రుల చూపు తమవైపు తిప్పుకోవాలని రకరకాల ప్రయ త్నాలు చేస్తుం టారు. దాన్ని గుర్తించి సరిదిద్దకపోతే వారిలో ఆత్మ న్యూనత, అభద్రతా పెరిగిపోతాయి. అవేంటో తెలుసుకుందాం...**



**మిమ్మల్ని వదిలిపెట్టడం లేదా?..** పిల్లలు కొన్నిసార్లు అమ్మ చంక దిగరు. నాన్న కనిపించకపోతే ఏడుస్తారు. మీరు చేసే పనుల్ని అనుకరించడం, మీ వెనకాలే తిరగడం వంటివీన్నీ అభద్రతవల్లే అని గుర్తించండి. వారితో నాణ్యమైన సమయాన్ని గడిపి చూడండి. ఆపై కొత్త ఆటలు, పాటల్ని అలవాటు చేయండి. కచ్చితంగా ఆ ఒత్తిడి నుంచి బయటపడతారు.

**తమని గుర్తించాలని..** కొందరు గడుగ్గాయిలు.. అమ్మానాన్నల దృష్టిని మరల్చడానికి అల్లరిని ఆయుధంగా మలచుకుంటారు. బొమ్మలు విసరడం, విరగొట్టడం, గట్టిగా అరవడం, ఇతరుల్ని కొట్టడం.. వంటివన్నీ ఈ తరహావే. రోజంతా అలసిపోయి ఇంటికి వచ్చాక.. పిల్లల ఆటలూ, ముచ్చట్లను పట్టించుకునే తీరిక లేకపోవడమే ఇందుకు కారణం. అందుకే, ఏ కాస్త తీరిక దొరికినా.. లేదు, కాదు తర్వాత అని వారు చెప్పే విషయాలని వాయిదా వేయకండి. మీ ఆలుమగలిద్దరూ కలిసి మీమీ సమయాలను బట్టి వారితో గడిపే సమయానికి ప్రణాళిక వేసుకోండి. అప్పుడు ఈ సమస్య నుంచి బయట పడగలరు.

**అవన్నీ ఆకర్షించేందుకే..** తల్లిదండ్రుల దృష్టిని ఆకర్షించేందుకు పిల్లలు కొన్ని జిమ్మిక్కులు కూడా చేస్తుంటారు. అవసరం లేకపోయిన సాయం అడగటం. సొంతంగా పనులు చేసుకోగలిగినా కూడా తల్లిదండ్రులే చేయాలని మంకు పట్టడం వంటివన్నీ ఈ తరహానే. ఇలా చేస్తుంటే.. వారిని కొట్టడం, తిట్టడం చేయొద్దు గట్టిగా హత్తుకుని.. వారితో ఓ పది నిమిషాలైనా హాయిగా గడిపేయండి. కచ్చితంగా వారికి ఓదార్పు దక్కుతుంది తేలికపడతారు. ❑

# టమాటా కీమా బాల్స్..



**కావలసినవి :** కీమా-పావు కీలో (మెత్తగా ఉడికించుకోవాలి) టొమాటో -3 (మిక్సీ పట్టుకోవాలి జ్యూస్‌లా ) నిమ్మరసం-1 టేబుల్ స్పూన్, పచ్చిమిర్చి ముక్కలు- 1 టీస్పూన్, ఉల్లిపాయ ముక్కలు- 2 టేబుల్ స్పూన్లు, క్యారెట్, బీట్‌రూట్ తురుము-2 టేబుల్ స్పూన్ చొప్పున, మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్, కారం-1 టీస్పూన్ చొప్పున. బ్రెడ్ స్లైసెస్-సుమారుగా 10 (నాలుగు వైఉలా ంచుల కట్‌చేసి పెట్టుకోవాలి) పాలు-కొద్దిగా, ఉప్పు-తగినంత, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :**
- ముందుగా టేబుల్ స్పూన్ నూనెలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, క్యారట్ తురుము, బీట్‌రూట్ తురుము ఒకదాని తర్వాత ఒకటి వేసుకోవాలి.
- వీటిని దోరగా వేయించుకుని.. మసాలా, అల్లం వెల్లుల్లి పేస్ట్ కారం కూడా వేసి.. కలపాలి.
- కాసేపు మూతపెట్టి చిన్న మంట మీద ఉడికించుకోవాలి.
- ఇందులో కీమా వేసుకుని,
- నిమిషాల పాటు గరిటెతో బాగా కలిపి టమాటో జ్యూస్, నిమ్మరసం వేసుకుని దగ్గరపడేవరకూ చిన్న మంట వీదుంచాలి.
- దగ్గరపడిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకోవాలి.
- తర్వాత ప్రతిబ్రెడ్ స్లైడ్‌ని పాలలో ముంచి రెండు చేతుల మధ్య పెట్టి, పాలు లేకుండా గట్టిగా ఒత్తుకోవాలి.
- అందులో కొద్దికొద్దిగా కీమా మిశ్రమం పెట్టుకుని ఉండల్లా చేసుకోవాలి.
- అనంతరం నువ్వుల్లో ఆ బాల్స్‌ని దొర్లించి.. వాటిని నూనెలో డీప్ ఫ్రై చేసుకుంటే సరిపోతుంది. ❑

# శిక్షకాదు - శిక్షణ

ఒకనాడు రాజుగారు తన పరివారంలోని ఒకనిని తన చెంతకు పిలిచి 'రేపు ఈయన్ను నా మంత్రిగా నియమ ఇంచబోతున్నాను' అని నిండు సభలో ప్రకటించాడు. సభలోని వారందరూ కరతాళధ్వనులతో హర్షాన్ని వెలిబుచ్చారు. ఆ వ్యక్తి తన ఇంటికి వెళ్లి తన భార్యాపిల్లలకు ఆ విషయాన్ని తెలిపాడు. అందరూ ఎంతో సంతోషంగా ఆ రాత్రి గడిపారు. మరుసటి రోజు ఉదయమే ఆ వ్యక్తి స్నానపానాదులు ముగించి సభకు వెళ్లటానికి సిద్ధపడుతున్న సమయంలో కొందరు భటులు వచ్చి మిమ్మల్ని బంధించి, చేతులకు సంకెళ్లు వేసి సభకు తీసుకొని రావలసిందిగా రాజుగారు ఆజ్ఞాపించారు అని చెప్పారు. అందరికీ ఆశ్చర్యం, దుఃఖం కల్గింది. భటుల వెంట సభకు వెళ్లాడాయన. రాజుగారు అందరి సమక్షంలో వీడొక దేశ ద్రోహి, వీనిని సాయంత్రం వరకు కొరడాలతో కొట్టి సూర్యాస్తమయం తర్వాత వీనిని ఉరితీయండి' అని భటులకు ఆజ్ఞ ఇచ్చాడు. మహారాజా! అని అతడు ఏదో చెప్పబోయాడు. నీవు చెప్పవలసింది, నేను వినవలసింది ఏమీ లేదు అని రాజుగారు సభ నుండి వెళ్లిపోయారు. భటులు అతనిని తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారు. సూర్యాస్తమయమైన తర్వాత అతన్ని ఉరికంబానికి ఎక్కించారు. సరిగ్గా ఉరితీయబోతున్న సమయంలో రాజుగారు అక్కడికి వచ్చి ఇతన్ని దించండి, మేలైన ఆహారాన్ని దుస్తులను ఇచ్చి సభామంటపానికి తీసుకరండి అని ఆజ్ఞపించాడు. వారు అలాగే చేశారు. మేళ తాళాలతో రాజు ఎదురొచ్చి, అతనిని మెడలో పూలహారం వేసి వేదికపైకి తీసుకెళ్లి నేటినుంచి ఈయన మంత్రిగా వ్యవహరిస్తాడు అని ప్రకటించాడు. ఆనందం నుంచి తేరుకొని ఆ వ్యక్తి 'మహారాజా! ఇంతకూ అంత ఘోరమైన శిక్ష ఎందుకు వేసినట్లు?' అని అడిగాడు. అప్పుడు రాజుగారు మహామంత్రీ! అది శిక్షకాదు, శిక్షణ. సరైన విచారణ జరుపకుండా శిక్షను ఏ వ్యక్తికైనా ఇస్తే ఆ వ్యక్తి పడే బాధ ఎలాంటిదో అనుభవ పూర్వకంగా మీకు తెలుసుంటే మంచిదని అలా చేశాను' అన్నాడు. ఉన్నత పదువులను అలంకరింపబోయే వారికి ప్రజల కష్టాలు అంటే ఎలా ఉంటాయో తెలిసుంటే మంచిదే. విధి నిర్వహణలో జాగ్రత్త వహిస్తారు.

- రాచమడుగు శ్రీనివాసులు

ఆధ్యాత్మికం

# బాలింతలకు పాలు పడాలంటే !

**పసిపిల్లలకు తల్లిపాలు ఎంతో ఆరోగ్యకరం, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు, రోగనిరోధక శక్తి పెంచడానికి ఇవి ఎంతో దోహదం చేస్తాయి. కానీ కొంతమంది తల్లుల దగ్గర పిల్లలకు సరిపడా పాలు ఉండవు. అలాంటివారు ఈ ఆహార పదార్థాలకు తీసుకోండి అంటున్నారు నిపుణులు.**



**ఓట్స్ :** తల్లిపాల వృద్ధికి ఇవి చక్కగా ఉపయోగపడతాయి. ప్రసవానంతరం జరిగే రక్తస్రావం వల్ల ఐరన్ శాతం తగ్గుతుంది. తద్వారా ఎనీమియా వచ్చే అవకాశం ఉంటుంది. ఓట్స్ దీనిని అడ్డుకుంటాయి. వీటిని పాలతో కానీ, తేనెతోకానీ కలిపి తీసుకుంటే చక్కగా పాలు పడతాయి. ఓట్స్ బిస్కెట్లు తిన్నా కూడా ప్రయోజనం ఉంటుంది.

**కమలా పండు ..** రోజుకు ఒక గ్లాసు ఆరెంజ్ జ్యూస్ తీసుకోవడం మంచిది. తల్లి విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల, బిడ్డకు ఇచ్చే పాలల్లో అది సమృద్ధిగా లభిస్తుంది. తద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జలుబు వంటి వాటి నుంచి ఉపశమనం లభిస్తుంది.

**బ్రౌన్ రైస్ ..** దీనిలో ఫైబర్, న్యూట్రియెంట్స్ ఎక్కువ. రోజుకి ఒక కప్పు బ్రౌన్‌రైస్ తీసుకోవడం వల్ల తల్లీబిడ్డలకి కావాల్సిన కార్బోహైడ్రేట్స్ లభిస్తాయి. వీటిని రెండు గంటల ముందు నానపెట్టి వండాలి.

**పాలకూర..** దీనితో పాటు మిగిలిన ఆకుకూరలు బాలింతలకు మంచిదే. ఇది ముఖ్యంగా సిజేరియన్ ద్వారా బిడ్డని కన్న వారికి ఎంతో మేలు చేస్తుంది.

**నట్స్ ..** జీడిపప్పు, వాల్‌నట్స్, బాదం పప్పులు పాలిచ్చే తల్లులకు బాగా ఉపయోగపడతాయి. వీటిలో ఉండే ప్రొటీన్, ఫైబర్, మినరల్స్, విటమిన్లు, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు తల్లీబిడ్డలకు ఎంతో మేలు చేస్తాయి. రోజుకు ఐదు బాదం గింజలను నానబెట్టి తింటే చక్కని ఫలితం ఉంటుంది.

**గుడ్లు..** ప్రొటీన్, విటమిన్‌లు డి, బి12 ఉంటాయి. ఇవి చిన్నపిల్లల్లో మెదడు ఎదుగుదలకు తోడ్పడతాయి. బాలింతలు రోజుకి కనీసం రెండు గుడ్లు ఉడికించి లేదా ఆమ్లెట్ రూపంలో తిన్నా మంచిదే.

**క్యారెట్..** గర్భిణులు, బాలింతలకు విటమిన్ 'ఎ' చాలా అవసరం. క్యారెట్‌లో ఉండే బీటా కెరటిన్‌తో ఎ విటమిన్ లోపం రాకుండా ఉంటుంది. సూప్, సలాడ్, జ్యూస్ రూపాల్లో తీసుకోవచ్చు.

**చేపలు..** ఇవి గర్భిణిలు, బాలింతలకి మంచి పోషకాహారం. వీటిలో 'డి' విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది పిల్లల నరాల వృద్ధికి ఉపయోగపడుతుంది. వారానికి రెండు సార్లు చేపలు తినడం వల్ల ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు లభిస్తాయి. ఇవి కాకుండా వెల్లుల్లి, బార్లీ, జీలకర్ర వంటి వాటిని ఆహారంలో తీసుకోవడం వల్ల కూడా బిడ్డకి సరిపడా పాలు పడతాయి. ❑

ఎన్నికల నేపథ్యంలో..

# శ్రీలంక లేదా యుఎఇల్లో వచ్చే ఐపిఎల్ సీజన్!

**న్యూఢిల్లీ:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్ 2024 సీజన్ దేశం బయట జరిగే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. ఓవైపు లోక్‌సభ ఎన్నికలు, మరోవైపు 2024 టి20 ప్రపంచకప్ షెడ్యూలు నేపథ్యంలోఐపిఎల్ 2024 సీజన్‌నిర్వహణ బిసిసిఐకి కొంతతలనొప్పులు తెస్తోంది. ఐపిఎల్‌సహజంగానే మార్చి చివరి వారంలోప్రారంభం అయి మే చివరిలో ముగుస్తుంది. అయితే జూన్4నుంచి టి20ప్రపంచకప్ 2024 నిర్వహిస్తామని ఐసిసివెల్లడించింది. దాంతోప్రపంచకప్‌కోసం ఆదేశాల ఆటగాళ్ల 30 రోజులు ముందుగానేఐపిఎల్‌ను వీడాల్సి ఉంది. భారత జట్టు కూడా కనీసం 20 రోజులముందు సన్నద్ధతను మొదలు పెట్టాలి. ఇప్పటికే ఐపిఎల్‌కారణంగా భారత జట్టు ఐసిసి టోర్నీలు గెలవడంలేదనే విమర్శ




లున్నాయి. ఈక్రమంలోనే ఐపిఎల్ 2024 సీజన్ నిర్వహణ బహుశా శ్రీలంకలో జరిపే వీలును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఐపిఎల్ సీజన్ ముందుకు జరుపుదామంటే ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులసిరీస్‌ను భారత్ జనవరి 25నుంచి మార్చి 11వరకూ ఆడాలి. ఈ టెస్ట్ సిరీస్‌నేపత్యంలో మార్చి మూడోవారంలోనే ఐపిఎల్‌ను ప్రారంభించే పరిస్థితులున్నాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూలు విడుదలయితే మ్యాచ్‌లకు అనుమతులుఇవ్వరు. ఈ సారి కూడా యుఎఇ లేదా శ్రీలంక వేదికగా ఐపిఎల్ నిర్వహణకు బిసిసిఐ పెద్దలు ఆలోచనచేస్తున్నారు. ఐపిఎల్ 56 రోజులు జరుగుతుంది. కానీ 45రోజుల్లోనే టోర్నీని ముగించేందుకు ప్లాన్‌చేస్తున్నారు. డబుల్ హీడర్‌మ్యాచ్‌లు ఎక్కువ నిర్వహించేందుకు యోచిస్తోంది. అక్టోబరులో జరిగే వన్డే ప్రపంచకప్ తర్వాతనే ఐపిఎల్ 2024 పై ఆలోచనచేస్తామని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఏడాది డిసెంబరులో ఐపిఎల్ 2024 మినీ వేలం జరుగుతుంది. గతంలో లోక్‌సభ ఎన్నికలు జరిగినపుడు కూడా విదేశాల్లోనే ఐపిఎల్ నిర్వహించారు. ఈసారి కూడా లోక్‌సభఎన్నికలు పూర్తయ్యేవరకూ మ్యాచ్‌లను యుఎఇ లేదా శ్రీలంక వేదికలుగా నిర్వహిస్తేనే మేలని బిసిసిఐ ఆలోచిస్తున్నట్లు సమాచారం.



# చివరి అంతర్జాతీయ మ్యాచ్‌లో బ్రాడ్ చివరి సిక్సర్!

## యాషెస్ సిరీస్ సమం

**లండన్:** యాషెస్ 2023 సిరీస్‌ను ఎట్టకేలకు ఇంగ్లండ్ సమం చేయగలిగింది. ఐదో టెస్టులో గెలిచి సిరీస్‌ను సమంచేసింది. చివరి అంతర్జాతీయ టెస్టుమ్యాచ్ ఆడుతున్న స్టువర్ట్ బ్రాడ్‌కు ఘనంగా సెండాఫ్ ఇచ్చింది. యాషెస్ సిరీస్‌కు ఎందుకంత క్రేజో మరోసారి ఇంగ్లండ్‌నిరూపించింది. నువ్వానేనా అన్నట్లు సాగిన ఈ సిరీస్‌లో చివరికి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, రెండు జట్లూ 2:2తో సమ ఉజ్జీలుగా నిలిచాయి. యాషెస్ ఐదో టెస్టులో 49 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను 2:2తో సమంచేసింది. సిరీస్‌లోభాగంగా తొలిరెండు టెస్టుల్లో ఓడి 0-2తో వెనకబడిన ఇంగ్లండ్ క్రమేపీ పుంజుకుంది. మూడో టెస్టు, ఐదో టెస్టులో గెలిచి సొంతగడ్డపై సిరీస్‌ను సమంచేసింది. ఈమ్యాచ్‌లో తన చివరి బంతిని సిక్సర్‌గా మలిచిన స్టువర్ట్‌బ్రాడ్ తానువేసిన చివరిబంతికి వికెట్‌తీసుకుని ఘనంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

క్రికెట్‌చరిత్రలోనే మరిచిపోలేని ఘనతను సొంతంచేసుకున్నాడు. 249 పరుగుల లక్ష్యంతో ఆసీస్ పది వికెట్లు తీయడమే లక్ష్యంగా ఇంగ్లండ్ జట్లు ఐదో రోజు ఆటను ప్రారంభించాయి. 3894 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో 135/0 ఓవర్‌నైట్ స్కోరు వద్ద చివరిరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లోనే షాక్ తిన్నది. ఈదశలో స్మిత్ 54, ట్రావిస్ హెడ్ 43 పరుగులతో జట్టును కొంత ఆదుకున్నారు. లంచ్ బ్రేక్‌కు ఆసీస్ 238/3గా నిలిచింది. వర్షంతో ఆటకు అంతరాయం కలిగింది. ట్రావిస్ హెడ్‌తర్వాత స్వల్ప వ్యవధిలోనే స్మిత్, మిచెల్‌మార్ష్, మిచెల్ స్టార్క్‌లు వెనుదిరిగారు. మిగిలిన బ్యాటర్లుకూడా ఇంగ్లండ్ బౌలింగ్‌కు తలవంచారు. దీనితో 334 పరుగులకు ఆసీస్ ఆలౌట్ అయింది. గత సీజన్‌ను యాషెస్ సొంతంచేసుకున్న ఆసీస్ ఈసీజన్‌లో సిరీస్‌డ్రాగా ముగియడంతో యాషెస్ నిలబెట్టుకుంది. రెండో ఇన్నింగ్‌లో నాలుగు వికెట్లు తీసిన క్రిస్‌వోక్స్ ఇంగ్లండ్ జట్టు విజయంలో కీలకం అయ్యాడు. మొయిన్ ఆలీ మూడు, స్టువర్ట్‌బ్రాడ్ రెండు వికెట్లు తీసాడు. కాగా ఈమ్యాచ్‌తో రిటైర్ అయిన స్టువర్ట్‌బ్రాడ్ అంతర్జాతీయ కెరీర్‌లో 167 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 604 వికెట్లు తీసాడు. అందులో 20సార్లు ఐదు వికెట్లు, మూడుసార్లు పది వికెట్లు తీసిన రికార్డు ఉంది. వన్డేల్లో 121 మ్యాచ్‌ల్లో కొనసాగి 178 వికెట్లు తీసాడు. టి20ల్లో 56 మ్యాచ్‌ల్లో 65 వికెట్లుతీసాడు. వీడ్కోలు సందర్భంగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా క్రికెటర్లు మొత్తం ఆతనికి అభినందనలు తెలిపారు.

# డ్వేన్‌బ్రావోతో టీమిండియా అలయ్‌బలయ్

**ట్రినిడాడ్:** విండీస్‌తో మూడో వన్డేకోసం టీమిండియా జట్టు మొత్తంట్రినిడాడ్‌చేరింది. ఈక్రమంలోనే ఆదేశ మాజీ దిగ్గజం డ్వేన్‌బ్రావోను కలిసారు. టీమిండియా సభ్యులకు ట్రినిడాడ్‌లోబ్రావో ఆహ్వానం పలికాడు. టీమం సభ్యులంతా బ్రావోతో నవ్వుతూ ముచ్చట్లు సాగించారు. కొందరు అయితే బ్రావోకుమారుడితోకూడా మాట్లాడారు. ఐపిఎల్‌లో ఒకే ఫ్రాంచైజీకి చెందిన రుతురాజ్ గైక్వాడ్, డ్వేన్‌బ్రావోలు చాలా సంతోషంగా గడిపారు. బ్రావో కుమారుడితోకూడా రుతురాజ్‌ముచ్చట్లు పెట్టాడు. జడేజా కూడా ఇదే ఫ్రాంచైజీ ప్లేయర్ కావడంతో బ్రావోతో స్నేహపూర్వక సంభాషణ కొనసాగించాడు. ఇందుకు సంబంధించిన విడియోను బిసిసిఐ విడుదలచేసింది. మనం ట్రినిడాడ్‌లో ఉన్నపుడు అనే శీర్షికతో విడియోపోస్టు చేసింది.



ఇక్కడి బ్రియాన్ లారా స్టేడియంలో భారత్, వెస్టిండీస్ మూడో వన్డేలో పోటీపడుతున్నాయి. తొలి వన్డేలో కష్టపడి నెగ్గిన భారత జట్టు రెండో వన్డేలో అనూహ్యంగా ఓటమి పాలయింద.ఇ దీనితోమూడో వన్డే ఈసిరీస్‌లో కీలకంగా మారింది. వెస్టిండీస్‌నుంచి వచ్చిన బెస్ట్ ఆల్‌రౌండర్లలో డ్వేన్‌బ్రావో ఒకడు.

తన దేశం తరపున 40 టెస్టులు, 164 వన్డేలు, 91 టి20లు ఆడాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్ విభాగాల్లో సత్తాచూపించాడు. తర్వాత ఐపిఎల్‌లో కూడా ఒక లెజెండ్‌గా కొనసాగాడు. చెన్నై సూపర్‌కింగ్స్ బౌలింగ్‌కోచ్గఆ కూడా బాధ్యతలు తీసుకున్నాడు. చెన్నై ట్రోఫీ నెగ్గడంలో కీలక పాత్రపోషించాడు

# బుమ్రా కెప్టెన్సీపై భిన్నస్వరాలు

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా పునరాగమనంతోనే కెప్టెన్సీ బాధ్యతలు కట్టబెట్టి బిసిసిఐ కీలకనిర్ణయం ప్రకటించింది. సుమారు ఏడాది తర్వాతమైదానంలోకి వస్తున్న బుమ్రాపై అదనపు ఒత్తిడిపెట్టినట్లుగా ఉందని క్రికెట్ నిపుణులు చెపుతున్నారు. ఐర్లాండ్‌తో ఆగస్టు 18నుంచి జరిగే టి20 సిరీస్‌కు కెప్టెన్‌గా నియమిస్తున్నట్లు బిసిసిఐప్రకటించిన సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ ఉన్న తరుణంలో బుమ్రాపై అనవసర ఒత్తిడి ఎందుకు పెడుతున్నారన్న వాదన తెరపైకి వచ్చింది. కెప్టెన్‌గా భారత జట్టుకు వ్యవహరించడం బుమ్రాకు ఇది రెండోసారి. గతంలో ఇంగ్లండ్‌తో ఐదో టెస్టును భారత్ బుమ్రానాయకత్వంలోనే ఆడింది. బుమ్రా సన్నద్ధతకోసం బిసిసిఐ ఐర్లాండ్‌ను వేదికచేసుకుందని క్రికెట్‌మాజీలు చెపుతున్నారు. ఏడాది తర్వాతమైదానంలోకి వస్తున్న బుమ్రా ఆసియకప్‌కు ముందే తన బౌలింగ్ లయను అందుకోడానికి ఐర్లాండ్ సిరీస్‌ను వినియోగించుకోవాల్సి ఉంది. కెప్టెన్‌గా ఆతడిపై ఎలాంటి అదనపు ఒత్తిడి ఉండబోదని అంచనా. ఇప్పటికే ఇంగ్లండ్ వంటి జట్టుపైనే కెప్టెన్‌గా కొనసాగిన అనుభవం ఉందని బుమ్రా రాణించగలడని మరికొందరు చెపుతున్నారు. ప్రస్తుతం వెస్టిండీస్‌తో టి20 సిరీస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యనే ఐర్లాండ్‌కు కొనసాగించాలని ముందు భావించినా తర్వాత బిసిసిఐ నిర్ణయం మార్చుకుంది. బుమ్రాను ఎంపికచేసింది. ఈసారి బుమ్రా తనకు గాయాలు కాకుండాజాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఫిట్‌నెస్‌తోపాటే బౌలింగ్ సత్తాను కూడా నిరూపించుకోవాలి. మెగా టోర్నీలకు ముందు బుమ్రాకు కెప్టెన్సీ అప్పగించడం సరైన నిర్ణయం కూడా కాదని అంచనా. అదనంగా ఒత్తిడిపడుతుందని వెల్లడి అవుతోంది. బుమ్రా బౌలింగ్ ఎలా ఉంటుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాలని బుమ్రా చివరిసారిగా జింబాబ్వేతో గత ఏడాది ఆగస్టులో వన్డే మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత క్రీజులో కనిపించలేదు.ప్రస్తుతంఎన్సీలో పూర్తిస్థాయి శిక్షణ పొందిన బుమ్రా ఏకంగా కెప్టెన్‌గానే మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వడంపై భిన్నస్వరాలు వినిపిస్తున్నాయి.



# నేను కానీ బిసిసిఐ చీఫ్ అయితే!

## బోర్డును కూడా వదలని కపిల్ విమర్శల బాణి

**న్యూఢిల్లీ:** టీమిండియా కూర్పుపై భారీ విమర్శలుచేసిన క్రికెట్ మాజీ దిగ్గజం కపిల్‌దేవ్ ఇపుడు బిసిసిఐపైనా విమర్శలు సంధించాడు. రోహిత్‌షేన ప్రపంచకప్‌లో ఉత్తమ ప్రదర్శనచేసి టీమిండియా పదేళ్లగా ఎదురుచూస్తున్న ఐసిసి ట్రోఫీ కొరతను తీర్చాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు. అయితే బిసిసిఐ ఈ మెగా టోర్నీకోసం కఠిన షెడ్యూలును రూపొందించిందని కపిల్ విమర్శించారు. మీరు బాగాచేస్తే దాన్ని సరైన బోర్డు అని అంటారు. సరైన బోర్డుకూడా మెరుగుపడాల్సిన అవసరం ఉంది. ఇక వరల్డ్‌కప్ షెడ్యూలుచూస్తే భారత్ 11 మ్యాచ్‌లు ఆడనుంది. ఈ షెడ్యూలు ప్రకారం టీమిండియా ఎక్కువగా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అసలు దీన్ని ఎవరు రూపొందించారు? ధర్మశాలకు వెళ్లాలి. ఆ తర్వాత బెంగళూరు దాని తర్వాత కోల్‌కత్తా ఇలా తొమ్మిది వేరువేరుప్రదేశాల్లో భారత్ ఆడనుంది. దీనిగురించి నన్ను ఒకరు అడిగారని, నేనే బిసిసిఐ అధ్యక్షుడినైతే నా టీమ్‌కు ఛార్టర్డ్ విమానం ఉండేదని చెప్పానని కపిల్ వెల్లడించాఈడు. మైదానంలో వారు మంచి ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నానని, ఇవి బోర్డుచేయాల్సిన పనులు అంటూ కపిల్ చెప్పుకొచ్చాడు. వన్డేప్రపంచకప్ వచ్చే అక్టోబరు ఐదున ప్రారంభం అవుతుంటే భారత్ తన తొలిమ్యాచ్ 8న చెన్నైలో ఆస్ట్రేలియాతో తలపడింది.



# భారత్ 5జి నెట్‌వర్క్ వరల్డ్ నంబర్ 2


**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** 5జి విజయంపై కేంద్ర టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ దూరదృష్టి కారణంగా బిఎస్ఎన్ఎల్ త్వరలో 4జి, 5జిలను ప్రారంభించనుంది. టెలికం రంగంలో భారత్ నిరంతరం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యంగా మొబైల్ టెక్నాలజీలో భారత్ గత 9 యేళ్లలో పెద్ద విజయాన్ని సాధించింది. ప్రపంచంలోని ప్రత్యేక దేశాల్లో భారత దేశం కూడా ఒకటిగా మారింది. ఇది 5జి మొబైల్ టెక్నాలజీని సొంతంగా ప్రారంభించింది. ఇప్పుడు 6జిని ప్రారంభించే దిశగా కృషి చేస్తోంది. చాలా కాలం తర్వాత మొబైల్ టెక్నాలజీ భారతదేశంలోకి వచ్చినప్పుడు ఇది. అంతకుముందు ఈ టెక్నాలజీ ఆసియా, యూరప్, అమెరికాకు వచ్చి అక్కడ ప్రజలు పెద్ద ఎత్తున ఉపయోగిస్తున్నారు. కాబట్టి మొబైల్ ఫోన్ టెక్నాలజీలో భారతదేశం సాధించిన తాజా విజయం అని ట్వీట్ చేశారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. మోడీ ప్రభుత్వంలో కమ్యూనికేషన్ వ్యవహారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ 5జి సాధించిన విజయంపై తాజా డేటాను విడుదల చేశారు. మొబైల్ టెక్నాలజీ 5జి సాంకేతికత సాంద్రత ఇప్పుడు దేశంలోని అన్ని ప్రదేశాలలో పనిచేస్తుంది. కేంద్ర మంత్రి వైష్ణవ్ అందించిన సమాచారం ప్రకారం, 5జి ప్రారంభించిన తర్వాత అంటే 10 నెలల్లో భారత దేశంలోని 3 లక్షల ప్రదేశాలలో ప్రజలు ఈ ఆధునిక కమ్యూనికేషన్ టెక్నాలజీని ఉపయోగించడం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. టెలికం కంపెనీలు కేవలం 10 నెలల్లో ఇంత పెద్ద సంఖ్యలో 5జి మొబైల్ సేవలను ప్రారంభించి, ప్రపంచంలోని అగ్రగామి దేశాలలో చేరడానికి అద్భుతమైన పనిని చేశాయి. 5జి ప్రారంభించిన 5 నెలల్లో ఒక లక్ష ప్రదేశాలలో, 8నెలల్లో 2 లక్షల ప్రదేశాలలో దాని సేవ అందుబాటులో ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ట్వీట్‌లో వెల్లడించారు. ప్రభుత్వ సంస్థ బిఎస్ఎన్ఎల్ కూడాత్వరలో 4జి, 5జి సేవలను ప్రారంభించబోతోంది.

బిఎస్ఎన్ఎల్ 4జి సేవ ఈ సంవత్సరం సెప్టెంబర్ నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో 5జి సేవలను ప్రారంభించడానికి మోడీ ప్రభుత్వం వచ్చే యేడాది మొదటి త్రైమాసికం వరకు బిఎస్ఎన్ఎల్ సమయం ఇచ్చింది. నష్టాల్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ 4జి, 5జి సేవలను ప్రారంభించేందుకు, మోడీ ప్రభుత్వం దానిలో గణనీయమైన మొత్తంలో పెట్టుబడి పెట్టింది. బిఎస్ఎన్ఎల్ సేవ ప్రారంభించిన తర్వాత 5జి ప్రాంతంలో ధరలు మరింత తగ్గుతాయని భావిస్తున్నారు.




# మస్క్‌కు శాన్‌ఫ్రాన్సిస్కో షాక్

**శాన్‌ఫ్రాన్సిస్కో ఆగస్టు 1:** ట్విట్టర్‌ను ఓ సూపర్ యాప్‌గా మార్చే క్రమంలో దాని పేరును ఎక్స్‌గా మార్చారు ఎలాన్ మస్క్. దీంతో ట్విట్టర్ పిట్ట స్థానం ఎక్స్ లోగో వచ్చి చేరింది. ఇందులో భాగంగా శాన్‌ఫ్రాన్సిస్కోలోని ప్రధాన కార్యాలయంపై ఎక్స్ లోగోను ఏర్పాటు చేశారు. అయితే దీనిపై స్థానికులు ఫిర్యాదు చేయడంతో శాన్‌ఫ్రాన్సిస్కో నగర యంత్రాంగం లోగోను తొలగించింది. ఎక్స్ లోగో డిస్‌ప్లేలో అమర్చిన ప్రకాశవంతమైన లైట్ల కారణంగా రాత్రిళ్ల ఆ కాంతి నేరుగా తమ ఇళ్లలోకి పడుతుందని, దానివల్ల నిద్రకు భంగంకలుగుతోందని 24 మంది స్థానికులు ఫిర్యాదు చేయడంతో లోగోను తొలగించినట్లు శాన్‌ఫ్రాన్సిస్కో సిబ్బంది తెలిపారు. 'ఎక్స్ లోగోపై మాకు 24 మంది ఫిర్యాదు చేశారు. ఆ లోగోను అనుమతిలేకుండా ఏర్పాటు చేయడమే కాకుండా, దాని నుంచి వెలువడే కాంతి వల్ల రాత్రిళ్లు తమకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానికుల ఫిర్యాదుతో మా బృందం లోగో ఏర్పాటును సమీక్షించి, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినట్లు నిర్ధారించింది. దీంతో దాన్ని తొలగించాలని ఆదేశాలుజారీచేశాం' అనిశాన్‌ఫ్రాన్సిస్కో భవనాల తనిఖీ విభాగం అధికారి పాట్రిక్ హన్నన్ తెలిపారు. అంతకు ముందు ఎక్స్ లోగో ఏర్పాటుపై శాన్‌ఫ్రాన్సిస్కో నగర యంత్రాంగం కూడా విచారణకు ఆదేశించింది. ఒక సంస్థ లోగో గుర్తును మార్చాలనుకున్నప్పుడు డిజైన్, భద్రత కారణాల దృష్ట్యా ముందుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎక్స్ సిబ్బంది ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా లోగో ఏర్పాటు చేయడం, దానిపై స్థానికుల నుంచి ఫిర్యాదులు రావడంతో తొలగించారు.



# 'సంతకాలేమీ చేయలేదు'.. తమిళనాడుతో ఒప్పందంపై ఫాక్స్‌కాన్!

**చెన్నై, ఆగస్టు 1:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ తమిళనాడులో రూ.1,600 కోట్లతో మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ ప్లాంట్‌ను నెలకొల్పనుందని సోమవారం తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఫాక్స్‌కాన్ అనుబంధ సంస్థ మంగళవారం అందుకు విరుద్ధంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఆ తరహాలో ఎలాంటి ఒప్పందంపై సంతకాలు జరగలేదని వెల్లడించిందని తెలిసింది. ఫాక్స్‌కాన్ చైర్మన్ యంగ్ లియు సోమవారం తమిళనాడు సిఎం స్టాలిన్‌తో భేటీ అయ్యారు. అప్పుడే తాజా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందం జరిగిందని తెలిసింది. ఫాక్స్‌కాన్ ఇంటర్నేషనల్ ఇంటర్నెట్ (ఎఫ్ఐఐ) ఆధ్వర్యంలో కాంచీపురం జిల్లాలో కొత్త ప్లాంట్‌ను నెలకొల్పనుందని వాటి సారాంశం. కానీ ఇప్పుడు అలాంటిదేమీ లేదని ఎఫ్ఐఐ వెల్లడించినట్లు కథనాలు వెలువడడం విశేషం. కొద్ది రోజుల క్రితం ఫాక్స్‌కాన్ సంస్థ, దేశీయ వ్యాపార దిగ్గజం వేదాంతాతో కలిసి ఏర్పాటు చేయాలనుకున్న సెమీ కండక్టర్ జాయింట్ వెంచర్ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. గుజరాత్‌లో రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడితో ఫాక్స్‌కాన్, వేదాంతా కలిసి సెమీ కండక్టర్, డిస్‌ప్లే తయారీ కర్మాగారాన్ని నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి.




# క్షీణించిన స్టాక్ సూచీలు

**ముంబై, ఆగస్టు 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పరిణామాలతో ఉదయం లాభాల్లో ట్రేడైన సూచీలు, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. ఈడీ సోదాల నేపథ్యంలో హీరో మోటోకార్ప్ షేర్లు క్షీణించాయి. 66,532.98 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన సెన్సెక్స్ తర్వాత లాభాల్లోకి వెళ్లింది. చివరికి సెన్సెక్స్ 68.36 పాయింట్లు క్షీణించి 66,459.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 20.25 పాయింట్లు నష్టపోయి 19,733.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 82.25 రూపాయలుగా ఉంది. ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మారుతి సుజుకి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# 'హీరో' చైర్మన్ నివాసంలో ఈడీ సోదాలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 1:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరో మోటోకార్ప్స్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పవన్ ముంజల్ నివాసంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడిచేసింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డిఆర్ఐ) మనీ లాండరింగ్ కేసులు పరిగణలోకితీసుకున్న ఈడీ మంగళవారం ఆయన నివాసంలో సోదాలునిర్వహించింది. పవన్‌ముంజాల్ సన్నిహితుల్లో ఒకరు ఇటీవల తగిన పత్రాలులేకుండా విదేశీ కరెన్సీని తరలిస్తున్న క్రమంలో డిఆర్ఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అందులో భాగంగానే సోదాలు చేపట్టినట్లు ఈడీ అధికారులు తెలిపారు. గతంలోనూ హీరోమోటోకార్ప్ కార్యాలయాలు, చైర్మన్ నివాసంలో ఈడీ సోదాలు చేసింది. గత యేడాది మార్చిలో ఆదాయపు పన్ను శాఖ సంస్థకు చెందిన 25 కార్యాలయాల్లో పన్ను ఎగవేతకు సంబంధించిన అంశంపై సోదాలు నిర్వహించింది. ఇది సాధారణ ప్రక్రియలో భాగంగానే సోదాలు జరిగాయని కంపెనీ వివరణ ఇచ్చింది. ఈ యేడాది ప్రారంభంలోనూ ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లోని హీరో మోటోకార్ప్ కార్యాలయంలో ఆదాయపు పన్ను శాఖ దాడులు నిర్వహించిన విషయం విదితమే. తాజాగా మరోసారి సోదాలు జరగడంతో మంగళవారం కంపెనీ షేర్లు దాదాపు 4 శాతం మేర క్షీణించాయి.

# వాణిజ్యం

# ఎల్‌అండ్‌టి సిఇఒకే ఎక్కువ వేతనం

**ముంబై, ఆగస్టు 1:** దేశంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులు నిర్వహించే ప్రముఖ వ్యాపార సంస్థ లార్సెన్ అండ్ టూబ్రో. సంస్థ మార్కెట్ విలువ 3.72 లక్షల కోట్లకు పైమాటే. ఆ సంస్థ సిఇఒ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శేఖరిపురం నారాయణన్ సుబ్రహ్మణ్యన్. ఈ కంపెనీ నిర్వహణ బాధ్యతను చేపట్టడంతో ఆయన ఇండియాలో అత్యధిక జీతం తీసుకుంటున్న సిఇఒగా రికార్డు సృష్టించారు. గత ఆర్థిక సంవత్సరంలో సుబ్రహ్మణ్యన్ వేతనం 61.27 కోట్లు. అంటే రోజుకి దాదాపు 16.70 లక్షలన్న మాట. అంతకుముందు యేడాదితో పోలిస్తే ఆయన జీతం 115శాతం పెరగడంతో ఈ ఫీట్ సాధించారు. జులై 1. 2017న కంపెనీ సిఇఒ బాధ్యతలు చేపట్టారు. ఎల్‌టిఐ, ఎల్‌అండ్‌టి మెట్రో రైల్ లిమిటెడ్ చైర్మన్‌గా కూడా పని చేస్తున్నారు. కంపెనీకి ఎండి కాకముందు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్ డిప్యూటీ ఎండిగా, ప్లానింగ్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించారు. బెంగళూరులో విమానాశ్రయం, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ వంటి ప్రాజెక్టులను చేపట్టి విజయవంతంగా పూర్తిచేశారు. 2021లో కన్‌స్ట్రక్షన్ వీక్ పవర్ 100 ర్యాంకింగ్‌లో 11వ స్థానంలో నిలిచారు. ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చెన్నైకి చెందినవారు. ఆయన ఎన్ఐటి కురుక్షేత్ర కళాశాల నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. తర్వాత పుణెలోని సింబయాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఎ పూర్తిచేశారు. ప్రసిద్ధ లండన్ బిజినెస్ స్కూల్‌లోనే సీనియర్ మేనేజ్‌మెంట్‌లో విద్యను అభ్యసించారు.



# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర

**ముంబై, ఆగస్టు 1:** ప్రతి నెలా మొదటి రోజున దేశంలోని చమురు కంపెనీలు ఎల్‌పిజి సిలిండర్ ధరలను ప్రకటిస్తుంటాయి. ఈ క్రమంలో ధరల్లో మార్పులు చేర్పులు చేస్తుంటాయి. ఈ క్రమంలో ఆగస్టు 1న కమర్షియల్ సిలిండర్ ధరలు తగ్గించాయి. వివరాల్లోకి వెళితే దేశంలో విక్రయించే 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలను కంపెనీలు వరుసగా తగ్గిస్తున్నాయి. గత నెలలో అత్యంత స్వల్పంగా రేటును తగ్గించిన కంపెనీలు వాణిజ్య సిలిండర్ల ధరను మంగళవారం రూ.99.75 మేర తగ్గించాయి. దీంతో ఇప్పటికే ధరల భారంతో వ్యాపార నిర్వహణలో ఇబ్బందిపడుతున్న హోటళ్లు, ఇతర వ్యాపారులకు ఇది స్వల్ప ఊరటను అందిస్తుందని తెలుస్తోంది. కొత్త ధరలు వచ్చిన తర్వాత కమర్షియల్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ.1,680, ముంబైలో రూ.1,640, కోల్‌కతాలో రూ.1,802, చెన్నైలో 1,852 రూపాయలు, హైదరాబాద్‌లో 1,918 రూపాయలుగా కొనసాగుతున్నాయి. అయితే ఆగస్టు నెలలో కూడా డొమెస్టిక్ వినియోగదారులకు ఎలాంటి ఊరట లభించలేదని చెప్పుకోవాలి. గృహ వినియోగ సిలిండర్ ధర హైదరాబాద్‌లో 1,155 రూపాయలుగా కొనసాగుతోంది. ఇవి మార్చి నెలలో పెరిగిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండా స్థిరంగా ఉన్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.